WWW.ninadam.co.in

తెలుగు దినపత్రిక

# నినాదం

నిఖార్సైన జర్నలిజం

బుధవారం, ఏప్రిల్ 9, 2025 | సంపుటి - 21 | సంచిక 202 | వెల - 7 | పేజీలు -12 + 8

Published from Hyderabad and Vijayawada Circulated from TS and AP.. Warangal, Nizamabad, Nalgonda, Mahabubnagar, Khammam, Karimnagar, Hyderabad, Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Anantapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam

## పటేల్ సిద్ధాంతానికి ఆర్ఎస్ భావజాలం వ్యతిరేకం

TV3 CHANNEL

- మతపరమైన విభజనతో సమస్యలు వక్కదారి
- పటేల్, నెహ్రూ సాన్నిహిత్యం గురించి వారికేం తెలుసు
- కాంగ్రెస్ కార్యవర్గ భేటీలో ఖర్గే అధ్యక్షోపన్యాసం




2

## ఏడాది పాటు బీఆర్ఎస్ సిల్వర్ జూబ్లీ ఉత్సవాలు చేస్తాం

- 25 ఏండ్లు పూర్తి చేసుకున్న రెండు పార్టీలు బీఆర్ఎస్, టీడీపీ మాత్రమే
- తెలంగాణ భవన్‌లో మీడియాతో కేటీఆర్ చిట్ చాట్
- అమెరికా అడ్డగోలుగా పెంచిన నూతన టారిఫ్ వలన తెలంగాణకు భారీ నష్టం
- పెట్రోల్ ధరల పెంపు వలన నిత్యావసర సరుకుల ధరలు భారీగా పెరుగుతాయి



**హైదరాబాద్, (నినాదం):** తెలుగునాట విజయవంతంగా 25 ఏండ్లు పూర్తి చేసుకున్న రెండు పార్టీలు బీఆర్ఎస్, టీడీపీ మాత్రమే అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. అందుకే ఏడాది పాటు సిల్వర్ జూబ్లీ ఉత్సవాలు నిర్వహి స్తామని కేటీఆర్ తెలిపారు. తెలంగాణ భవన్‌లో కేటీఆర్ మీడియాతో చిట్ చాట్ చేశారు. వరంగల్ ఎల్కతుర్తిలో ఎలాంటి ట్రాఫిక్ లేకుండా.. ప్రజలకు ఇబ్బంది కాని ప్రాంతంలో సభ నిర్వహణ జరుగుతుంది. ▸▸తరువాయి 2లో



దిల్‌సుఖ్ నగర్ బాంబ్ బ్లాస్ట్ కేసులో సంచలన తీర్పు

# 12 ఏళ్ల గాయం ఉరితో న్యాయం

## బాంబు పేలుళ్ల ముష్కరులకు ఉరి ఖరారు

- ఎన్ఐ కోర్టు తీర్పును సమర్థించిన హైకోర్టు
- అప్పీల్‌ను తిరస్కరిస్తూ.. ఉరిశిక్ష వేసిన హైకోర్టు

### పేలుళ్లకు పాల్పడ్డ ఐదుగురికి శిక్ష సరైనదే

**హైదరాబాద్, (నినాదం):** దేశ వ్యాప్తంగా సంచలనం సృష్టించిన దిల్‌సుఖ్‌నగర్ బాంబు బ్లాస్ట్ కేసులో తెలంగాణ హైకోర్టు సంచలన తీర్పు నిచ్చింది. ఈ కేసులో నిందితులను దోషులుగా నిర్ధారించిన హైకోర్టు.. వారు వేసిన పిటిషన్‌ను డిస్మిస్ చేసింది. ఈ కేసులో ప్రమేయం ఉన్న ఐదుగురు దోషులకు ఉరిశిక్ష విధిస్తూ తీర్పును వెల్లడిరచింది. ట్రయల్ కోర్ట్ ఇచ్చిన తీర్పును జస్టిస్ లక్ష్మణ్, జస్టిస్ శ్రీసుధతో కూడిన ధర్మాసనం ధర్మాసనం సమర్థించింది. అలాగే ఉరి శిక్షను ఖరారు చేసింది. సుమారు 45 రోజుల పాటు హైకోర్టు సుదీర్ఘంగా విచారణను జరిపింది. 2016 డిసెంబర్ 13న ఐదుగురు నిందితులను దోషులుగా గుర్తించి ఉరిశిక్ష విధిస్తూ ఎన్ఐఏ కోర్టు తీర్పు ఇచ్చింది. అయితే ఎన్ఐఏ కోర్టు ఇచ్చిన తీర్పును హైకోర్టులో నిందితులు సవాల్ చేశారు. విచారణ జరిపిన ధర్మాసనం.. తీర్పును రిజర్వ్ చేసింది. ▸▸తరువాయి 2లో

## బ్యాంకాక్ వెళ్లారు.. మయన్మార్‌లో చిక్కుకున్నారు

### ఉద్యోగం కోసం వెళ్ళి బందీలయ్యారు

- ఏజెంట్ మోసంతో నరకయాతన
- రెండు నెలలకు ఫోన్ చేసిన యువకులు
- ఆందోళనలో కుటుంబ సభ్యులు





**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో (నినాదం):** బతుకు దెరువు వెతుక్కుంటూ స్వదేశం వదిలి ఇతర దేశాలకు వెళ్తే ఓ ఏజెంట్ మోసం చేశాడు. బ్యాంకాక్ లో ఉద్యోగం కోసం వెళ్లిన జయశంకర్ భూపాలపల్లి జిల్లాకు చెందిన ఇద్దరు యువకులు అక్కడ బందీలయ్యారు. అయితే అక్కడి నుండి మయన్మార్ కు తీసుకెళ్లి ఏజెంట్ మోసం చేయడంతో ఆ ఇద్దరు యువకులు అక్కడే చిక్కుకొని నరకయాతన పడుతూన్నారు. రెండు నెలల తర్వాత ఆ యువకులు ఫోన్ ద్వారా కుటుంబ సభ్యులకు సమాచారం ఇవ్వడంతో అసలు విషయం బయటపడింది. తాము ఒక ఆర్మీ రక్షణలో ఉన్నామని ఎలాగైనా తమను ఇక్కడ నుండి ఇండియాకు వచ్చేలా ప్రయత్నాలు చేయాలని చెప్పడం తో కుటుంబ సభ్యులు ఏం చేయాలో తెలియక ఆందోళన చెందుతున్నారు..

## రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి చేద్దాం

### కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్

- ఎన్నికలప్పుడే రాజకీయాలు
- ఎన్నికల తరువాత ప్రజల అభ్యున్నతే తమ లక్ష్యం
- కలిసి పనిచేస్తే అభివృద్ధి ఏ విధంగా ఉంటదో చూపిస్తాం



**కరీంనగర్, ఏప్రిల్ 8(నినాదం న్యూస్):** కొడిమ్యాల మండల కేంద్రంలో రూ.3.5 కోట్ల కేంద్ర నిధులతో చేపట్టిన అభివృద్ధి పనులను ఇవాళ కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజకీయాలకు అతీతంగా కొడిమ్యాల మండలాన్ని ,చొప్పదండి నియెజకవర్గాన్ని, కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేస్తామన్నారు. ఎన్నికల వరకే రాజకీయాలని, ఎన్నికల తరువాత ప్రజల అభ్యున్నతే తమ లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. కొడిమ్యాల మండల కేంద్రంలోని శివాజీ విగ్రహం నుండి అంగడి బజార్ వరకు రూ.65 లక్షల నిధులతో నిర్మించిన రోడ్డును ప్రారంభించారు. కొడిమ్యాల మండల ▸▸తరువాయి 2లో

## ప్రమాదం జరగడం దురదృష్టకరం



- బాబుకు వైద్యులు చికిత్స అందిస్తున్నారు
- స్పందించిన వారందరికీ కృతజ్ఞతలు
- ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్

**హైదరాబాద్, (నినాదం):** తన చిన్న కొడుకు మార్క్ శంకర్ చదువుతున్న సమ్మర్ క్యాంప్ స్కూల్‌లో ప్రమాదం జరిగిందని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తెలిపారు. వివరాలు 2లో..

*రివర్ వ్యాలీ రోడ్ ఎడ్యుకేషన్ సెంటర్‌లో అగ్నిప్రమాదం సంభవించింది. ప్రమాద సమయంలో 80 మంది విద్యార్థులు ఉన్నారు. అరగంటపాటు శ్రమించిన ఫైర్ సిబ్బంది మంటలను అదుపులోకి తీసుకు వచ్చారు. ఈ ప్రమాదంలో ఓ చిన్నారి మరణించగా.. 15 మంది పిల్లలు, నలుగురు సిబ్బంది గాయపడ్డారు. ఈ ఘటనపై అక్కడి అధికారులు దర్యాప్తు చేపట్టారు.*

## పవన్‌కు ఫోన్ చేసిన ప్రధాని మోదీ

- కుమారుడు మార్క్ శంకర్ ఆరోగ్య పరిస్థితిపై ఆరా..!
- ఘటనపై సీఎం రేవంత్ దిగ్భ్రాంతి!



## జీరో శాతానికి పడిపోయిన జీఎస్టీ వృద్ధిరేటు

కాంగ్రెస్ ప్రభుత్వంపై హరీశ్‌రావు ఫైర్



వివరాలు 2లో..



### ఏఐ అంటే ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ కాదు

## అనుముల ఇంటెలిజెన్స్‌తో రాష్ట్రానికి ప్రమాదం

పక్కకు జరిగితే తప్ప రాష్ట్రం బాగుపడే పరిస్థితి కనిపించడం లేదు

- ఏప్రిల్ 11న పూలే విగ్రహంపై ప్రభుత్వం ప్రకటన చేయాలి
- ఏఐను వినియోగించి రిజర్వేషన్ ఇస్తారట
- బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత

2లో..

**హైదరాబాద్, (నినాదం):** ఏఐ అంటే ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ కాదని, అనుముల ఇంటెలిజెన్స్ అని, ఈ అనుముల ఇంటెలిజెన్స్‌తో రాష్ట్రానికి ప్రమాదమని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు. అసెంబ్లీ ఆవరణలో పూలే విగ్రహం ఏర్పాటుకై కవిత మంగళవారం ఇందిరాపార్క్ వద్ద నిరాహార దీక్ష చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఆర్టిఫిషియల్

## ఫీజు కట్టలేదని విద్యార్థుల నిర్బంధం

### విద్యార్థులను లైబ్రరీలో బంధించిన జూబ్లీహిల్స్ పబ్లిక్ స్కూల్ యాజమాన్యం

విద్యాశాఖ అధికారులు చర్యలు తీసుకోవాలి : తల్లిదండ్రులు




2

**మేడ్చల్ మల్కాజిగిరి ప్రతినిధి, ఏప్రిల్08,(నినాదం న్యూస్):** కీసర మండలం, రాంపల్లి దయరా జూబ్లీహిల్స్ పబ్లిక్ స్కూల్లో స్కూల్ ఫీజు చెల్లించలేదని నాలుగవ తరగతి చదువుతున్న నలుగురు విద్యార్థులను లైబ్రరీలో బంధించారు. విద్యార్థుల తల్లిదండ్రుల వివరాల ప్రకారం... పాఠశాల సిబ్బందికి లక్ష ముప్పై వేల రూపాయల గాను లక్ష రూపాయలు కట్టడం జరిగిందని, ఇంకా 30 వేల రూపాయలు చెల్లించలేదని తమ పిల్లల్ని లైబ్రరీలో

## ప్రభుత్వ వైద్యుల నిర్లక్ష్యం

### తల్లి కడుపులోనే ప్రాణాలు కోల్పోయిన పసికందు



వివరాలు 2లో..

## ఏసీబీకి చిక్కిన కమ్యూనిటీ కోఆర్డినేటర్

- పదివేలు లంచం తీసుకుంటుండగా పట్టుకున్న అధికారులు
- గత కొద్ది మాసాలుగా వేధిస్తున్నాడని బాధితురాలు ఆవేదన

**జమ్మికుంట, ఏప్రిల్ 8 (నినాదం న్యూస్) :** జమ్మికుంట పట్టణంలోని గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ లో పనిచేస్తున్న కమ్యూనిటీ కోఆర్డినేటర్ పసర కొండ సురేష్ పదివేల రూపాయలు లంచం తీసుకుంటుండగా ఏసీబీ డిఎస్పి రమణమూర్తి ఆధ్వర్యంలో పట్టుకున్నారు.



వివరాలు 12లో..

## కాంట్రాక్ట్ అధ్యాపకులను క్రమబద్ధీకరించాలి


- కాంట్రాక్ట్ అధ్యాపకుల జేఏసీ కన్వీనర్ ఉపేందర్ రావు
- కోఠి మహిళా విశ్వ విద్యాలయం కాంట్రాక్ట్ అధ్యాపకుల ఆందోళన



వివరాలు 2లో..

## పులి పోయింది... హైనా వచ్చింది

- అడుగులు గుర్తించిన ఫారెస్ట్ అధికారులు
- హైరానాలో అటవీ గ్రామాల ప్రజలు



## రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి చేద్దాం

కేంద్రంలో 3 కోట్ల 50 లక్షల రూపాయల కేంద్ర నిధులతో వివిధ రోడ్లు, అభివృద్ధి పనులను ప్రారంభించారు. కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధి కోసం రాజకీయాలకు అతీతంగా కలిసికట్టుగా పనిచేస్తున్నాం. అందులో భాగంగా రూ.3.5 కోట్ల కేంద్ర నిధులతో కొడిమ్యాల మండలంలో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులను కలిసి ప్రారంభించుకోవడం సంతోషంగా ఉందన్నారు. రాజకీయాలకు అతీతంగా కలిసి పనిచేస్తే అభివృద్ధి ఏ విధంగా ఉంటదో చూపిస్తాం అన్నారు బండి సంజయ్. ముఖ్యంగా చొప్పదండి నియోజకవర్గాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేస్తాం. అందుకోసం రాబోయే రోజుల్లో కేంద్రం నుండి అధిక నిధులు తీసుకొచ్చేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ సందర్భంగా బీజేపీ కార్యకర్తలు, నాయకులు పూడూర్ బస్టాండ్ నుండి కొడిమ్యాల అంబేద్కర్ విగ్రహం వరకు బైక్ ర్యాలీతో స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో చొప్పదండి మాజీ ఎమ్మెల్యే బొడిగె శోభ, బీజేపీ మండల అధ్యక్షులు బండ నరసింహారెడ్డి బీజేపీ సీనియర్ నాయకులు రేకులపల్లి రవీందర్ రెడ్డి కొడిమ్యాల తాజా మాజీ సర్పంచ్ ఏలేటి మమత నర్సింహారెడ్డి, బీజేపీ మండల నాయకులు సింగిరెడ్డి తిరుపతిరెడ్డి, నాంపల్లి రాజేశం శ్రీనివాస్ రెడ్డి, బైరి హరీష్ బండ, లింగారెడ్డి, బుచ్చి రాములు, శేఖర్, శోభన్, మచ్చ రాజు, రాకేష్, భూమేష్, చిరంజీవి, మహేందర్, నాగరాజు, ప్రశాంత్, సాయిబాబా, బల్కం రాజు, పులి తిరుపతి, శ్రీను, విక్రమ్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పులి పోయింది...హైనా వచ్చింది

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో,(నినాదం):**


మొన్నటి వరకు రెండు పెద్దపులులు అటవీ గ్రామాల ప్రజలు, అధికారులను కంటి మీద కునుకులేకుండా చేయగా తాజా ఓ హైనా అటవీ గ్రామాల్లో హల్ చల్ చేస్తోంది. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని అటవీ ప్రాంతాల్లో రెండు మాసాల పాటు పెద్దపులి సంచరించింది. ఆనాడు అడుగుజాడలు గుర్తించిన అటవీ శాఖ అధికారులు పెద్దపులి తిరుగుతున్నట్లు ధృవీకరించి ప్రజలను అప్రమత్తం చేశారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లాతో పాటు పెద్దపల్లి జిల్లాలోని అటవీ గ్రామాల సరిహద్దుల్లో సంచరించి పెద్దపులి అలికిడి గత కొద్ది రోజులుగా లేకపోవడంతో సరిహద్దు దాటి వెళ్లి పోయిందని అధికారులు ప్రకటించడంతో ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు. అయితే తాజాగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాముత్తారం మండలం కోనంపేట అటవీ ప్రాంతంలో అడుగులను గుర్తించిన సమీప గ్రామస్తులు పెద్దపులి అడుగులుగా అనుమానించి ఫారెస్ట్ అధికారులకు సమాచారం అందించారు. అయితే అధికారులు అడుగులను పరిశీలించి పెద్దపులి అడుగులు కావని, అవి హైనా అడుగులని చెప్పడంతో అటవీ గ్రామాల ప్రజల్లో హైరానా మొదలైంది. ఓ మృగం వెళ్లిపోతే మరొకటి వచ్చిందంటూ గ్రామాల్లో జోరుగా ప్రచారం సాగుతోంది. అయితే రెండు మాసాలుగా ప్రజలు ఇంటి నుంచి బయటకు వెళ్లాలంటే భయపడుతున్న క్రమంలో మరో జంతువు హైనా సంచరిస్తుందని తెలియడంతో బిక్కుబిక్కుమంటూ కాలం వెల్లదీస్తున్నారు. అయితే గతంలో అటవీ శాఖ అధికారులు గుర్తించిన అడుగులు పెద్దపులివేనా అనే అనుమానాలను స్థానికులు వ్యక్తం చేస్తున్నారు. ఏది ఏమైనా తూర్పు అటవీ పల్లెల్లో అడవి జంతువులు భయాందోళనలు సృష్టిస్తున్నాయి.

## జీరో శాతానికి పడిపోయిన జీఎస్టీ వృద్ధిరేటు

**హైదరాబాద్, (నినాదం):** జీఎస్టీ వృద్ధిరేటు జీరో శాతానికి పడిపోవడంపై మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. 2025 మార్చి నెల అధికారిక గణాంకాలను పరిశీలిస్తే భట్టి విక్రమార్క వాదనలు పూర్తిగా అవాస్తవమని తేలిపోయింది. మా సలహాలు, హెచ్చరికలను ప్రభుత్వం పట్టించుకోలేదు. ఇంత తక్కువ జీఎస్టీ వృద్ధి ఇప్పటి వరకు ఎప్పుడూ నమోదు కాలేదు అని హరీశ్‌రావు తెలిపారు. దేశీయ వృద్ధిరేటుతో పోలిస్తే రాష్ట్రం చాలా వెనుకబడి ఉంది. దేశ వ్యాప్తంగా సగటు జీఎస్టీ వృద్ధిరేటు 10 శాతం ఉంది. 2024-25లో రాష్ట్రం కేవలం 5.1 శాతం వృద్ధి సాధించినట్లు గణాంకాలు వెల్లడిస్తున్నాయి. జీఎస్టీ వృద్ధి 12.3 శాతమన్న అసెంబ్లీలో భట్టి విక్రమార్క వ్యాఖ్యలు అవాస్తవమని తేలాయి. ఆర్థిక మంత్రి సభను మాత్రమే కాదు.. రాష్ట్ర పౌరులను మోసం చేశారు. కొవిడ్ వేళ తప్ప ఇంత తక్కువ జీఎస్టీ వృద్ధి ఎన్నడూ నమోదు కాలేదు. ఇది రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యం.. నిర్లక్ష్యానికి నిదర్శనం. రాష్ట్ర వృద్ధి రేటు తగ్గడానికి ప్రభుత్వ అనాలోచిత నిర్ణయాలే కారణం. సంక్షేమ పథకాల అమలులో ప్రభుత్వం విఫలమైంది. గ్రామీణ ప్రాంతాల్లో ఖర్చు సామర్థ్యం తగ్గిపోయింది. హైడ్రా, మూసీ ప్రక్షాళన వంటి తప్పుడు విధానాలతో పెట్టుబడులు రావడం లేదు. ప్రజల చేతిలో డబ్బు లేకపోతే వినియోగం ఎలా పెరుగుతుంది. కాంగ్రెస్ ప్రభుత్వం బాధ్యతాయుతంగా వ్యవహరించాలి. అంకెల గారడీతో కాకుండా వాస్తవాల ఆధారంగా పాలన అందించాలని హరీశ్‌రావు సూచించారు.

## 12 ఏళ్ల గాయం ఉరితో న్యాయం

మంగళవారం తీర్పును వెల్లడిరచింది. బాంబ్ బ్లాస్ట్‌లో వీరి కుట్రను గుర్తించి దోషులుగా తేల్చింది. ఈ ఐదుగురికి ఉరిశిక్ష ఖరారు చేస్తూ హైకోర్టు ధర్మాసనం తీర్పును వెల్లడిరచింది. పేలుళ్లకు పాల్పడ్డ ఐదుగురికి ఉరి శిక్ష సరైనదేనని సంచలన తీర్పునిచ్చింది. 2013లో దిల్‌సుఖ్‌నగర్‌లో పేలుళ్లు చోటు చేసుకున్న విషయం తెలిసిందే. ఈ పేలుళ్లలో 18 మంది మృతి చెందగా, 130 మందికి గాయాలు అయ్యాయి. ఈ విషాద ఘటన నగర ప్రజలను భయభ్రాంతులకు గురిచేసింది. 2016లో ఫాస్ట్‌ట్రాక్‌కోర్టు యాసిన్ భత్కల్ సహా ఐదుగురికి ఉరిశిక్ష విధించింది. అయితే కింది కోర్టు తీర్పుపై ముద్దాయిలు హైకోర్టును ఆశ్రయించారు. ప్రధాన నిందితుడు రియాజ్‌భత్కల్ ఇప్పటికి పరారీలో ఉన్నాడు. ఈ జంట పేలుళ్లకు ప్రధాన కారకుడైన యాసిన్ భత్కల్ అని పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు. 2013 ఫిబ్రవరి 21న దిల్‌సుఖ్‌నగర్‌లోని బస్టాపులో, మిర్చిపాయింట్ వద్ద జరిగిన జంట పేలుళ్లలో 18 మంది మృతి చెందగా, 131 మంది గాయపడ్డారు. ఉరిశిక్ష పడిన నిందితుల్లో అసదుల్లా అక్తర్ అలియాస్ హడ్డి, జియా ఉర్ రహమాన్ అలియాస్ వఘాస్ అలియాస్ నబీల్ అహమ్మద్, మహ్మద్ తహసీన్ అక్తర్ అలియాస్ హసన్ అలియాస్ మోను, యాసిన్ భత్కల్ అలియాస్ షారూఖ్, అజాజ్ షేక్ అలియాస్ సమర్ ఆర్మాన్ తుండె అలియాస్ సాగర్ అలియాస్ ఐజాజ్ సయ్యద్ షేక్ ఉన్నారు. అనంతరం ఉరిశిక్ష ధ్రువీకరణ నిమిత్తం ఎన్ఐఏ కోర్టు తీర్పును హైకోర్టుకు నివేదించింది. దీంతోపాటు ఐదుగురు నిందితులు కింది కోర్టు తీర్పును రద్దు చేయాలని కోరుతూ అప్పీళ్లు దాఖలు చేశారు. వీటిపై జస్టిస్ కె.లక్ష్మణ్, జస్టిస్ పి.శ్రీసుధలతో కూడిన ధర్మాసనం సుమారు 45 రోజులపాటు సుదీర్ఘ విచారణ జరిపి తీర్పు వాయిదా వేసింది. నేడు ఎన్ఐఏ కోర్టు తీర్పును సమర్థిస్తూ ఆదేశాలు జారీ చేసింది.



# కాంట్రాక్ట్ అధ్యాపకులను క్రమబద్ధీకరించాలి

**హైదరాబాద్, (నినాదం):**

కోఠిలోని వీరనారి చాకలి ఐలమ్మ మహిళా విశ్వవిద్యాలయంలో కాంట్రాక్ట్ అధ్యాపకులు తరగతులు బహిష్కరించి క్యాంపస్‌లోని బ్రిటిష్ రెసిడెన్సి వద్ద ఆందోళనకు దిగారు. కొత్తగా అధ్యాపకుల నియామకాల కోసం ఇచ్చిన జీవో 21ను రద్దు చేసి... రాష్ట్ర వ్యాప్తంగా 12 విశ్వ విద్యాలయాలలో పని చేస్తున్న 1270 మంది కాంట్రాక్ట్ అధ్యాపకులను క్రమబద్ధీకరించాలని మహిళ విశ్వవిద్యాలయం కాంట్రాక్ట్ అధ్యాపకుల జేఏసీ కన్వీనర్ ఉపేందర్ రావు డిమాండ్ చేశారు. ఇటీవల ప్రభుత్వం జారీ చేసిన జీవో 21ని వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం ఉపేందర్ రావు మాట్లాడుతూ.. నోటిఫికేషన్ ద్వారా అసిస్టెంట్ ప్రొఫెసర్లను భర్తీ చేస్తామన్న రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తున్నామన్నారు. కాంట్రాక్టు అధ్యాపకుల సేవలను పూర్తి స్థాయిలో పర్యవేక్షించిన తర్వాతే కొత్త నియామకాలకు నోటిఫికేషన్ ఇవ్వాలని కోరారు. రాష్ట్రంలోని వివిధ విశ్వవిద్యాలయాలలో గత 25 నుంచి 30 ఏళ్లుగా కాంట్రాక్టు పద్ధతిలో సేవలందిస్తున్న అధ్యాపకులు చాలీచాలని జీతాలతో పని చేస్తున్నట్లు వెల్లడించారు. ప్రస్తుతం రెగ్యులర్ అధ్యాపకుల సంఖ్య సుమారు 700 ఉంటే కాంట్రాక్టు అధ్యాపకుల సంఖ్య 1270 ఉన్నారని పేర్కొన్నారు.<

తెలంగాణ రాష్ట్రం ఏర్పడి 12 ఏళ్లు కావస్తున్నా ఇంకా ఆంధ్రప్రదేశ్ యూనివర్సిటీ చట్టం 1994 అనుసరించడం జరుగుతోందని, రాష్ట్రానికి ప్రత్యేకంగా తెలంగాణ యూనివర్సిటీల చట్టం తీసుకురావాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం నుంచి సానుకూల స్పందన వచ్చేంత వరకు తమ ఆందోళన కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ఈ ధర్నా కార్యక్రమంలో కాంట్రాక్ట్ అధ్యాపకులు డాక్టర్ వినీత పాండే, డాక్టర్ రజిని, డాక్టర్ సనత్, డాక్టర్ రవి, డాక్టర్ సునీత, జ్యోతి, డాక్టర్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# అనుముల ఇంటెలిజెన్స్‌తో రాష్ట్రానికి ప్రమాదం

ఇంటెలిజెన్స్‌తో చాలా ప్రమాదముందని సీఎం రేవంత్ రెడ్డి అంటున్నారని, వాస్తవానికి అనుముల ఇంటెలిజెన్స్‌తోనే రాష్ట్రానికి ప్రమాదమని వ్యాఖ్యానించారు. అనుముల ఇంటెలిజెన్స్ రాష్ట్రంలో విధ్వంసం సృష్టిస్తోందని కవిత అన్నారు. అనుముల ఇంటెలిజెన్స్ పక్కకు జరిగితే తప్ప రాష్ట్రం బాగుపడే పరిస్థితి కనిపించడం లేదని చెప్పారు. ప్రజలను మోసం చేయడమే అనుముల ఇంటెలిజెన్స్ పని అని విమర్శించారు. అనుముల ఇంటెలిజెన్స్‌ను వాడి కులగణనను తప్పుదోవ పట్టించారని, బీసీకు అన్యాయం చేస్తున్నారని అన్నారు. సర్వే వివరాలను అసెంబ్లీలో పెట్టకుండా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌ను వినియోగించి అధ్యయనం చేసిన తర్వాత రిజర్వేషన్ ఇస్తారట అని ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్ హయాంలో సమగ్ర కుటుంబ సర్వే వివరాలను వెబ్‌సైట్‌లో పెట్టామని, కాంగ్రెస్ ప్రభుత్వానికి ఆ ధైర్యం ఎందుకు లేదని కవిత ప్రశ్నించారు. 2011లో యూపీఏ హయాంలో దేశంలో కులగణన చేసినా ఇప్పటికీ ఆ వివరాలు వెల్లడించలేదని అన్నారు. ఆ వివరాలను వెల్లడించేలా కేంద్రంపై ఒత్తిడి చేయాలని, అందుకు తాము కూడా కలిసి వస్తామని చెప్పారు. అదేవిధంగా కాంగ్రెస్ నేతలలాగా తాము ఢిల్లీలో దొంగ దీక్షలు చేయబోమని, అవసరమైతే ఢిల్లీకి వెళ్లి నిరవధికంగా దీక్షకు కూర్చుంటామని అన్నారు. చట్టసభలు బిల్లులను ఆమోదించి నాలుగు వారాలైందని, ప్రస్తుతం ఆ బిల్లుల స్థితి ఏమిటో ప్రభుత్వం చెప్పాలని కవిత డిమాండ్ చేశారు. ఆ బిల్లులు గవర్నర్ వద్దనే పెండింగ్‌లో ఉన్నాయా.. లేదంటే రాష్ట్రపతికి పంపించారా..? అని నిలదీశారు. బిల్లుల ఆమోదం తర్వాత అన్ని పార్టీలను ప్రధాని వద్దకు తీసుకెళ్తామని సీఎం అన్నారని, కానీ ఇప్పటివరకు అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకెళ్లలేదని అరోపించారు. బీజేపీతో రేవంత్‌రెడ్డికి లాలూచీ ఉన్నదని, బీజేపీని కాపాడటం కోసమే కాంగ్రెస్ పార్టీ ఢిల్లీకి అఖిలపక్షాన్ని తీసుకెళ్లడం లేదని ఆరోపణలు చేశారు. అఖిల పక్షాన్ని ఢిల్లీకి తీసుకెళ్లడానికి బదులు కాంగ్రెస్ నేతలు ఢిల్లీలో తుఫేల్ ధర్నా చేశారని, ఆ ధర్నాకు రాహుల్ గాంధీ వస్తారని ఊదరగొట్టారని, కానీ చివరికి ఆయన రాలేదని కవిత చెప్పారు. ఢిల్లీలో కూడా ముఖ్యమంత్రి తెలుగులో మాట్లాడారని, ఢిల్లీ పెద్దలపై ఒత్తిడి తేవాలంటే వాళ్లకు అర్థమయ్యే భాషలో చెప్పాలని

అన్నారు. రేవంత్ సర్కారుకు చిత్తశద్ధి ఉంటే కులగణన నివేదికను అసెంబ్లీలో పెట్టాలని, ఏప్రిల్ 11లోగా పూలే విగ్రహం ఏర్పాటుపై ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు. దేశంలో తరతరాలుగా వెనుకబడ్డ జాతులకు న్యాయం జరగాలని కాంక్షించిన వ్యక్తి పూలే అని, ఆయన తనకు గురువని అంబేద్కర్ చెప్పారని గుర్తుచేశారు. మహిళల కోసం పాఠశాలలను ఏర్పాటు చేసిన గొప్ప వ్యక్తి పూలే అని, కులవివక్షకు వ్యతిరేకంగా అవిశ్రాంతంగా పోరాటం చేశారని, అసెంబ్లీలో పూలే విగ్రహం పెడితే సమాజం స్ఫూర్తి పొందుతుందని కవిత అన్నారు. ఎన్ని అడ్డంకులు ఎదురైనా విగ్రహం కోసం పోరాటం చేస్తామని, ధైర్యంగా ముందుకే వెళ్తాము తప్ప, వెనక్కి వెళ్లే ప్రసక్తే లేదన్నారు. ఏప్రిల్ 11న పూలే విగ్రహంపై ప్రభుత్వం ప్రకటన చేయాలని అన్నారు. రిజర్వేషన్ల పెంపునకు మూడు వేర్వేరు బిల్లులు పెట్టాలని డిమాండ్ చేసి సాధించామని, ఇది తెలంగాణ జాగృతి, యూపీఎఫ్, బీఆర్ఎస్ పార్టీ విజయమని చెప్పారు.

# బ్యాంకాక్ వెళ్లారు.. మయన్మార్‌లో చిక్కుకున్నారు

దేశం కానీ దేశంలో చిక్కుకున్న యువకులను ఇండియాకు తీసుకొచ్చే విధంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేయాలని బాధితులు వేడుకుంటున్నారు.. బాధిత కుటుంబ సభ్యుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి..జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాముత్తారం మండలం నిమ్మగూడెం గ్రామానికి చెందిన అజ్మీర సమ్మయ్య, రంగక్క దంపతులకు నలుగురు సంతానం ఉండగా చిన్న కుమారుడు అజ్మీర సంతోష్(22) డిగ్రీ వరకు చదువుకున్నాడు. దొబ్బలపాడు కు చెందిన లావుడ్యా మంగు నాయక్, కవిత దంపతులకు కూతురు, కుమారుడు సంతానం ఉండగా, కుమారుడు లావుడ్యా విజయ్ (22) డిగ్రీ వరకు చదువుకున్నాడు. డిగ్రీ వరకు చదువుకున్న అజ్మీర సంతోష్, లావుడ్యా విజయ్ ల ఇద్దరి కుటుంబాలు ఆర్థికంగా వెనుకబడి ఇబ్బందుల్లో ఉండడంతో, ఆ ఇద్దరు యువకులు బ్రతుకుతెరువు కోసం ఓ ఏజెంట్ ద్వారా బ్యాంకాక్ వెళ్లి ఉద్యోగం చేసేందుకు సిద్ధమయ్యారు. అందుకు పాస్ పోర్ట్ కూడా తీసుకున్నారు. అయితే అక్కడి ఏజెంట్ టికెట్లు బుక్ చేయగా నమ్మి డిసెంబర్ 8న బయల్దేరి వెళ్లారు. అక్కడికి వెళ్లిన తర్వాత ఈ ఇద్దరు యువకులతో పాటు మరికొంతమందిని పని ప్రదేశం పేరు చెప్పి అక్కడి నుండి మయన్మార్ కు తరలించారు. అక్కడే రెండు నెలల పాటు కఠినమైన పనులు చేయించారు. వారి దగ్గర ఉన్న ఫోన్లు, పాస్ పోర్టులు లాక్కోవడంతో వట్టి చేతులతో మిగిలారు. ఎటు వెళ్ళాలో, ఏం చేయాలో తెలియని పరిస్థితిలో ఉన్న వీరిద్దరితో పాటు ఉన్న ఇండియాకు చెందిన మొత్తం 31 మంది యువకులు చివరికి అక్కడి ఆర్మీ చేతికి చిక్కడంతో అక్కడే ఉండిపోయారు. గత రెండు నెలలుగా ఫోన్ ద్వారా ఎలాంటి సమాచారం లేకపోవడంతో స్థానికంగా కుటుంబ సభ్యులు ఆందోళన చెందారు. కాగా గత నాలుగు రోజుల క్రితం ఇతరులకు చెందిన ఫోన్ తీసుకుని ఇంటికి ఫోన్ చేసి జరిగిన విషయం అంతా చెప్పడంతో కుటుంబ సభ్యులు ఒక్కసారిగా ఆవేదనకు గురయ్యారు.

ఏం చేయాలో తెలియక దిక్కుతోచని స్థితిలో పడ్డారు. గత నాలుగు రోజుల నుండి ఫోన్లో మాట్లాడుతూ అక్కడ జరుగుతున్న విషయాలను కుటుంబ సభ్యులకు తెలుపుతుండడంతో కొంత ఊపిరి పీల్చుకుంటున్నప్పటికీ, తాము ఇక్కడ ఉండలేమని చాలా నరకయాదన అనుభవిస్తున్నామని, ఎలాగైనా తాము ఇండియాకు వచ్చేలా ప్రయత్నాలు చేయాలని కుటుంబ సభ్యులకు తెలపడంతో ఏం చేయాలో తోచక ఇబ్బందులు పడుతున్నారు. తమ కుమారుల రాక కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక చొరవ తీసుకొని ఎలాగైనా స్వదేశానికి తిరిగి వచ్చేలా చర్యలు చేపట్టాలని బాధిత కుటుంబ సభ్యులు రెండు చేతులతో మొక్కుతూ వేడుకుంటున్నారు.

# ప్రమాదం జరగడం దురదృష్టకరం

ప్రమాదం తీవ్రత ఇంతలా ఉంటుందని ఊహించలేకపోయానన్నారు. ఈ ప్రమాదంలో మార్క్ శంకర్ చేతులు, కాళ్లకు గాయాలయ్యాయని, ఊపిరితిత్తుల్లోకి పొగ వెళ్లినట్టు తెలిసిందన్నారు పవన్. మంగళవారం సాయంత్రం జూబ్లీహిల్స్ నివాసంలో మీడియాతో మాట్లాడిన పవన్ కల్యాణ్, కొడుకు మార్క్ శంకర్ ఆరోగ్య పరిస్థితిని వివరించారు. ఈ ఘటనపై ప్రధాని మోదీ ఫోన్ చేసి ఆరా తీశారని పవన్ కల్యాణ్ తెలిపారు. సింగపూర్ హైకమిషనర్ కూడా సమాచారం అందించారన్నారు. ఈ ఘటనపై ఏపీ సీఎం చంద్రబాబు, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి సహా స్పందించిన వారందరికీ పవన్ కల్యాణ్ కృతజ్ఞతలు తెలిపారు. అరకు పర్యటనలో ఉండగా నాకు ఫోన్ వచ్చింది. సింగపూర్ హైకమిషనర్ సమాచారం అందించారు. మొదట చిన్నపాటి అగ్ని ప్రమాదం అనుకున్నా. కానీ, ప్రమాద తీవ్రత ఇంత ఉంటుందని ఊహించలేదన్నారు పవన్. అకీరా పుట్టినరోజున ప్రమాదం జరగడం దురదృష్టకరమన్నారు. పొగ పీల్చడం వల్ల ఇబ్బందులు రావడంతో.. బాబును వైద్యులు చికిత్స అందిస్తున్నారని తెలిపారు. మంది పిల్లలు సమ్మర్ క్యాంప్‌లో ఉండగా ఈ ప్రమాదం జరిగిందని పవన్ కల్యాణ్ తెలిపారు. ఓ చిన్నారి చనిపోయిందని, తన కుమారుడు మార్క్ శంకర్ తోసహా పలువురు పిల్లలకు గాయాలయ్యాయన్నారు. ఇదిలావుంటే, ఏప్రిల్ 8వ తేదీ (మంగళవారం)ఉదయం 9,45గం. ప్రాంతంలో రివర్ వ్యాలీ రోడ్ ఎడ్యుకేషన్ సెంటర్‌లో అగ్నిప్రమాదం సంభవించింది. ప్రమాద సమయంలో 80 మంది విద్యార్థులు ఉన్నారు. అరగంటపాటు శ్రమించిన ఫైర్ సిబ్బంది మంటలను అదుపులోకి తీసుకువచ్చారు. ఈ ప్రమాదంలో ఓ చిన్నారి మరణించగా.. 15 మంది పిల్లలు, నలుగురు సిబ్బంది గాయపడ్డారు. ఈ ఘటనపై అక్కడి అధికారులు దర్యాప్తు చేపట్టారు.

### పవన్‌కు ఫోన్ చేసిన ప్రధాని మోదీ

రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ చిన్న కుమారుడు మార్క్ శంకర్ సింగపూర్‌లో చోటు చేసుకున్న అగ్ని ప్రమాదంలో చిక్కుకున్నాడు. సింగపూర్ స్కూల్‌లో చదువుకుంటున్న పవన్ కల్యాన్ చిన్నకుమారుడు మార్క్ శంకర్ పవనోవిచ్‌కి స్కూల్‌లో జరిగిన అగ్నిప్రమాదంలో గాయాలయ్యాయి. ఈ ప్రమాదంలో మార్క్ శంకర్ చేతులు, కాళ్ళకు గాయాలయ్యాయి. ఊపిరితిత్తుల్లోకి పొగ వెళ్లడంతో ఇబ్బందులకు గురయ్యాడు. మార్క్ శంకర్‌ను స్కూల్ సిబ్బంది వెంటనే ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఈ ప్రమాద ఘటనపై భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆరా తీశారు. పవన్ కల్యాణ్‌కు ఫోన్ చేసిన ప్రదాని మోదీ, మార్క్ శంకర్ ఆరోగ్య పరిస్థితి గురించి వాకబు చేశారు. అవసరమైన సహాయం అందించేలా చర్యలు తీసుకుంటామని ప్రధాని మోదీ హామీ ఇచ్చారు. మార్క్ శంకర్ త్వరగా కోలుకోవాలని ప్రధాని మోదీ ఆకాంక్షించారని ఏపీ మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు.

సింగపూర్ కాలమానం ప్రకారం ఈ ఉదయం 9:45 గంటలకు అగ్ని ప్రమాదం జరిగింది. 'రివర్ వ్యాలీ రోడ్ షాప్ హౌస్' బిల్డింగ్‌లో మంటలు చెలరేగాయి. అదే భవనంలోని స్కూల్‌లో మంటలు వ్యాపించాయి. ఈ ఘటనలో15-19 మంది విద్యార్థులు గాయపడగా, ఒకరు ప్రాణాలు కోల్పోయినట్టు సమాచారం. మార్క్ శంకర్‌కు ప్రాణహాని లేకుండా కాపాడిన సిబ్బందికి ఏపీ మంత్రి నాదెండ్ల మనోహర్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ ప్రమాదంపై సింగపూర్ డిఫెన్స్ ఫోర్స్ దర్యాప్తు చేస్తోంది. మరోవైపు పవన్ కుమారుడు త్వరగా కోలుకోవాలని జనసేన కార్యకర్తలు ప్రత్యేక పూజలు చేస్తున్నారు. ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చిన్న కుమారునికి జరిగిన ప్రమాద ఘటనపై తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి స్పందించారు. పవన్ కుమారుడికి గాయాలు కావడం పట్ల ఆయన తీవ్ర విచారం వ్యక్తం చేశారు. మార్క్ శంకర్ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తున్నట్టు తన ఎక్స్ ఖాతాలో పోస్ట్ చేశారు. ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చిన్న కుమారునికి జరిగిన ప్రమాద ఘటనపై తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి స్పందించారు. ప్రస్తుతం పవన్ కుమారుడు శంకర్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఈ విషయం తెలిసిన తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ఘటనపై విచారం వ్యక్తం చేశారు. మార్క్ శంకర్ త్వరగా కోలుకోవాలని కోరుకుంటున్నట్టు తన "X" ఖాతాలో పోస్ట్ చేశారు.

## ఫీజు కట్టలేదని విద్యార్థుల నిర్బంధం

బంధించారని చెప్పారు. చిన్నపిల్లలని కూడా చూడకుండా లైబ్రరీ రూమ్ లో ఎందుకు బంధించాలని స్కూల్ యాజమాన్యానికి ప్రశ్నించగా దురుసుగా ప్రవర్తించారు. అదేవిధంగా తమ దగ్గర నుండి పెనాల్టీ రూపంలో వసూళ్లకు పాల్పడుతున్నారని, పాఠశాల సిబ్బంది ఫీజు చెల్లించని ఎడల విద్యార్థిని అనుమతించమని సిబ్బంది వాగ్వాదానికి దిగడంతో విద్యార్థుల తల్లిదండ్రులు మీడియాను సంప్రదించారు.. దీనిపై మీడియా యాజమాన్యానికి ప్రశ్నించగా మీడియా ప్రతినిధుల పై కూడ యాజమాన్యం దురుసుగా ప్రవర్తించారు. ఇట్టి స్కూల్ యాజమాన్యంపై ఎంఈఓ, డిఈఓ చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## ప్రభుత్వ వైద్యుల నిర్లక్ష్యం..


**అమరచింత, (నినాదం):**

ప్రభుత్వ వైద్యుల నిర్లక్ష్యం.. తల్లి కడుపులోనే ఓ పసికందు ప్రాణాల్ని బలిగొంది. ఈ క్రమంలో తల్లి ఆరోగ్య పరిస్థితి విషమించడంతో.. ఆమెను ప్రాణాలతో కాపాడేందుకు.. చివరకు పసికందు తలను మొండెను వేరు చేయాల్సి వచ్చింది. ఈ ఘటన వనపర్తి జిల్లా అమరచింత మండల కేంద్రంలో సోమవారం రాత్రి చోటు చేసుకోగా ఆలస్యంగా వెలుగు చూసింది. వివరాల్లోకి వెళ్తే.. వనపర్తి జిల్లా అమరచింత మండలం చంద్రఘఢ్ గ్రామానికి చెందిన అనిత అనే గర్భిణీకి నెలలు నిండాయి. ఈ క్రమంలో ఆమెకు సోమవారం రాత్రి 11 గంటలకు పురిటి నొప్పులు తీవ్రమయ్యాయి. దీంతో ప్రసవం కోసం అమరచింత ప్రభుత్వ ఆస్పత్రికి కుటుంబ సభ్యులు 108 అంబులెన్స్‌లో తరలించారు. ఆ సమయంలో డాక్టర్లు ఎవరూ లేకపోవడంతో.. స్టాఫ్ నర్సు ఆమెకు ప్రసవం చేసేందుకు ప్రయత్నించగా సాధ్యం కాలేదు. దీంతో ఆత్మకూరు ప్రభుత్వ ఆస్పత్రికి తీసుకెళ్లాలని గర్భిణి కుటుంబ సభ్యులకు స్టాఫ్ నర్సు సూచించారు. చేసేదేమీ లేక అనిత కుటుంబ సభ్యులు 108 అంబులెన్స్‌లో ఆత్మకూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. బాధితురాలికి అక్కడ ప్రసవం చేసేందుకు వైద్యులు యత్నించారు. పిండం వెనుక భాగం బయటకు వచ్చిందని.. ఆపరేషన్ చేస్తే కానీ తల్లిబిడ్డను కాపాడలేమని వైద్యులు సూచించారు. జిల్లా ఆస్పత్రికి తరలించాలని ఆదేశించారు. ప్రభుత్వ ఆసుపత్రులపై నమ్మకం కోల్పోయిన కుటుంబ సభ్యులు, గర్భిణిని ఆత్మకూరులోని శ్రీ సాయి నర్సింగ్ హోమ్ అనే ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో తల్లిని కాపాడే ప్రయత్నంలో పసికందు తల మొండెం రెండు భాగాలుగా కోసి బయటకు తీశారు. తల్లి కడుపులోనే ప్రాణాలు కోల్పోయిన పసికందును చూసి కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరయ్యారు. ఈ ఘటనపై వనపర్తి డిఎంహెచ్‌వో శ్రీనివాసులు స్పందించారు. ఈ ఘటనపై సమగ్ర దర్యాప్తు జరిపి.. ఎక్కడ లోపం జరిగిందో తెలుసుకుని చర్యలు తీసుకుంటామన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యులు అందుబాటులో ఉండి పేదలకు సకాలంలో వైద్యం అందిస్తే ఆ మహిళకు గర్భశోకం మిగిలేది కాదనీ రెండు ప్రభుత్వ ఆసుపత్రులు దాటి ప్రైవేట్ ఆసుపత్రికి వెళ్లిన తల్లికి గర్భశోకం తప్పలేదు అని బాధితురాలి కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు.

### ఏడాది పాటు బీఆర్ఎస్ సిల్వర్

## జూబ్లీ ఉత్సవాలు చేస్తాం

1200 ఎకరాల్లో పార్కింగ్‌తో పాటు సభ ఏర్పాట్లు అన్ని ఘనంగా జరుగుతున్నాయి. ఆర్టీసీ ద్వారా 3000 బస్సుల కోసం విజ్ఞప్తి చేశాను.. ఆర్టీసీ సూత్రప్రాయంగా అంగీకరించింది. 27వ తేదీ ఆదివారం కావడం విద్యార్థులకు సెలవులు ఉండటం ఎవరికీ ఎలాంటి ఇబ్బందులు కలగవు అని కేటీఆర్ పేర్కొన్నారు. మా పార్టీ చరిత్రలో ఈ సమావేశం ఒక పెద్ద మీటింగ్ అవుతుంది. బహిరంగ సభ తర్వాత విద్యార్థి , కార్యకర్తల సభ్యత్వ నమోదు చేస్తాం. సభ్యత్వ నమోదు పూర్తిగా డిజిటల్ పద్ధతిలో జరుగుతుంది. సభ్యత్వ నమోదు తర్వాత అధ్యక్ష ఎన్నిక జరుగుతుంది. రాష్ట్ర కమిటీలతో పాటు జిల్లా కమిటీలను ఇతర కమిటీలను వేసుకుంటాం. ఆ తర్వాత జిల్లాల వారీగా కార్యకర్తల శిక్షణ సమావేశాలు ఉంటాయి. ప్రతినెల ఒక్కొక్క కార్యక్రమాన్ని నిర్వహించేలా 12 నెలలపాటు కొనసాగేలా ప్రణాళికను సిద్ధం చేస్తున్నాం. ప్రభుత్వం గతంలో మా పార్టీ సమావేశాలకు అనుమతులు ఇవ్వకుండా ఇబ్బందులు పెట్టింది. ఈ బహిరంగ సభకు కూడా అనుమతులు ఇవ్వకుంటే కోర్టును ఆశ్రయించి అనుమతి పొందుతాం అని కేటీఆర్ స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వం పెట్రోల్ ధరల పెంపుపైన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. అమెరికా అడ్డగోలుగా పెంచిన నూతన టారిఫ్ వలన తెలంగాణకు భారీ నష్టం వాటిల్లుతుందని పేర్కొన్నారు. నిన్న పెంచిన ధరలు అసాధారణం అని కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ భవన్‌లో కేటీఆర్ మీడియాతో చిట్ చాట్ చేశారు. ప్రపంచవ్యాప్తంగా పెట్రోల్ ధరలు తగ్గుతున్నా.. కేంద్ర ప్రభుత్వం మాత్రమే గ్యాస్ పెట్రోల్ ధరలు పెంచింది. మార్కెట్‌లో క్రూడ్ ఆయిల్ ధరలు తగ్గినప్పుడు.. ధరలు తగ్గాల్సింది పోయి పెరుగుతున్నాయి. పెట్రోల్ ధరల పెంపు వలన నిత్యావసర సరుకుల ధరలు భారీగా పెరుగుతాయి. సామాన్యుడి జీవితం అతలాకుతలమవుతుంది. బీజేపీ చెప్పిన అచ్చే దిన్ తీసుకురావడం ఇదేనా..? అని కేటీఆర్ ప్రశ్నించారు. ట్రంప్ తీసుకువచ్చిన నూతన టారిఫ్ విధానంపైన కేంద్ర ప్రభుత్వం ఇప్పటి దాకా మాట్లాడలేదు. పార్లమెంట్లో చర్చ పెట్టమని డిమాండ్ చేసినా పెట్టడం లేదు. అమెరికా పన్ను వల్ల తెలంగాణకు పెద్ద దెబ్బ తగలబోతుంది. తెలంగాణ నుంచి అధికంగా ఎగుమతులు అయ్యే ఫార్మా, ఐటి ఎగుమతులపైన అమెరికా విధించిన పన్నుల వల్ల తెలంగాణకు తీవ్రంగా నష్టం చేకూర్చబోతున్నాయి. తెలంగాణ అభివృద్ధిలో కీలకంగా ఉన్న ఈ రెండు రంగాలకు దెబ్బ తగిలితే తెలంగాణ ఆర్థిక ప్రగతి దెబ్బతింటుందని కేటీఆర్ పేర్కొన్నారు. ఇప్పటికే కాంగ్రెస్ ప్రభుత్వం యొక్క పరిపాలన విధానాల వలన జీఎస్టీ పెరుగుదల జీరో శాతంగా ఉంది. రాష్ట్ర కాంగ్రెస్ నాయకులకు పరిపాలన చేయడం రావడం లేదు. అందుకే మీనాక్షి నటరాజన్ ఇక్కడికి వచ్చింది. రాష్ట్ర ప్రభుత్వం లిక్కర్ మీద వచ్చే ఆదాయం తప్ప మిగిలిన అన్ని రంగాలలో ఆదాయం పెంచడంలో విఫలమైంది. దీనికి రాష్ట్ర ప్రభుత్వ ఆర్థిక విధానాల లోపాలే ప్రధాన కారణం. రాష్ట్రంలో ఉన్నది నెగిటివ్ పాలసీలు.. నెగిటివ్ పాలిటిక్స్. ఒకటి రెండు రోజుల్లో 400 ఎకరాల్లో ఎవరెవరు ఉన్నారో క్లియర్‌గా చెప్తాను అని కేటీఆర్ తెలిపారు.



# పటేల్ సిద్ధాంతానికి..ఆర్ఎస్ భావజాలం వ్యతిరేకం

**అహ్మదాబాద్ (నినాదం):** సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ సిద్ధాంతం ఆర్ఎస్ఎస్ భావజాలానికి భిన్నమైనదని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే స్పష్టం చేశారు. స్వాతంత్య్రోద్యమంలో 'ఏమాత్రం పాత్ర లేని' సంస్థ పటేల్ వారసత్వం గురించి చెప్పుకోవడం హాస్యాస్పదం అని ఖర్గే అన్నారు. బిజెపి, ఆర్ఎస్ఎస్ జాతీయ హీరోలకు వ్యతిరేకంగా 'పక్కా కుట్ర' సాగించాయని కాంగ్రెస్ అధ్యక్షుడు మంగళవారం ఆరోపించారు. అహ్మదాబాద్‌లోని సర్దార్ పటేల్ మెమోరియల్‌లో విస్తృత కాంగ్రెస్ కార్యవర్గం (సిడబ్లుసి) సమావేశంలో ఖర్గే ప్రారంభోపన్యాసం చేస్తూ, ఇప్పుడు మతపరమైన విభజనకు పాల్పడడం ద్వారా దేశంలోని మౌలిక సమస్యల నుంచి దృష్టి మళ్లిస్తున్నారని ఆరోపించారు. నెహ్రూ- పటేల్ మధ్య నిత్య ఉత్తర ప్రత్యుత్తరాలు జరిగేవి. అన్ని విషయాలపై నెహ్రూ ఆయన సలహాలు తీసుకునే వారు. పటేల్ అంటే ఆయనకు అమితమైన గౌరవం. ఏదైనా సలహా తీసుకోవాల్సి వస్తే స్వయంగా నెహ్రూనే పటేల్ ఇంటికి వెళ్లేవారు. పటేల్ సౌలభ్యం దృష్టి ఉంచుకుని సీడబ్ల్యూసీ సమావేశాలు ఆయన ఇంట్లోనే నిర్వహించేవారు. అలాంటి గొప్ప నాయకులపై భాజపా- ఆర్ఎస్ఎస్ కలిసి కుట్ర చేస్తున్నాయని ఖర్గే ఆరోపించారు. మరొక వైపు స్వల్ప జనాధిపత్యం దేశ వనరులను గుప్పిటలోకి తీసుకోవడం ద్వారా ప్రభుత్వాన్ని నియంత్రించే పథంలో సాగుతోందని ఆయన పేర్కొన్నారు. సర్దార్ పటేల్‌ను ఖర్గే ఉటంకిస్తూ, సంస్థాగత బలం ప్రధానమైనదేనని, సంస్థ లేకుండా కేవలం సంఖ్యాబలం అర్థ రహితం అని అన్నారు. గత అనేక సంవత్సరాలుగా జాతీయ హీరోలు పలువురి విషయమై పక్కా కుట్ర సాగిస్తున్నారని ఆయన ఆరోపించారు. 'గడచిన 140 సంవత్సరాలుగా దేశానికి సేవ చేసిన, దేశం కోసం పోరాడిన మహోన్నత చరిత్ర కలిగిన కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా ఒక వాతావరణాన్ని సృష్టిస్తున్నారు. తమ విజయాలుగా చూపేందుకు ఏమీ లేనివారే ఈ పని చేస్తున్నారని ఖర్గే విమర్శించారు. బిజెపి, ఆర్ఎస్ఎస్‌పై ఖర్గే విరుచుకుపడుతూ, స్వాతంత్య్రోద్యమంలో తమ కృషిగా చూపేందుకు వారికి ఏమీ లేదని ఆయన అన్నారు. సర్దార్ పటేల్, పండిట్ నెహ్రూ మధ్య సంబంధాన్ని ఆ దిగ్గజాలకు ఒకరంటే ఒకరికి పడదనేలా చూపేందుకు అవి కుట్ర పన్నాయి. వారు ఒక నాణానికి రెండు వైపుల వారనేది వాస్తవం. వారి మధ్య సుహృద్భావపూర్వక సంబంధాలు ఉన్నాయనేందుకు దాఖలాలుగా అనేక ఘటనలు, పత్రాలు ఉన్నాయని ఖర్గే స్పష్టం చేశారు. 'వారిద్దరి మధ్య దాదాపు రోజూ ఉత్తరప్రత్యుత్తరాలు సాగుతుండేవి. నెహ్రూజీ అన్ని విషయాలపై ఆయన సలహా తీసుకుంటుండేవారు. పటేల్ సాహెబ్ అంటే నెహ్రూజీకి అపార గౌరవం ఉంది. బాబా సాహెబ్ అంబేద్కర్‌ను రాజ్యాంగ సభ సభ్యునిగా చేయడంలో మహాత్మా గాంధీ, సర్దార్ పటేల్ ముఖ్య పాత్ర పోషించారని ఆయన చెప్పారు. కాంగ్రెస్ పార్టీ మద్దతు లేకపోతే రాజ్యాంగం రచన జరిగి ఉండేదే కాదని 1949 నవంబర్ 25న రాజ్యాంగ సభలో తన చివరి ప్రసంగంలో అంబేద్కర్ స్వయంగా ఆ నేతల దిష్టిబొమ్మలను దగ్ధం చేశారు. రాజ్యాంగానికి మనువాద లక్షణాలు స్ఫూర్తి కాదని కూడా వారు అన్నారని ఖర్గే ఆరోపించారు. గాంధీ, బాబా సాహెబ్ విగ్రహాలను పార్లమెంట్ ప్రాంగణంలో నుంచి తొలగించి, ఒక మూలన పెట్టడం ద్వారా మోదీ ప్రభుత్వం వారిని అవమానించిందని ఆయన ఆరోపించారు.

నినాదం
బుధవారం । తెలంగాణ
9 ఏప్రిల్ 2025
www.ninadam.co.in

**IN THE COURT OF THE HON'BLE II ADDITIONAL JUNIOR CIVIL JUDGE**
**At: Kushaiguda,**
**Medchal- Malkajigiri District**
O.S. No. 183 of 2025

Between:
Macha Vihaaon
Rep. By his father and
Natural Guardian
Macha Balakrishna
... Plaintiff

AND
1) The Tahsildar,
Mandal Revenue Office, Alwal Mandal
2) All Concerned
Defendants

The General Public may take Notice that the Plaintiff has filed above suit against Defendants before the above said Hon'ble Court for the relief to Declare Plaintiff as legal heir and successor of Late. Smt. Vanamdas Maheshwari W/o. Macha Balakrishna, to claim ½ share in the Suit Schedule Property i.e., H. No. 2-215/15/3, on Plot No. 57 Part, adm. 100 Sq. Yards and Plot No. 58 Part adm. 50 Sq. Yards, Total 150 Sq. Yards, Ground Floor with built up area 1150 Sq. Feet, in Sy. No. 15, situated at ROYAL ENCLAVE Akbarja (Vill.), Macha Bollaram, under GHMC Alwal Circle No. 27, Alwal (M), Medchal- Malkajigiri (D), Telangana, and the same matter is posted to 17-4-2025 by inviting the objections from General Public before for granting the said relief. If any person or anyone has any objection may appear either in person or through Counsel on 17-04-2025 at 10:30 A.M., in the said matter before the above said Hon'ble Court, otherwise the matter will be decided accordingly.

**// By Order of the Court//**
R. GOVINDU
M.Com., LL.B.
Advocate
Office: H. No. 1-10-28/196/47,
MRR Nagar, Kushaiguda,
Hyderabad-62,
PH: 9550660489

**IN THE COURT OF THE HON'BLE I ADDITIONAL SENIOR CIVIL JUDGE CUM ADDL CHIEF JUDICIAL MAGISTRATE MEDCHAL MALKAJGIRI DISTRICT AT MALKAJGIRI**
O.S.No. 144 of 20245

Between:
Madasu Aruna & Anr
...Plaintiff

And
1) The Tahsildhar, Uppal Mandal,
Medchal Malkajgiri District
2) To whosoever it may concern
...Defendants

To
Whosoever it may concern
Whereas my clients 1) Madasu Aruna, W/o: Madasu Anjaiah, D/o: Munegapati Mangamma, aged about 67 years, Occu: Household, R/o: H/No.5-61/21, Panchavati Colony, Mediapally Village and Mandal, Medchal Malkajgiri District, 2) Viajaya Laxmi, W/o: Katakam Krishna, D/o: Munegapati Mangamma, aged About 56 years, Occ: Household, R/o: H.No.4-2-563, Mahakali Temple, Ram Koti, VTC Hyderabad has filed the above case for:

a) Declare the Plaintiffs as owners of the suit schedule property;
b) Consequently declare the Plaintiffs as legal heirs of Late Munegapati Mangamma.

The above case is posted on 21.04.2025. If anyone has objections in declaring my clients Madasu Aruna and Vijaya Laxmi as owners to the schedule property mentioned below and legal heirs to Late Mangammma, you are hereby requested to appear on 21.04.2025 before Hon'ble I Additional Senior Civil Judge Cum Addl Chief Judicial Magistrate Medchal Malkajgiri, at Malakjgiri at 10.30 am., in person or by an Advocate. In failure, the matter will be decided exparte in your absence.

SCHEDULE OF THE PROPERTY

All that Plot No.146 part, in Sy.No.93 of Kothapet Village, Uppal Mandal, Medchal Malkajgiri District (erstwhile Ranga Reddy District), which is within the following boundaries: North: 20' Wide Road, South : Neighbors Property, East: Plot 146 part, West: Plot No.147

//By order of the court//

Karra V V S N Murthy
Advocate
# 402, 4th Floor, Orion Plaza,
Road No.3, Banjara Hills,
Hyderabad - 32
Cell No. 9441670405
Email: karraassociates2020@gmail.com



# సామాన్యుడిపై గ్యాస్ బండ

- డొమెస్టిక్ వంట గ్యాస్ సిలిండర్‌పై రూ.50 వడ్డింపు
- ఉజ్వల స్కీమ్ లబ్ధిదార్లకూ దక్కని మినహాయింపు
- సామాన్యుడిపై కేంద్రం పిడుగు

**కోదాడ (నినాదం) :** పెరుగుతున్న నిత్యావసరాల ధరలతో ఇప్పటికే కుదేలైన పేద,మధ్యతరగతి ప్రజలపై కేంద్రంలోని మోదీ సర్కారు మరో పిడుగు వేసింది. గృహావసరాలకు వినియోగించే 14.2 కిలోల ఎల్పీజీ గ్యాస్ సిలిండర్ ధరను ఏకంగా రూ. 50 పెంచింది. ఈ మేరకు సోమవారం కేంద్ర పెట్రోలియం శాఖ మంత్రి హర్దీప్ సింగ్ పురి వెల్లడించారు.నాన్ సబ్సిడీ వినియోగదారులతో పాటు సబ్సిడీ గ్యాస్ అందుకొంటున్న ఉజ్వల పథకం లబ్ధిదారులకు కూడా ఈ పెంపు వర్తిస్తుందని మంత్రి తెలిపారు.తాజా పెంపుతో తెలుగు రాష్ట్రాల్లో గ్యాస్ సిలిండర్ ధర రూ. 920 వరకూ చేరినట్టు పలువురు వినియోగదారులు మండిపడుతున్నారు.

**పదకొండేండ్లూ భారమే...**
2014లో మోదీ ప్రధానిగా పగ్గాలు చేపట్టినప్పటి నుంచి వంటగ్యాస్ సిలిండర్ ధరలు భారీగా పెరిగాయి. 2014లో రూ. 399గా ఉన్న వంట గ్యాస్ సిలిండర్ ధర.. తాజా పెంపుతో రూ. 920కు చేరింది. అంటే పదకొండేండ్ల వ్యవధిలో గ్యాస్ ధరలు ఏకంగా 130. 57 శాతం పెరిగాయి. అంతర్జాతీయ మార్కెట్లలో బ్యారెల్ ముడిచమురు ధర నాలుగేండ్ల కనిష్ఠానికి చేరినప్పటికీ, దేశీయంగా ఇంధన ధరలను మాత్రం కేంద్రంలోని ఎన్డీయే సర్కారు సవరించకపోగా గ్యాస్ ధరలను పెంచింది. దీంతో కేంద్ర సర్కారు వైఖరిపై సామాన్యులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

**జిల్లా వ్యాప్తంగా...4,10,075 గ్యాస్ కలెక్షన్లు..**
సూర్యాపేట జిల్లాలో మూడు కంపెనీలకు చెందిన 13 సాధారణ డిస్ట్రిబ్యూటర్లు, 12 గ్రామీణ డిస్ట్రి బ్యూటర్లు ఉన్నారు. ఈ 25 ఏజెన్సీల పరిధిలో 2,01,369 సింగిల్ సిలిండర్ కలెక్షన్లు, 65,146 డబుల్ సిలిండర్ కనెక్షన్లు, 55,537 దీపం కనెక్షన్లు, 44,322 ఉజ్వల, 43,701 సీఎస్ఆర్ కనెక్షన్లు మొత్తం 4,10,075 గ్యాస్ కనెక్షన్లు ఉన్నాయి. జిల్లాలో గ్రామీణ ప్రాంతాల్లో ఒక్కో కుటుంబం సంవత్సరానికి సుమారు 6 సిలిం డర్లు, పట్టణ ప్రాంతాల్లో సుమారు 8 నుంచి 12 సిలిండర్లను వినియోగిస్తుంటారు. సరాసరి ప్రతి నెలా 25 ఏజెన్సీల ద్వారా 2 లక్షల సిలిం డర్లు సరఫరా అవుతున్నట్లు సమాచారం. ఈ లెక్కన జిల్లా వ్యాప్తంగా వినియోగదారులపై రూ.కోటి అదనపు భారం పడనుంది.

**మహాలక్ష్మి లబ్ధిదారులకు ఉపశమనం...**
రాష్ట్రంలో మొత్తం 130 లక్షల మంది వంటగ్యాస్ వినియోగదారులు ఉంటే.. వారిలో 39 లక్షల మందికి 'మహాలక్ష్మి' పథకం కింద ఉపశమనం లభిస్తుంది. మహాలక్ష్మి పథకం లబ్ధిదారులకు రాష్ట్ర ప్రభుత్వం రూ.500లకే గ్యాస్ సిలిండర్ పంపిణీచేస్తోంది. కేంద్రం నిర్ణయంతో హైదరాబాద్ గ్యాస్ వినియోగదారులకు ప్రభుత్వం రూ.405 భరిస్తుంది. రాష్ట్రంలో మరో 11 లక్షల మంది ఉజ్వల పథకం లబ్ధిదారులున్నారు. ఉజ్వల పథకం లబ్ధిదారులకూ పెంచిన ధర వర్తిస్తుంది కనుక వారు కూడా పెరిగిన ధర చెల్లించాల్సిందే. ఉజ్వల లబ్ధిదారులు మొత్తం చెల్లించి గ్యాస్ సిలిండర్ కొనుగోలు చేయాల్సి ఉంటుంది. పెంచిన గ్యాస్ ధర ప్రభావం మహాలక్ష్మి పథకం మినహా 91 లక్షల మంది గ్యాస్ వినియోగదారులపై భారం ఉంటుంది.

**ఇక ప్రతి పక్షం రోజులకు...**
ఇకపై ఇంతకు ముందులాగే గ్యాస్ సిలిండర్ ధరను ప్రతి పదిహేను రోజులకు ఓసారి సవరిస్తామని, పెరిగితే పెంపు, తగ్గితే తగ్గింపు ఉంటుందని కేంద్రం తెలిపింది. ఇదిలావుండగా మోదీ ప్రభుత్వం గ్యాస్ రాయితీని పూర్తిగా తగ్గించేసింది. గతంలో గ్యాస్ సిలిండర్‌కు రూ.900 చెల్లిస్తే, రాయితీ కింద రూ.400 బ్యాంకు ఖాతాలో పడేది. ఆ మొత్తాన్ని దశల వారీగా తగ్గించుకుంటూ వచ్చి ఇప్పుడు దానిని కేవలం రూ.3.25కు పరిమితం చేసింది.

**డీజిల్, పెట్రోల్‌పై లీటరుకు రెండు రూపాయలు**
ఇదే సమయంలో పెట్రోల్, డీజిల్ ధరలను కూడా లీటరుకు రెండు రూపాయలు పెంచుతున్నట్టు కేంద్రం వెల్లడించింది. అయితే ఈ భారం వినియోగదారులపై పడదని స్పష్టంచేసింది. ఈ సవరించిన ధరలన్నీ సోమవారం అర్ధరాత్రి నుంచి అమలులోకి వచ్చాయి.

## పెంచిన వంటగ్యాస్ ధర తగ్గించాలి..



**- బద్దం కృష్ణారెడ్డి, సీపీఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు**

పేదల పొట్టకొట్టి, పెద్దలకు దోచిపెట్టేందుకే కేంద్ర ప్రభుత్వం వంటగ్యాస్ ధరలను పెంచుతుంది. ఆయా రాష్ట్రాల్లో ఎన్నికలు ముగియగానే ప్రధానమంత్రి నరేంద్రమోదీ వంటగ్యాస్ ధరలను పెంచుతారు.కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత పేదలపై మోయలేని భారం మోపుతున్నారు, నిత్యవసర ధరలు పెరగడంతో ఏమీ కొనలేని, తినలేని పరిస్థితులు వచ్చాయి. పేదల దగ్గర ముక్కుపిండి వసూల్ చేస్తూ పెద్దల కడుపులు నింపుతున్నారని, వేలకోట్ల రూపాయల సంపద కొద్దిమంది చేతుల్లోనే ఉందని, కానీ వాటిపై దృష్టి పెట్టని కేంద్ర ప్రభుత్వం, నిత్యావసర వస్తువుల ధరలను అమాంతం పెంచుతూ ఇబ్బందులకు గురిచేస్తుంది.

# పేదల సంక్షేమమే కాంగ్రెస్ సర్కార్ ధ్యేయం

**గోదావరిఖని ఏప్రిల్ 8 (నినాదం న్యూస్):** తెలంగాణ రాష్ట్ర తెల్ల రేషన్ కార్డుల లబ్ధిదారులకు సన్న బియ్యం ప్రజా ప్రభుత్వం నిర్ణయం పేదలకు వరం అని అన్నారు. అంతర్గా మండలం పొట్యాల గ్రామం లో తాజా మాజీ సర్పంచ్ నీరజ వెంకటేష్ ఆధ్వర్యంలో, రామగుండం శాసనసభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ ఆదేశాల మేరకు, మంగళవారం సన్న బియ్యం పంపిణీ పథకాన్ని ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యతిథి గా అయోధ్య సింగ్ పాల్గొని బియ్యం పంపిణి చేసారు.వారు మాట్లాడుతూ పేద ప్రజల ఆహార భద్రత కోసం రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సన్న బియ్యం పథకాన్ని ప్రజల దాకా చేరవేసేందుకు, మరింత సమర్థవంతంగా అమలు చేయడంలో స్థానిక ప్రజాప్రతినిధులు కృషి చేస్తుండడం అభినందనీయం. ఈ కార్యక్రమంలో పాల్గొన్న స్థానిక మహిళలు, పెద్దలు రాజ్ ఠాకూర్ కి కృతజ్ఞతలు తెలిపారు.అలాగే ప్రజల సంక్షేమమే మా కుటుంబానికి ప్రధాన ధ్యేయం అని అన్నారు. రాజ్ ఠాకూర్ రామగుండం నియోజకవర్గ ప్రజల అభ్యున్నతికి పాటు పడుతున్నారని అన్నారు.ఈకార్యక్రమంలో



మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మద్ది తిరుపతి గౌడ్,ఉరిమెట్ల రాజలింగు,కొత్తపల్లి రాజు, శ్రీహరి, శ్రీను,సంతోష్, శ్రీనివాస్, శ్యామ్,స్థానిక నాయకులు, వాలంటీర్లు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో పోషణ పక్షం



**మల్లాపూర్, ఏప్రిల్ 08 (నినాదం న్యూస్) :** రాష్ట్రంలో పోషకాహార లోపం లేకుండా, ఆరోగ్య తెలంగాణలో భాగంగా పోషణ పక్షాన్ని ఈ నెల 8 నుంచి 22 వరకు నిర్వహించనున్నారు. అందులో భాగంగా మల్లాపూర్ మండలంలోని ముత్యంపేట లో మంగళవారం మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో పోషణ పక్షం కార్యక్రమాన్ని అంగన్వాడి పాఠశాలలో నిర్వహించారు.ఈ సందర్భంగా సూపర్వైజర్ శంకరమ్మ మాట్లాడుతూ గర్భిణీలు, బాలింతలు, తల్లులు తీసుకునే ఆహారంపై వివరించారు. పోషక విలువలు గల సమతుల ఆహారం తీసుకుంటే ఆరోగ్యం తో పాటు పుట్టబోయే పిల్లలు, పుట్టిన పిల్లలు కూడా ఎలాంటి అనారోగ్య సమస్యలకు లోనవకుండా ఆరోగ్యంగా ఎదుగుతారన్నారు. అంగన్వాడీ టీచర్లు లక్ష్మి, శ్రీలత, కృష్ణవేణి, ఆశ వనిత తో పాటు గర్భిణీలు, బాలింతలు, తల్లులు పాల్గొన్నారు.

# సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం



**మల్లాపూర్, ఏప్రిల్ 08 (నినాదం న్యూస్) :** మండలంలోని కొత్త ధాంరాజ్ పల్లి గ్రామంలో కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ చొరవతో నూతన సీసీ రోడ్డు నిర్మాణం జరిగిందని బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు ఏలేటి మహేష్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రూ. 4 లక్షలతో కొత్త ధాంరాజ్ పల్లి గ్రామంలోని కాటిపెల్లి వినోద్ ఇంటి వెనకాల నుండి రెడ్డి సంఘం బిల్డింగ్ వరకు ఎన్ఆర్ఈజీఎస్ నిధుల నుండి సీసీ రోడ్ల పనులను స్థానిక బిఆర్ఎస్ పార్టీ నాయకులు పరిశీలించారు. నాణ్యతతో కూడిన సిసి రోడ్డును ప్రజలకు అందజేయనున్నారు. నియోజకవర్గ అభివృద్ధియే ఎజెండాగా పని చేయడమే లక్ష్యంగా ఎమ్మెల్యే సంజయ్ పని చేస్తున్నారని అన్నారు. వినోద్, లక్ష్మారెడ్డి, ఆదిరెడ్డి, నవీన్, బద్దం శంకర్ రెడ్డి, సింగిరెడ్డి రాంరెడ్డి, రాకేష్, మహిపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# కాంగ్రెస్ పార్టీతోనే రాజ్యాంగానికి రక్ష

**భీమదేవరపల్లి ఏప్రిల్ 8 (నినాదం న్యూస్):** కాంగ్రెస్ పార్టీ అంబేద్కర్ రాసిన భారత రాజ్యాంగాన్ని మహాత్మగాంధీ సిద్ధాంతాలను గౌరవించుకునే కార్యక్రమాన్ని చేపట్టిందని, కాంగ్రెస్ పార్టీ నాయకులు తెలియజేశారు కాంగ్రెస్ పార్టీ ప్రజా సంక్షేమానికే ప్రాధాన్యత నిస్తుందని ఎన్నికలలో ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తుందని వెల్లడించారు తాజాగా ప్రతి పేదవాడికి సన్న బియ్యం అందించే పథకాన్ని ప్రారంభించిన విషయం ప్రస్తావిస్తూ పేద బడుగు బలహీన వర్గాలకు కుల మతాలకు అతీతంగా కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం పనిచేస్తుందని ప్రజలకు భీమదేవరపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిట్టెంపల్లి ఐలయ్య ఈ కార్యక్రమంలో వివరించారు మండల ఇంచార్జ్ కొలిపాక సతీష్ మంగళ వారం రోజు భీమదేవరపల్లి మండలం సాయి నగర్ కొత్తపల్లి గ్రామాలలో జై బాపు జై భీమ్ జై సమ్ విదాన్ పాదయాత్రలో పాల్గొని కాంగ్రెస్ పార్టీ నాయకులు



మహిళా నాయకులు ఎన్ ఎస్ యు ఐ నాయకులు, గ్రామస్తులందరూ అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కమ్ముకున్న కారు మబ్బులు.. అన్నదాతలో ఆందోళన

- క్షణక్షణం భయం భయంగా గడుపుతున్న రైతన్నలు
- కొనుగోలు కేంద్రాలలో అరకొర వసతులే

**కోదాడ,ఏప్రిల్ 8(నినాదం న్యూస్):** ఆకాశంలో మబ్బులు కమ్ముకోవడంతో అన్నదాతల గుండెల్లో గుబులు మొదలైంది. ఆరుగాలం కష్టపడి పండించిన పంట చివర్లో అకాల వర్షానికి దెబ్బతింటే పరిస్థితి ఏమిటని ఆందోళన మొదలైంది. గత మూడు రోజుల నుంచి ఉదయం పూట ఎండ తీవ్రంగా తీస్తుంది. సాయంత్రం కాగానే గా నల్లటి మబ్బులు కమ్ముతూ గాలి దుమారం లేస్తుంది. ఎప్పుడు వర్షం కురుస్తుందో తెలియక అనంతగిరి మండల వ్యాప్తంగా రైతులలో ఆందోళన నెలకొంది. కష్టపడి పండించిన పంట తీరా పొట్ట దశకు చేరుకున్న తర్వాత వరి నూర్పిడి సమయంలో వాతావరణంలో మార్పులు చేసుకోవడంతో రైతులు మరింత ఆందోళన చెందుతున్నారు. మండల వ్యాప్తంగా కొనుగోలు కేంద్రాలను అధికారులు మంగళవారం ప్రారంభించారు. ఇప్పటికే కోతలు కోసి ఉన్నవారు



రహదారులపై ధాన్యాన్ని ఆరబెట్టుకుని ప్రైవేటు వ్యక్తులకు అమ్ముకునేందుకుసిద్ధమవుతున్నారు.కొంతమంది రైతులు ప్రైవేట్ వ్యక్తులకు ధాన్యాన్ని అమ్ముకున్నారు. ప్రస్తుత వాతావరణం లో మార్పులతో తప్పని పరిస్థితులలో అమ్ముకోవాల్సి వస్తుందని రైతులు పేర్కొంటున్నారు.ఖరీఫ్ రభి సీజన్లోఅప్పు చేసి పెట్టుబడులు పెట్టి పంట పండిస్తే ,చేతికొచ్చే నాటికి ప్రతి ఏడాది వర్షం కారణంగా రైతలు తీవ్ర నష్టపోతున్నారు.

# నిరుపేదల ఆరోగ్యానికి భరోసా సీఎం రిలీఫ్ ఫండ్

**- కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి**

**కోదాడ,ఏప్రిల్ 8(నినాదం న్యూస్) :** నిరుపేద ఆరోగ్యానికి రాష్ట్ర ప్రభుత్వం సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా భరోసా కల్పిస్తుందని కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి అన్నారు. మంగళవారం కోదాడ పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. కోదాడ నియోజకవర్గం మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ 298 చెక్కులు... (కోటి ఆరు లక్షల 22500 రూపాయలు)లను లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశిస్తూ ఎమ్మెల్యే మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం బడుగు బలహీన వర్గాల సంక్షేమం విషయంలో పూర్తి భరోసా కల్పిస్తుందన్నారు. ప్రాణాపాయ స్థితిలో ఉన్న నిరుపేదలకు ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయనిధి కింద చికిత్స కు తగిన ఆర్థిక సహాయం బాధితులకు అందజేస్తుంది అన్నారు. సీఎం రిలీఫ్ ఫండ్ రాష్ట్రంలో ఎందరో నిరుపేదల ప్రాణాలను



కాపాడుతుంది ఎంఎల్ఏ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మోతే మండల అధ్యక్షుడు కీసర సంతోష్ రెడ్డి, అనంతగిరి మండల అధ్యక్షులు ముసుకు శ్రీనివాసరెడ్డి, సీనియర్ నాయకులు వట్టికూటి నాగయ్య , నాయకులు , కార్యకర్తలు లబ్ధిదారులు పాల్గొన్నారు.

**యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా / Union Bank of India**
**జడ్చర్ల-1 బ్రాంచ్ (SOL ID: 34620) -మహబూబ్‌నగర్ రీజియన్**
మొబైల్ నెం. 9701792499
ఇ-మెయిల్ ఐడి: ubin0534625@unionbankofindia.bank

**Ref: 34620/SARFAESI/Possession Notice/54262605/2024-25 Date: 03-04-2025**

**స్వాధీనతా ప్రకటన**
**(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(1))**
**(స్థిరాస్తి కొరకు)**

ఇందుమూలముగా తెలియజేయడమేమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ (రెండవ) యాక్ట్, 2002 (చట్టం నెం. 2002 యొక్క 54) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదవబడు సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, జడ్చర్ల-1 బ్రాంచ్** వారి అధీకృత అధికారి అయిన ఈ క్రింది సంతకముదారు జారీ చేసిన డిమాండ్ నోటీసు **తేది: 01.01.2025** ప్రకారము ఋణగ్రహీత/లు, **ఋణగ్రహీత/దరఖాస్తుదారు: శ్రీమతి పి కరుణ భర్త పి పులేందర్,** చిరునామా: ఇం.నెం. 2-279/2/ఎ, చౌదమ్మ గుట్ట, మాంటిస్సోరి స్కూల్ వెనుక వైపు, జడ్చర్ల పోస్ట్ మరియు మున్సిపాలిటీ, మహబూబ్‌నగర్ జిల్లా, తెలంగాణ-509301, మొబైల్: 8897551832 & 9652501830. **సహ-దరఖాస్తుదారు: శ్రీ ఇస్లావత్ రవీందర్ తండ్రి ఇ లచ్య,** చిరునామా: ఇం.నెం. 3-133, శ్రీనివాసపల్లి తాండ, నసురుల్లాబాద్, జడ్చర్ల పోస్ట్ మరియు మున్సిపాలిటీ, మహబూబ్‌నగర్ జిల్లా, తెలంగాణ-509301, **కో-ఆబ్లిగెంట్: శ్రీ పత్లావత్ ప్రశాంత్ తండ్రి పి పులేందర్,** చిరునామా: ఇం.నెం. 2-279/2/ఎ, చౌదమ్మ గుట్ట, మాంటిస్సోరి స్కూల్ వెనుక వైపు, జడ్చర్ల పోస్ట్ మరియు మున్సిపాలిటీ, మహబూబ్‌నగర్ జిల్లా, తెలంగాణ-509301, మొబైల్: 9652501830 వారిని నోటీసులో తెలిపిన బకాయి మొత్తం **రూ. 16,32,977/- (రూపాయలు పదహారు లక్షల ముప్పై రెండు వేల తొమ్మిది వందల డెబ్బై ఏడు మాత్రమే) + వడ్డీ + ఇప్పటి వరకు ఉన్న ఇతర చార్జీలు** సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించమని కోరడమైనది.

సదరు ఋణగ్రహీత సదరు మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలమైనందున సదరు రూల్స్‌లోని రూల్ 8తో చదవబడు సదరు చట్టములోని సెక్షన్ 13(4) క్రింద అతనికి/ఆమెకు సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ క్రింద తెలిపిన ఆస్తిని ఈ క్రింది సంతకముదారు **03 ఏప్రిల్, 2025**న స్వాధీనం చేసుకోవడమైనదని ఋణగ్రహీతకు మరియు సాధారణప్రజానీకమునకు తెలియజేయడమైనది.

కావున ప్రత్యేకించి ఋణగ్రహీతను మరియు సాధారణ ప్రజానీకమును హెచ్చరించడమేమనగా సదరు ఆస్తులతో ఎటువంటి లావాదేవీలు జరుపకూడదనియు, ఒక వేళ జరిపినట్లయితే **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, జడ్చర్ల-1 బ్రాంచ్ (SoL Id: 34620)** వారికి చెందవలసిన బకాయి మొత్తము **రూ. 16,32,977/- (రూపాయలు పదహారు లక్షల ముప్పై రెండు వేల తొమ్మిది వందల డెబ్బై ఏడు మాత్రమే) + వడ్డీ + ఇప్పటి వరకు ఉన్న ఇతర చార్జీల** క్రింద వర్తించును. ఋణగ్రహీత సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు గల సమయ లభ్యత కొరకు చట్టములోని సెక్షన్ 13 సబ్‌సెక్షన్ (8)ని గమనించవలసిందిగా ఋణగ్రహీతలను కోరడమైనది.

**ఆస్తి యొక్క షెడ్యూల్**
శ్రీమతి పి కరుణ భర్త పి పులేందర్ కు చెందియుండి తెలంగాణ రాష్ట్రం-509301, మహబూబ్‌నగర్ జిల్లా, జడ్చర్ల పోస్ట్ మరియు మున్సిపాలిటీ, మాంటిస్సోరి స్కూల్ వెనుక వైపు, చౌదమ్మ గుట్ట వద్ద సర్వే నెం. 277/ఎఎ/ఎ, బ్లాక్ నెం. 2లో 170.00 చ॥గ॥లు లేదా 142.12 చ॥మీ॥ల విస్తీర్ణము కలిగిన ప్లాట్ నెం. 1లోని నివాస గృహము ఇం.నెం. 2-279/2/ఎ యావదాస్తి. **సరిహద్దులు: తూర్పు:** 20" అడుగుల వెడల్పు రోడ్డు, **పడమర:** ప్లాట్ నెం. 10, **ఉత్తరం:** 20" అడుగుల వెడల్పు రోడ్డు, **దక్షిణం:** ప్లాట్ నెం. 2.

**తేది: 03.04.2025**
ప్రదేశం: జడ్చర్ల
**చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి**
**జడ్చర్ల-1 బ్రాంచ్ (SOL ID: 34620),**
**యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**

**కెనరా బ్యాంక్**
భారత ప్రభుత్వ రంగ సంస్థ
సిండికేట్ Syndicate
రీజినల్ ఆఫీస్: హైదరాబాద్ నార్త్
నెం. 3-5-168/1234, 1వ అంతస్తు, శాంతి టాకీస్ ఎదురుగా, నారాయణగూడ, హైదరాబాద్-500029.
బ్రాంచ్: బషీర్‌బాగ్ (0878)

**స్వాధీనతా ప్రకటన (సెక్షన్ 13(4)) (స్థిరాస్తి కొరకు)**

ఇందుమూలముగా తెలియజేయడమేమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (యాక్ట్ 2002 యొక్క 54) (ఇకముందు "చట్టంగా" వ్యవహరించెదరు) మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదువబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ కెనరా బ్యాంక్ వారి అధీకృత అధికారి అయిన ఈ క్రింది సంతకందారు **తేది: 30.07.2024**తో జారీ చేసిన డిమాండ్ నోటీసు ప్రకారము **ఋణగ్రహీత: మెస్సర్స్ డెకాథ్లెట్ స్పోర్ట్స్ ఇంపెక్స్ ఎల్ఎల్‌పి ప్రతినిధిగా భాగస్వాములు శ్రీ తడిసిన వంశీ కృష్ణా రెడ్డి, శ్రీ అమిత్ సింగ్, శ్రీమతి సంధ్యా సింగ్, శ్రీ ముద్ద శివరాజు, శ్రీ మంత్రిప్రగడ సాయి శ్రావణ్, శ్రీ మంత్రిప్రగడ పూర్ణ చంద్ర రావు** లను నోటీసులో తెలిపిన బకాయి మొత్తము **రూ. 34,54,555.50/- (రూపాయలు ముప్పై నాలుగు లక్షల యాభై నాలుగు వేల ఐదు వందల యాభై ఐదు మరియు పైసలు యాభై మాత్రమే)**ను నోటీసు స్వీకరణ తేది నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించమని కోరడమైనది.

కాని సదరు ఋణగ్రహీత బకాయి మొత్తమును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున సదరు రూల్‌లోని రూల్ 8 & 9తో చదవబడు సదరు చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద అతడు/ఆమెకు సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ దిగువ సంతకముదారు క్రింద తెలిపిన ఆస్తిని **తేది: 07 ఏప్రిల్, 2025**న స్వాధీనం చేసుకోవడమైనదని ఋణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకమునకు తెలియజేయడమైనది.

కావున ప్రత్యేకించి ఋణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకమును హెచ్చరించడమేమనగా సదరు ఆస్తులతో ఎటువంటి లావాదేవీలు జరుపకూడదనియు, ఒక వేళ జరిపినట్లయితే కెనరా బ్యాంక్ వారికి చెందవలసిన బకాయి మొత్తము అనగా రూ. 34,70,739.50/- (రూపాయలు ముప్పై నాలుగు లక్షల డెబ్బై వేల ఏడు వందల ముప్పై తొమ్మిది మరియు పైసలు యాభై మాత్రమే) దానిపై వడ్డీ మరియు ఇతర పీనల్ ఛార్జీల క్రింద వర్తించును. **సదరు చట్టములోని సెక్షన్ 13(8)లోని సదుపాయముల క్రింద మీ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు ఇదియే సరియైన సమయమని భావించమని ఋణగ్రహీతలను కోరడమైనది.**

**ఆస్తి వివరాలు:** రంగారెడ్డి జిల్లా రిజిస్ట్రార్ మరియు మల్కాజిగిరి జాయింట్ సబ్ రిజిస్ట్రార్-2 పరిధిలో ప్రస్తుతం రంగారెడ్డి జిల్లా, మరియు గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్, మల్కాజిగిరి సర్కిల్ మరియు మండలం పరిధిలో పూర్వపు మల్కాజిగిరి మున్సిపాలిటీ ఓల్డ్ సఫిల్‌గూడ వద్ద గల 110.00 చ.గ.లు లేదా 91.96 చ.మీ.ల విస్తీర్ణము (200.00 చ.గ.లలో) సర్వే నెం.లు 452 మరియు 453లో ప్లాట్ నెం. 5 భాగములో 200.00 చ.అ.ల ఏసిసి స్ట్రక్చర్‌తో ఇ.నెం. 30-265/21/5 (పాత నెం. 30-176/5) యొక్క ఇఎంటి. **సరిహద్దులు: ఉత్తరం: ప్లాట్ నెం. 2పై 30-176/2, దక్షిణం: 20' వెడల్పు రోడ్డు, తూర్పు: ప్లాట్ నెం. 4పై ఇ.నెం. 30-176/4,** పడమర: ప్లాట్ నెం. **5** భాగముపై ఇ.నెం. **30-176/5** యొక్క భాగము.

తేది: 07.04.2025, ప్రదేశము: హైదరాబాద్
అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

# కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకై రైతుల డిమాండ్

**- కోదాడ- ఖమ్మం రహదారిపై నిరసన చేపట్టిన రైతులు**



**కోదాడ, ఏప్రిల్ 8(నినాదం న్యూస్):** ధాన్యం కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తూ కోదాడ-ఖమ్మం ప్రధాన రహదారిపై రైతులు నిరసన చేపట్టారు. ధాన్యం దిగుబడులు ప్రారంభమై రోజులు గడుస్తున్నా అధికారులు నేటికి కొనుగోళ్లు ప్రారంభించడం లేదన్నారు. అధికారుల చర్యలను నిరసిస్తూ మంగళవారం రైతులు నిరసన చేపట్టారు. కోదాడ రూరల్ మండల పరిధి తమ్మరలో హడావిడిగా ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు దుయ్యబట్టారు. కేవలం టెంట్ మాత్రమే వేసినట్లు, స్థానిక సిబ్బందికి రసీదు బుక్స్ ఇవ్వలేదని, నేచర్ మిషన్, గన్ని బస్తాలు, లెన్త్ కొలిచే సన్నాళ్ల మిషను, బ్లోయర్లు లేకుండా కొనుగోళ్లు ఎలా చేస్తారని ఆగ్రహం వ్యక్తం చేశారు.అధికారుల ఆర్భాటం తప్పా ఆచరణ శూన్యమని విమర్శించారు. కొనుగోలు కేంద్రానికి కావాల్సిన అన్ని సదుపాయాలు కల్పించి తక్షణమే కొనుగోళ్లు ప్రారం భించాలని డిమాండ్ చేశారు. రైతుల ధర్నాతో కోదాడ-ఖమ్మం ప్రధాన రహదారిపై భారీగా వాహనాలు నిలిచిపోయాయి. సమాచారం అందుకున్న అనంతగిరి పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని రైతుల ధర్నాను విరమింపజేశారు. ఈ ధర్నాలో సీపీఐ నాయకుడు బొల్లు ప్రసాద్, బీజేపీ నాయకుడు కనగాల నారాయణ రావు, రైతులు నన్నేసాహెబ్, జల్లా జనార్దన్, మల్లబోయిన వెంకటేశ్‌బాబు, పుల్లయ్య చౌదరి, సామినేని సుబ్బారావు పాల్గొన్నారు.

# రోడ్డుకు ఇరువైపులా మురికి కాలువలు ఏర్పాటు చేయాలి

- మట్టి రోడ్లు వేసి తాత్కాలికంగా పరిష్కారం చూపాలి
- మున్సిపల్ అధికారులను కోరిన సామాజిక సేవకుడు మెకానిక్ శ్రీను

**వనపర్తి ప్రతినిధి, ఏప్రిల్ 8 (నినాదం న్యూస్) :** వనపర్తి పట్టణంలోని 22వ వార్డు గణేష్ నగర్ లో రోడ్డుకు ఇరువైపులా మురికి కాలువలు ఏర్పాటు చేయాలని ఆ వార్డు నాయకుడు, సామాజిక సేవకుడు మెకానిక్ శ్రీను అన్నారు. 22వ వార్డులో రోడ్డుపై మురికి కాలువలు ఎత్తుగా, అడ్డంగా వేయడంతో ప్రజలు ఇండ్లలోకి వెళ్లేందుకు నరకయాతన పడుతున్నారని, దీనివల్ల పిల్లలు వృద్ధులు కిందపడి గాయాల పాలవుతున్నారని ఆయన గుర్తు చేశారు. మున్సిపల్ అధికారులు స్పందించి తాత్కాలికంగా మట్టితో రోడ్లు వేయాలని ఆయన కోరారు. ఉగాది పండుగ సందర్భంగా మురికి కాలువ దగ్గర కింద పడ్డ మహిళను ఆయన పలకరించి జరిగిన సంఘటనను తెలుసుకున్నారు. 22వ వార్డులో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు వార్డులో పర్యటించి పరిష్కరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో వాజిద్ అలీ ఖాన్, పుంజాల శ్రీనివాసులు, బాలెమీయా, మన్యం, ఆంజనేయులు, శ్రీధర్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు





# అలుపెరుగని కమ్యూనిస్టు యోధుడు చంద్ర రాజేశ్వరరావు

**ఏప్రిల్ 9... చంద్ర రాజేశ్వరరావు వర్ధంతి**

నమ్మిన సిద్ధాంతాలకు కట్టుబడి, ఏళ్ళతరబడి ఉద్యమాల్లో, అజ్ఞాత వాసంలో గడిపిన అలుపెరుగని కమ్యూనిస్టు నిస్వార్థ పోరాట యోధుడు చంద్ర రాజేశ్వరరావు. కమ్యూనిస్టు పార్టీకి ఆరున్నర దశాబ్దాల పాటు వివిధ హోదాల్లో సేవలందించిన నిబద్ధత కలిగిన మహా నేత రాజేశ్వరరావు. భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ)కి 28 సంవత్సరాల సుదీర్ఘ కాలం నేతృత్వం వహించిన రాజేశ్వరరావు జీవితం సైద్ధాంతిక నిబద్ధతకు, నిజాయితీకీ నిలువుటద్దం. చంద్ర రాజేశ్వరరావు భారత కమ్యూనిస్టు పార్టీ తొలితరం అగ్రనాయకుల్లో ఒకరు. పేరుకు తగినట్టుగానే ప్రత్యర్థులపై చంద్ర ప్రచండత్వం ప్రదర్శించేవారు. తెలంగాణ సాయుధ పోరాట యోధులతో మమేకమైన కమ్యూనిస్టు ఆయన. ఎంతటి వారితో నైనా తన అభిప్రాయాలను నిక్కచ్చిగా వెల్లడించేవారు. నెహ్రూ, ఇందిరాగాంధీలు తీసుకున్న నిర్ణయాల్లో ప్రజోపయోకరాలను సమర్థించినా, నిరంకుశ చర్యలను వ్యతిరేకించిన నిష్పక్షపాతి ఆయన. పీడిత, తాడిత జనోద్ధరణ కోసం ఎంతో ఉజ్వలమైన భవిష్యత్‌ను వదులు కుని కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాణంలో ప్రముఖ పాత్ర వహించిన ఆయన పేదల హృదయాల్లో చిర స్థాయిగా నిలిచారు. పుచ్చలపల్లి సుందరయ్య, మాకినేని బసవపున్నయ్య, తరిమెల నాగిరెడ్డి, నీలం రాజశేఖరరెడ్డి, తదితర పార్టీ అగ్రనాయకులతో కలిసి, దశాబ్దాల పాటు రాష్ట్రంలోనే కాక, దేశంలోని పలు ప్రాంతాల్లో కమ్యూనిస్టు పార్టీని బలోపేతం చేయడానికి అహర్నిశలు కృషి చేశారు. కృష్ణా జిల్లా చల్లపల్లి మండలంలోని మంగళాపురం గ్రామంలో 1914 జూన్ ఆరవ తేదీన పెద్ద భూస్వాముల కుటుంబంలో జన్మించిన రాజేశ్వరరావు కమ్యూనిస్టు పార్టీలో చేరిన తరువాత ఆ భూస్వాములకు వ్యతిరేకంగా, భూమి లేని నిరుపేదల తరఫున దశాబ్దాలపాటు పోరాటం జరిపారు. రాజేశ్వరరావు ప్రాథమిక విద్యాభ్యాసం మంగళాపురంలో, సెకండరీ విద్య చల్లపల్లిలోనూ సాగింది. బందరు హిందూ స్కూలులో ఎస్సెస్సెల్సీ పూర్తిచేశారు. విద్యార్థి దశలోనే రాజేశ్వరరావు క్రీడాకారునిగా, పేదల పాలిట ఆత్మీయునిగా పేరొందారు. మహాత్మా గాంధీ పిలుపుపై సాగిన ఉప్పు సత్యాగ్రహంలో వలంటీర్‌గా పని చేశారు.



యుక్తవయసులోనే విప్లవ భావాల పట్ల ఆకర్షితులయ్యారు. మహాత్మాగాంధీ ఉద్యమాల్లో పనిచేస్తున్నా, విప్లవ కిశోరాలైన భగత్‌సింగ్, రాజగురు, సుఖదేవ్ వంటివారి పట్ల ఆరాధనా భావాన్ని పెంచుకున్నారు. బెనారస్ హిందూ యూనివర్శిటీలో చదువుకుంటున్న రోజుల్లోనే ఆయన హిందూ, ముస్లిం ఐక్యత కోసం ఎంతోకృషి చేశారు. కమ్యూనిస్టు నాయకులను ఆనాటి బ్రిటిష్ ప్రభుత్వం మీరట్ కుట్ర కేసులో ఇరికించి జైళ్ళలో పెట్టినప్పుడు వారు విడుదల చేసిన ప్రకటన రాజేశ్వరావును ఉత్తేజపర్చింది. వామపక్ష భావాలున్న విద్యార్థులందరినీ ఐక్యపర్చి సాటి విద్యార్థులతో కలిసి ఒక స్టడీ సర్కిల్‌ని ఏర్పాటు చేశారు. తరువాత అది 'యంగ్ కమ్యూనిస్టు లీగ్'గా అవతరించింది. బెనారస్ హిందూ యూనివర్శిటీలో చదువుకునే రోజుల్లోనే మతవాద, మితవాద వర్గాలను ధైర్యంగా ఎదుర్కొన్న ధీశాలి రాజేశ్వరరావు. తరచుగా ఘర్షణలకు దిగడం, కమ్యూనిస్టు వర్గానికి నాయకత్వం వహించడంతో బిఎస్సీ పూర్తి కాకముందే ఆయన యూనివర్శిటీ నుంచి టీసీ తీసుకుని బయటికి వచ్చారు. బెనారస్‌లో ఉండగానే ఆయన లక్నోలో జరిగిన భారత జాతీయ కాంగ్రెస్ మహాసభలకు హాజరయ్యారు. జవహర్‌లాల్ నెహ్రూ సోవియట్ రష్యా సందర్శించి వచ్చిన తరువాత సోషలిజం, స్వాతంత్ర్య పోరాటంలో కార్మిక, కర్షక పాత్ర, వర్గ సంఘాలు, వర్గ పోరాటాల పేరిట రాసిన వ్యాసాలు రాజేశ్వరావును విశేషంగా ఆకర్షించాయి. అదే సందర్భంలో ఆయన మహాత్మా గాంధీని కలిసిన విద్యార్థి బృందంలో ఉన్నారు. తరువాత ఆయన విశాఖలో మెడిసిన్‌లో చేరినా, ఆయన కమ్యూనిస్టు భావాల ప్రచారానికి నిడమర్తి ఉమారాజేశ్వరరావు ప్రభృతులతో కలిసి స్టడీ సర్కిల్స్ ఏర్పాటు చేశారు. కమ్యూనిస్టు భావజాలాన్ని విస్తృతంగా ప్రచారం చేశారు. ఉద్యమంలో చురుకుగా పాల్గొనడం వల్ల ఆయన చదువు బెనారస్‌లోనూ, విశాఖలోనూ సవ్యంగా సాగలేదు. తండ్రి అభిమతానికి వ్యతిరేకంగా ఆయన సావిత్రమ్మతో వివాహాన్ని అతి నిరాడంబరంగా దండల మార్పుతో చేసుకున్నారు. వారి వివాహానికి ప్రముఖ స్వాతంత్ర్య యోధుడు మద్దూరి అన్నపూర్ణయ్య పెళ్ళిపెద్దగా వ్యవహించారు. సావిత్రమ్మ కూడా భర్త మార్గంలోనే కమ్యూనిస్టు ఉద్యమం ప్రచారం కోసం జీవితాంతం కృషిచేశారు. వివాహానికి గుర్తుగా మెడలో వేసుకున్న గొలుసు రాయిని తీయించి ఎర్ర నక్షత్రాన్ని వేసుకోవడం ఆమె నిబద్ధతకు నిదర్శనం. పార్టీ నిర్ణయం మేరకు పూర్తి కాల కార్యకర్తగా పనిచేయడం కోసం ఆమె శాంతినికేతన్‌లో చదువు కోవాలనే ఆకాంక్షను బలవంతంగా అణగ దొక్కుకున్నారు. కృష్ణా జిల్లాలో కమ్యూనిస్టుపార్టీ విస్తరణకు రాజేశ్వరరావు దంపతులు విశేషంగా కృషిచేశారు. కార్మిక, కర్షక సంఘాలను ఏర్పాటు చేసి, మంగళాపురం కూలీల పోరాటానికి, చల్లపల్లి జమిందారు అక్రమాలపై ఉద్యమానికి నేతృత్వం వహించారు. కృష్ణాజిల్లా తిరువూరు తాలూకాలో నైజాం సరిహద్దున ఉన్న తునికిపాడుకు వచ్చిన రావి నారాయణరెడ్డి, బద్దం ఎల్లారెడ్డి ప్రభృతులు నైజాంలో పరిస్థితి గురించి వివరించారు. ఆ క్రమంలోనే రాజేశ్వరరావుకు... ఆరుట్ల లక్ష్మీనరసింహారెడ్డి, రామచంద్రారెడ్డి, దేవులపల్లి వెంకటేశ్వరరావు, చిర్రావూరి లక్ష్మీనరసయ్య ప్రభృతులు కూడా రావడంతో వారందరితో రాజేశ్వరరావుకు పరిచయాలు ఏర్పడ్డాయి. క్రమంగా తెలంగాణాలో అనేకసార్లు పర్యటించి తెలంగాణలో పార్టీ నిర్మాణానికీ, భువనగిరి ఆంధ్ర మహాసభ నిర్వహణకు తోడ్పడ్డారు. తెలంగాణా కమ్యూనిస్టు ఉద్యమ అగ్రనాయకులను సమన్వయ పర్చడంలో, సాయుధ పోరాటంలో కీలకపాత్ర వహించారు. భారత విప్లవోద్యమం గురించి స్టాలిన్‌తో చర్చించేందుకు అజయ్ ఘోష్, ఎస్‌ఏ డాంగే, బసవ పున్నయ్యలతో పాటు రాజేశ్వరరావు మాస్కో వెళ్ళారు. రాజేశ్వరరావు ఎంత పెద్ద నాయకుడైనా ఏమాత్రం అభిజాత్యాన్ని ప్రదర్శించకుండా, నిరంతరం ఏదో తెలుసు కోవాలనే తపనతో ఉండేవారు. పుచ్చలపల్లి సుందరయ్య పట్ల ఎంతో గౌరవం ఉన్నా, అవిభక్త కమ్యూనిస్టు పార్టీ చీలినప్పుడు ఆయన భారత కమ్యూనిస్టు పార్టీకి నేతృత్వం వహించారు. రాజేశ్వరరావు సిద్ధాంతాలతో ఏనాడూ రాజీ పడలేదు. ఇందిర ప్రభుత్వం తీసుకున్న ప్రగతి శీల చర్యలకు మద్దతు ఇస్తూనే, ఆమె నిరంకుశ పోకడలను తీవ్రంగా వ్యతిరేకించే వారు. 1970వ దశకంలో దేశవ్యాప్తంగా కమ్యూనిస్టుపార్టీ ఆధ్వర్యంలో సాగిన భూ ఆక్రమణ ఉద్యమం పార్టీ ప్రతిష్ఠను పెంచి, అందరి దృష్టిని ఆకర్షించింది. ఆ ఉద్యమం విజయవంతం కావడంలో రాజేశ్వరరావు పాత్ర గణనీయం. ఆయన పిత్రార్జిత ఆస్తిలో తన వాటాను పూర్తిగా పార్టీకోసం వెచ్చించారు. పార్టీకి ఆయన విరాళంగా ఇచ్చిన లక్షలాది రూపాయిలతో ఆరోజుల్లో వందలాది ఎకరాలను కొనగలిగి ఉండేవారనేది వాస్తవం. ఆయన ఢిల్లీ వెళ్ళినా, ఎక్కడికి వెళ్ళినా పార్టీ కార్యాలయాల్లోనే బస చేయడం, తన బట్టలను తానే ఉతు క్కోవడం నిరాడంబర జీవితం తానికి ప్రబల నిదర్శనాలు. అక్టోబర్ విప్లవం 60వ వార్షికోత్సవాల సందర్భంగా భటిండాలో జరిగిన పార్టీ మహాసభలో ఆమోదించిన తీర్మానం చరిత్రాత్మకమైనది. రాజేశ్వరరావు సోవియట్ యూనియన్‌లో గోర్బాచెవ్ ప్రవేశపెట్టిన సహకార వ్యవసాయం, కాంట్రాక్ట్ సేద్య విధానాలను రాజేశ్వరరావు సమర్థించారు. సోవియట్ యూనియన్ కుప్పకూలిన తరువాత సంభవించిన పరిణామాల పట్ల ఆయన చివరి రోజుల్లో ఎంతో కలత చెందారు. ప్రపంచంలో ఎక్కడ ప్రగతి శీల పోరాటాలు జరిగినా వాటికి ఆయన మద్దతు ప్రకటించేవారు. ఉభయ కమ్యూనిస్టు పార్టీలు అనేక సమస్యలపై ఒకే అభిప్రాయాన్ని కలిగి ఉన్నప్పటికీ, సిపిఎం వ్యతిరేక ధోరణి వల్ల ఉభయ కమ్యూనిస్టు పార్టీల పునరేకీ కరణ ప్రక్రియ ఆలస్యమవుతోందని ఆవేదన చెందే వారు. ఆయన ఎన్నో పురస్కారాలను పొందినా, 1994 లో పొందిన సోవియట్ యూనియన్ ఆర్డర్ ఆఫ్ లెనిన్ పురస్కారం అత్యంత ప్రతిష్ఠాకరమైనది. సుదీర్ఘకాలం పార్టీకోసం అహర్నిశలు కృషిచేసిన రాజేశ్వరరావు 80 వ ఏట 1994 ఏప్రిల్ 9వ తేదీన హైదరాబాద్‌లో కన్నుమూశారు.

**-రామ కిష్టయ్య సంగన భట్ల**
**9440595494**

# అలనాటి మేటి గాయకులు ఏ. ఎం.రాజా

**ఏప్రిల్ 9... ఏ.యం.రాజా వర్ధంతి**

ఏ.ఎం.రాజా పేరు ఈ తరానికి అంతగా తెలియక పోవచ్చు. ఒకనాడు దక్షిణ భారత సినీ నేపథ్య గాయకుడుగా, అలనాటి కథానాయకులకు అందరి కి తన మధురమైన గొంతును అందిం చారు. కేవలం పాటలతో సినిమాల విజయవం తానికి చేయూత అందించారు. హిందీలో మొట్ట మొదట ప్లేబాక్ పాడిన దక్షిణ దేశ గాయకుడైన ఘనత ఎ.ఎం. రాజాదే. బహుత్ దిన్ హుయె (1952)లో పాడారు. తమిళ, తెలుగు సినిమా రంగాలలో విశిష్టమైన నేపథ్య గాయకులు, సంగీత దర్శకులు, నటుడు, ఏ.యం.రాజా 1950వ దశకంలో తమి ళ, తెలుగు సినిమా రంగాలలో విశిష్టమైన నేపథ్య గాయకులు, సంగీత దర్శకులు, నటులు. రాజా కంఠ స్వరం ప్రత్యేకమైనది. ఎక్కడ వినబడినా గుర్తించడం కష్టం కాదు. కాని అనుకరించడం మాత్రం సులభం కాదు. రాజా గళంలో ఒక వినూత్నమయిన సౌకు మార్యం, మార్దవం, మాధుర్యం ఉండేది. ఆ ప్రత్యే కత వల్లనే సినిమారంగంలో రాజా మెల్లమెల్ల గా పైకెదిగారు. ఆయన సంగీత దర్శకత్వంలో ప్రాధాన్యత మెలడీకే ఇచ్చే వారు. రాసిలో తక్కువైనా వాసిలో ఏమాత్రమూ తక్కువ కానివి రాజా పాటలు. ఏ. ఎం. రాజాగా సుప్రసిద్ధులైన ఏమల మన్మథ రాజు రాజా 1929 సంవత్సరం జూలై 1వ తేదీన చిత్తూరు జిల్లాలోని రామచంద్ర పురంలో మన్మథ రాజు - లక్ష్మమ్మ దంపతులకు పుట్టారు. పచ్చయప్ప కళాశాల నుండి 1951లో బీ. ఏ. పరీక్షలో ఉత్తీర్ణులయ్యారు. కళాశాలలో చదివేటప్పుడే ఎన్నో పాటల పోటీలలో పాల్గొని బహుమతులను పొం దారు. మాస్టర్ నటరాజన్ వద్ద సంగీతా భ్యాసం పొందారు. రాజా స్వంతగా రాసి స్వరపరచిన రెండు పాటలను హెచ్.ఎం.వీ రికార్డు చేశారు. ఈ పాటలు ఆకాశవాణి 1951లో తరచూ ప్రసారం చేసేది. ఆయన పాడిన మొదటి రికార్డు 'ఎంత దూర మీ పయనం'. ఈ పాటలను విన్న జెమినీ స్టూడియో అధినేత వాసన్ తాను తమిళంలో నిర్మి స్తున్న సంసారం చిత్రంలో రాజాను పాడమన్నారు. తమిళంలో సుసర్ల దక్షిణామూర్తి దర్శకత్వంలో సంసారం, సంసారం అనే పాట (తెలుగులో దీనిని ఘంటసాల పాడారు) రాజా పాడిన మొట్టమొదటి సినిమా పాట. తెలుగు లో ఆయన పాడిన మొదటి పాటలు 'ఆకలి' 'ఆదర్శం', 'సంక్రాంతి' (1952) చిత్రాలలోనివి. కానీ గాయకుడిగా గుర్తింపు



పొందింది పక్కింటి అమ్మాయి (1953) సినిమాలో పాడిన పాటలతో. రాజా సరదాగా నటించి, పాడిన హాస్యరస చిత్రం పక్కింటి అమ్మాయి. చిత్రంలోని గీతాలు హాయి గొలిపే లలిత గాన మాధు ర్యానికి సంకేతాలుగా నిలిచా యి. అమర సందేశం గీతాలు కూడా రాజా శక్తిని నిరూపించాయి. శోభ, పెళ్ళి కానుక చిత్రాలకు, మరికొన్ని తమిళ చిత్రాలకు ఏ.యం.రాజా సంగీత దర్శకత్వం వహించారు. అన్ని భాషలలో పాడుతున్నా, తెలుగు తమిళ సినిమాలలోనే రాజా ఎక్కువగా పాడేవారు. ఆ సమయంలోనే ఎం. జీ. రామ చంద్రన్ నటించిన 'జెనోవా' చిత్ర నిర్మాణ సమయంలో పీ. జీ. కృష్ణవేణిని (జిక్కీ గా మనకు చిరపరిచితం ఆమె గాత్రం) చూడడం తటస్థించింది. ఇద్దరూ కలిసి సినిమాలలో యుగళ గీతాలు పాడేవారు. అలా ఆ పరిచయం ప్రేమగా మారింది. ఆ ప్రేమ అలా పెరిగి పాటలలోనే కాకుండా జీవితంలో కూడా భాగస్వాము లయ్యారు. రాజా సంగీత జీవితపు ఆరంభ దశలో అతనికి ఎక్కువ ఖ్యాతిని తెచ్చినవి మూడు చిత్రాలు ప్రేమలేఖలు (1953), అమర సందేశం, విప్ర నారాయణ (1954). విప్రనారాయణ లోని చూడుమదే చెలియా' లాంటి, పాటలు ఇప్పటికీ ఏమాత్రం వన్నె తగ్గనివే. సుశీలతో పాడిన మిస్సమ్మ (1955) చిత్రంలోని బృందావనమది అందరిది గోవిందుడు అందరి వాడేలే ఒక మరపు రాని పాట. సంగీత ప్రధాన మైన 'అమర సందేశం'లో ముఖ్యంగా చెప్పుకో వలసినవి ఆయన పాడిన రెండు సోలోలు: మధు రం మధురం మనోహరం, బంగారు పాప(1954)భాగ్యరేఖ(1957).

**-రామ కిష్టయ్య సంగన భట్ల**
**9440595494**

# తెలంగాణ ధీరుడు ఆలె నరేంద్ర

**ఏప్రిల్ 9...ఆలె నరేంద్ర వర్ధంతి**

తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు దశాబ్దాలుగా సాగిన ఉద్యమంలో, ఎన్నో గొంతులు ఆవిరై పోయాయి. కొన్ని మాత్రం ప్రజల గుండెల్లో నిలిచి పోయాయి. అలాంటి మహాను భావుల్లో ప్రముఖ నాయకుడు ఆలె నరేంద్ర ఒకరు. రాజకీయాలు ఆయనకు ఒక అధికార మార్గంగా కాకుండా, ఉద్యమ సాధనగా ఉండేవి. తెలంగాణ సాధనకు తన జీవితాన్ని అంకిత మిచ్చిన ఆయన, నిజంగా "తెలంగాణ యోధుడు" అనే బిరుదుకు అర్హులు. ఆలె నరేంద్ర 1946 ఆగస్టు 21న జన్మించారు. నాంపల్లి పరిసరాల్లో పుట్టి పెరిగిన ఆయన విద్యాభ్యాసం పూర్తి చేసి, చిన్ననాటి నుండే దేశ రాజకీయాలపై ఆసక్తితో ఎదిగారు. విద్యార్థి దశ నుండే ఆయన్ని ఆకర్షించిన భావజాలం ప్రజల కోసం పనిచేయా లనే తపన. ఆయనను అభిమానులు ముద్దుగా 'టైగర్' నరేంద్ర అని పిలుచుకునేవారు. స్వాభిమా నాన్ని కలిగించే నేతగా ఎదగాలన్న కల ఆయనను రాజకీయాల్లోకి నడిపించింది. పద్మశాలి కుటుంబంలోపుష్పవతి, రామలింగం దంపతులకు జన్మించారు. తమ్ముడు ఆలె శ్యామ్ కూడా రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్)లో ప్రచారక్‌గా ఉన్నారు. ఆలె నరేంద్ర భారతీయ జనతా పార్టీ (బీజేపీ) ద్వారా రాజకీయాల్లోకి ప్రవేశించారు. ఆయన 1983, 1988, 1992లో హిమాయత్ నగర్ నియోజకవర్గం నుండి మూడుసార్లు ఆంధ్రప్రదేశ్ శాసనసభకు ఎన్నికయ్యారు. ప్రజల మనిషిగా ఆయనకు మంచి గుర్తింపు ఉండేది. 1999 మరియు 2004లో మెదక్ లోక్‌సభ నియోజకవర్గం నుండి రెండుసార్లు పార్లమెంటు సభ్యునిగా ఎన్నికయ్యారు. హైదరాబాద్ నగరం స్థూలంగా మజ్లిస్ పార్టీ ఆధిపత్యంలో ఉండగా, బీజేపీ అభ్యర్థిగా ఆయన విజయం సాధించడం




ఒక చారిత్రక ఘట్టంగా మారింది. ఆయన నియోజక వర్గంలో ప్రజలతో ప్రత్యక్ష సంబంధం పెట్టుకొని సమస్యల పరిష్కారానికి కృషి చేశారు. బీజేపీ కేంద్రం గా పనిచేసినా, ఆలె నరేంద్ర ఎప్పుడూ తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు కోసం కృషి చేశారు. అయితే పార్టీ ఆ దిశగా స్పష్టమైన ప్రకటన ఇవ్వక పోవడం ఆయనలో అసంతృప్తి కలిగించింది. రాజకీయ లబ్ధి కన్నా ప్రజా ప్రయోజనాలే ముఖ్యమని నమ్మిన ఆయన, 2004లో బీజేపీకి రాజీనామా చేసి "తెలం గాణ సాధన సమితి" అనే కొత్త రాజకీయ పార్టీని స్థాపిం చారు. ఇది ఆ సమయంలో పెద్ద సంచలన మే. ఆయన నిర్ణయం చాలామందికి స్ఫూర్తిదాయ కంగా మారింది. రాజకీయ భవిష్యత్తుపై శ్రద్ధ చూప కుండా, తాను నమ్మిన ఉద్యమం కోసం రాజకీ యంగా మలుపు తిరగడం అన్నదే ఆయన ధైర్యాన్ని, అంకితాన్ని సూచిస్తుంది. ఆలె నరేంద్ర రాజకీయ వ్యవహార శైలి స్పష్టత, నిజాయితీ, ప్రజల పట్ల ఉన్న ప్రామాణికతకు పరిమితమై ఉండేది.

## అసమాన ప్రతిభాశాలి

# రాహుల్ సాంకృత్యాయన్

**ఏప్రిల్ 9 రాహుల్ సాంకృత్యాయన్ జన్మదినం**

రాహుల్ సాంకృత్యాయన్ (1893 ఏప్రిల్ 9 1963 ఏప్రిల్ 14) అసమాన ప్రతిభాశాలి, ఆయన మేధస్సును కొలవడానికి ఏ కొలబద్ద సరి పోదంటే అతిశయోక్తి కాదేమో. కాలాలకు అతీతంగా యావత్ ప్రపంచ చరిత్రలోనే స్వయం కృషితో మహా పండితుడైన వ్యక్తి మరొకరు లేరని మేధావులు భావించడాన్ని బట్టి ఆయన ప్రతిభ తేట తెల్లం అవుతున్నది. ముప్పైకి పైగా భాషలు, వాటి యాసలు నేర్చుకుని అధికారికంగా చదువుకోక పోయినా విశ్వ విద్యాలయాల్లో బోధించే స్థాయికి ఎదగడాన్ని బట్టి ఆయన గొప్పతనం స్పష్టం అవుతున్నది. రాహుల్ సాంకృత్యాయన్ నిరంతర లోక సంచారిగా పేరొంది, 45 సంవత్సరాల పాటు యాత్రలలోనే గడిపారు. లోతైన తాత్త్విక చింతన కలిగిన సాంకృత్యాయన్ బ్రాహ్మణ కుటుంబంలో జన్మించి బౌద్ధ భిక్షువుగా మారి అనంతరం మార్క్సిస్ట్ సోషలిస్టుగా పరివర్తన చెందారు. సాంకృత్యాయన్ భారత జాతీయోద్యమంలో కూడా కృషి చేశారు. జాతీయోద్యమానికి అనుకూలంగా, బ్రిటీష్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా రచనలు, ప్రసంగాలు చేసినందుకు 3సంవత్సరాల కారాగార శిక్షను అనుభవించారు. 1940వ దశకం ప్రారంభంలో ఆయన పూర్తిగా భౌతికవాద భావాలను స్వీకరించి, కమ్యూనిస్ట్ పార్టీలో సభ్యునిగా చేరి, జీవితాంతం కమ్యూనిస్ట్‌గా ఉన్నారు. అఖిల భారత కిసాన్ సభ అధ్యక్షునిగా




ఆయన అనేక రైతు పోరాటాలకు నాయకత్వం వహించారు. పురాతన బౌద్ధ గ్రంథాలను వెలికితీసి, వాటిని అనువాదం చేసి, ప్రపంచానికి తెలియపరచటంలో రాహుల్ అపారమైన కృషిని బౌద్ధులు ఎంతో విలువైనదిగా గుర్తించారు. యునైటెడ్ ప్రావిన్సెస్ (యూపీ) రాష్ట్రంలోని అజామ్‌గఢ్ జిల్లాలో 1893 ఏప్రిల్ 9లో సనాతన ధర్మాన్ని పాటించే బ్రాహ్మణ కుటుంబంలో కేదార్‌నాథ్ పాండే జన్మించారు. బౌద్ధాన్ని స్వీకరించాక, తన పేరును రాహుల్ సాంకృత్యాయన్‌గా మార్చు కున్నారు. ప్రాథమిక విద్య ఉర్దూ మాధ్యమంలో చదివారు. తొమ్మిదేళ్లప్పుడే ప్రపంచం ఏమిటో చూడాలని ఇంట్లోంచి పారిపోయాడు సాంకృత్యాయన్. 8వ తరగతి తోనే అతని చదువు ఆగిపోయింది. కాశీ విద్యాపీఠ్‌లో సంస్కృతం నేర్చుకున్నాడు. ఆర్యసమాజంలో చేరి హిందూమత వ్యాప్తికి కొన్నాళ్లు కృషి చేశాడు. ఆయన నిత్యసంచారిగా వేలాది కిలోమీటర్లు కాలినడకన చుట్టివచ్చారు. మూడు బౌద్ధ వేదాలనూ జీర్ణించుకుని త్రిపిటకాచార్య అయ్యారు. టిబెట్, శ్రీలంక, ఇరాన్, చైనా, అప్పటి సోవియట్ రష్యా... ఎక్కడ తిరిగితే అక్కడి భాష నేర్చుకున్నారు. అరబిక్, భోజ్‌పురి, ఫ్రెంచ్, హిందీ, కన్నడం, మైథిలి, నేపాలీ, పాళీ, పర్షియన్, రష్యన్, రాజస్థానీ, సింహళీస్, తమిళం, ఉర్దూ లాంటి భాషలు అవలీలగా ఆయన నేర్చుకుని పట్టు సాధించారు. పదమూడో శతాబ్దంలో నలంద, విక్రమశిల విశ్వవిద్యాలయాలను భక్తియార్ ఖిల్జీ ధ్వంసం చేసినప్పుడు బౌద్ధ భిక్షువులు పవిత్రమైన గ్రంథాలతో పారి పోయారనీ, ఆ విలువైన సంస్కృత పుస్తకాల్ని టిబెట్‌లోని ఆరామాల్లో భద్రపరిచి వుంచారనీ ప్రచారంలో ఉంది. అయితే, ఆరు వందల ఏళ్లుగా వాటిల్లో ఏముందో చూసినవారు లేరు. సాంకృత్యాయన్ వాటికోసం అన్వేషిస్తూ, దారి కూడా సరిగాలేని కొండల్లో నడుస్తూ, కాశ్మీర్, లడఖ్, కార్గిల్ మీదుగా టిబెట్ వెళ్లారు. అక్కడ పుస్తకాలైతే లభించాయిగానీ అవి సంస్కృతంలో లేవు. అన్నీ భోటి భాషలో ఉన్నాయి. రాహుల్ కంచర గాడిదల మీద వాటిని తరలించు కొచ్చారు. ఆ గ్రంథాలన్నీ పాట్నా మ్యూజియంలో ఉన్నాయిప్పుడు. మరో మూడుసార్లు టిబెట్ వెళ్లి, టిబెటన్ నేర్చుకుని, దాని వ్యాకరణ పుస్తకాలు రాశారు. టిబెటన్-హిందీ నిఘంటువు కూర్చారు. నాటి సోవియట్ యూనియన్‌లోని అనేక రిపబ్లిక్కులలో ఆయన విస్తృతంగా పర్యటించి, సంస్కృతం, పాళీ భాషలో లిఖించబడిన అనేక శాసనాలను, రాతి ఫలకాలనూ కనుగొన్నారు. భారతదేశంలోనూ, నేపాల్, హిమాలయ సానువులలోనూ, టిబెట్ లోనే కాకుండా ఆయన మంగోలియా, ఆఫ్ఘనిస్తాన్ ఆదిగా అనేక దేశాలలో విస్తృతంగా పర్యటించాడు. తన యాత్రలో భాగంగా అరుదైన "కాన్జుర్, టాన్జుర్, గ్రంథాలను కొన్నాడు 130 వర్ణ చిత్రాలు 1600 కు పైగా వ్రాత ప్రతులు సేకరించారు. యాత్రికుడు యుఁవాన్ త్స్యాంగ్ తర్వాత ఇంత భారీగా సేకరించిన వారెవరు లేరని చరిత్ర కారుల అంచనా. 70 సంవత్సరాల వయస్సులో మరణించే సమయానికి, ఆయన దాదాపు 140 పుస్తకాలు రాశారు. జీవితంలో మొత్తం జ్ఞాపకశక్తిని కోల్పోయారు. వందలాది పుస్తకాలు కూడా కంఠోపాఠంగా కలిగిన మహా జ్ఞాని, విజ్ఞాన ఖని చివరి రోజుల్లో తన పేరేమిటో తనే చెప్పుకోలేని మతిమరుపు లోకి జారి పోయారు. 1963 ఏప్రిల్ 14లో శ్రీలంకలో ఆచార్యుడుగా పనిచేస్తూ, ఆయన అంతిమ శ్వాస విడిచారు. ఆయన స్మృతి చిహ్నం డార్జిలింగ్ నగరంలో బౌద్ధమత పద్ధతిలో నిర్మించబడింది. 1958లో సాహిత్య అకాడమీ పురస్కారం, 1963లో పద్మభూషణ్ లభించాయి.

**-రామ కిష్టయ్య సంగన భట్ల**
**9440595494**

# అలుపెరుగనిపోరాట యోధుడు నర్రా రాఘవరెడ్డి

**ఏప్రిల్ 9...నర్రా రాఘవ రెడ్డి వర్ధంతి**

ఆయన కష్ట జీవుల రాజ్య స్థాపనకు అహర్నిశలు పోరాడిన ఒక రాజీలేని పోరాట యోధుడు. అలుపెరుగని కమ్యూనిస్టు ధీరుడు. కమ్యూనిస్టు ప్రమాణాలను ప్రాణంగా భావించిన ఆదర్శమూర్తి. ప్రజా ఉద్యమాలే ఊపిరిగా జీవించిన ప్రజల మనిషి. అణగారిన వర్గాల పక్షపాతిగా, కష్ట జీవుల రాజ్య స్థాపనకు అహర్నిశలు పోరాడిన నేత. ఆరు సార్లు చట్టసభకు ఎన్నికైన మచ్చలేని ప్రజాప్రతినిధి. కమ్యూనిస్టుగా రాష్ట్ర రాజకీయాల్లో చెరగని ముద్ర వేసుకున్న ఆ ఆదర్శ నేతనే నర్రా రాఘవరెడ్డి. నర్రా రాఘవ రెడ్డి ప్రజా జీవితం అత్యంత పారదర్శకం. ఆయన అతి సాధారణ జీవితం రాజకీయ నేతలకు ఆదర్శం. నర్రా రాఘవరెడ్డి ఆదర్శ కమ్యూ నిస్టు, కడు బీదరికంలో పుట్టి, అంతంత మాత్రం చదువుతో జీవ నం కోసం వలసవెళ్లి మిల్లు కార్మికునిగా జీవితం ఆరంభించిన రాఘవరెడ్డి, కమ్యూనిస్టు పార్టీ సభ్యునిగా, కార్యకర్తగా, నేతగా ఎదిగారు. నిరంతరం ప్రజల మధ్య మసలుతూ, వారి సమస్యలను ఆకళింపు చేసుకొని, ఆ అధికా రులు పాలకుల వద్దకు నిర్భయంగా తీసుకుని, వాటి పరిష్కారానికి కృషి చేస్తుండే చిత్తశుద్ధి కలిగిన రాజకీయ నాయకుడు. సిపిఎం శాసనసభా పక్ష నేతగా పనిచేసిన నర్రా రాఘవరెడ్డి నాల్గవ తరగతి వరకు మాత్రమే విద్యా భ్యాసం చేసినా, బాల్యం నుండే విప్లవ భావజాలాన్ని ఒంటబట్టించు కున్నారు. 1945 ప్రాంతంలో మజ్దూర్ యూనియన్ కమ్యూ నిస్టులో చేరిన నర్రా ఇల్లు విడిచి ముంబయికి వెళ్లి అక్కడ కూలీగా పనిచేస్తు కార్మిక హక్కుల కోసం పోరాడి కార్మిక నేతగా గుర్తింపు సాధించారు. తల్లి మరణంతో తిరిగి ఏనిమిదేళ్లకు స్వగ్రామానికి చేరుకున్న నర్రా 1950లో సిపిఐ పార్టీ సభ్యుడిగా చేరారు. కళాకారుడిగా, జానపద సంభాషణలు, చతురోక్తులు, సామెతలు, పిట్టకథలతో అనర్గళంగా మాట్లాడే నర్రా మాటలకు గ్రామీణులు ఆకర్షితులై ఆయనను అనుసరించారు. 1950లో సిపిఐ జిల్లా కార్యాలయ కార్యదర్శిగా పనిచేసిన నర్రా 1959లో వచ్చిన పంచాయతీ ఎన్నికల్లో చిట్యాల మండలం శివనేనిగూడెం గ్రామ సర్పంచ్‌గా ఎన్నికయ్యారు. 1964 ఎన్నికల్లో తిరిగి సర్పంచ్‌గా గెలిచిన నర్రా మరోసారి జడ్పీలో ఫైనాన్స్ కమిటీ సభ్యుడిగా పనిచేశారు. 1967లో జరిగిన ఎన్నికల్లో తొలిసారిగా నకిరేకల్ శాసన సభ నుండి సిపిఎం అభ్యర్థిగా పోటీ చేసిన నర్రా రాఘవరెడ్డి కాంగ్రెస్ అభ్యర్థి ఎం.కమలమ్మపై గెలిచి తొలిసారి శాసన సభలో అడుగుపెట్టారు. 1972లో జరిగిన ఎన్నికల్లో నకిరేకల్ స్థానం నుండి పోటీచేసిన నర్రా కాంగ్రెస్ అభ్యర్థి ఎం.కమలమ్మ చేతిలో ఓటమి పాలయి, 1978, 1983, 1985, 1989, 1994 ఎన్నికల్లో వరుసగా ఐదు సార్లు నకిరేకల్ ఎమ్మెల్యేగా



విజయం సాధించారు. నర్రా రాఘవరెడ్డి 1924 సంవత్స రంలో చిట్యాల మండలంలోని వట్టిమర్తి గ్రామానికి చెందిన నర్రా కమలమ్మ - రాంరెడ్డిలకు దంపతు లకు జన్మించారు. చిరు ప్రాయం లోనే తల్లి కమలమ్మ మరణించడం, తండ్రి పెంపకానికి దూరమై, పెద నాయన నర్రా వెంకటరామిరెడ్డి వద్ద పెరగడం, వెంకట రామిరెడ్డి చనిపోయాక మళ్లీ కన్న తండ్రి రాంరెడ్డి దగ్గరే ఉండాల్సి రావడం, పరిస్థితుల ప్రభావం వల్ల బతుకు దెరువునెతుకుంటూ ఊరొదిలి బొంబాయికి వలస వెళ్లారు. బొంబాయిలో అనేక ఇబ్బందులు ఎదుర్కొని, బట్టల మిల్లులో కార్మికుడుగా చేరారు. కార్మికులకు కనీస హక్కులేని కాలమది. కంపెనీ యాజమాన్యం కార్మికుల కష్టాలు ఆలకించని పరిస్థితులుండేవి. కార్మికుల బాధలు తీర్చడానికి కమ్యూనిస్టు పార్టీకి అనుబంధంగా 'లాల్‌బావుటా' బలమైన కార్మిక సంఘంగా పనిచేసేది. అందులో సభ్యుడుగా చేరిన నర్రా చురుకైన పాత్ర పోషించారు. కంపెనీలు మూతపడడం... 8 ఏళ్ల తర్వాత నర్రా తిరిగి సొంత ఊరొచ్చారు. బొంబాయిలో లాల్‌బావుటాలో పనిచేస్తున్న రోజుల్లోనే కమ్యూనిస్టు సిద్ధాంత పరిజ్ఞానాన్ని జీర్ణించుకున్న నర్రా జిల్లాకు వచ్చాక కమ్యూనిస్టు ఉద్యమం వైపు ఆకర్షితులయ్యారు. 1949లో వట్టిమర్తి గ్రామంలో యువజన సంఘం స్థాపించి అధ్యక్షులుగా పనిచేశారు. కమ్యూనిస్టు పార్టీ కొరియర్‌గా పనిచేశారు. 1950లో కమ్యూనిస్టు పార్టీ సభ్యత్వం పొంది గ్రామ శాఖ కార్యదర్శిగా పనిచేశారు. ఆ తర్వాత తాలూకా కమిటీ సభ్యునిగా ఎన్నికై ప్రజల, కార్యకర్తలతో సత్సంబంధాలు ఏర్పరుచుకున్నారు. జిల్లాకు వచ్చాక గ్రామాల్లో క్షేత్ర స్థాయి కార్యకర్తగా పనిచేశారు. క్రమశిక్షణ, పట్టుదల, కార్యదక్షత కలిగిన నర్రా సిపిఎంలో అంచెలంచెలుగా ఎదుగుతూ ప్రజా ఉద్యమాలకు నాయకత్వం వహించారు. సర్పంచ్ మొదలుకుని శాసన సభసభ్యుని వరకు అనేక పర్యాయాలు గెలుపొంది ప్రజల వాణిని చట్ట సభల్లో వినిపించారు. ప్రజా ఉద్యమ నిర్మాతగా, ప్రజా ప్రతినిధిగా, పాలక వర్గాలకు జంకు పుట్టించారు. శాసనాల రూపకల్పన, వాటి అమలులో జరుగుతోన్న తప్పిదాలను ఎత్తిచూపుతూ ప్రభుత్వ ప్రతినిధులు, అధికారు లకు దిశా దశ నిర్దేశించిన సందర్భాలనేకం ఉన్నాయి. నర్రా రాఘవరెడ్డి యాభై ఏళ్ల ప్రజా జీవితంలో ప్రజలకు బహుముఖ సేవల్ని అందించారు. 1950 నుంచి సిపిఐ పార్టీ సభ్యునిగా కార్యకర్తగా, కళాకారుడుగా సుపరిచితుడే. అంతరంగిక సమస్యలతో పాటు సైద్ధాంతిక విభేదాలతో కమ్యూనిస్టు పార్టీ చీలిన తర్వాత సిపిఎం విధానాలను ముందుకు తీసుకు పోవాలని నర్రా పార్టీలో క్రియా శీలకంగా పనిచేశారు. మళ్లీ 1968లో మొదలైన ఉగ్రవాద చీలికను సైతం ఎదుర్కోవడంలో నర్రా ఎంతో కృషి చేశారు. ఉగ్రవాదం వైపు వెళ్లిన కార్యకర్తల్ని మళ్లీ పార్టీలోకి చేర్చుకునేందుకు ప్రయత్నించారు. ఈ ప్రభావంతోనే 1972లో పార్టీ ఓటమి పాలైనా నిరాశకు గురికాలేదు. 1973లో బీబీనగర్-నడికుడి రైలు మార్గం విస్తరణకు కృషి చేశారు. ఎమర్జెన్సీ తర్వాత ఎమ్మెల్యేగా 1977లో గెలుపొందిన నర్రా శాసన సభలో ప్రజల, పార్టీ వాణిని వినిపించారు. సిపిఎం శాసన సభా పక్ష నేతగా, ఉప నేతగా పలు పర్యాయాలు పనిచేశారు. టిడిపి, కాంగ్రెస్ ప్రభుత్వాల పనితీరుపై అనేక విమర్శనాస్త్రాలు సంధించారు. రాష్ట్ర అభివృద్ధికి చేపట్టాల్సిన ప్రాజెక్టుల, పథకాల రూపకల్పనలో ప్రభుత్వానికి నర్రా పలు సలహాలు, సూచనలు చేసి ప్రజా సంక్షేమానికి పాటుబడ్డారు. పార్టీ నిర్మాణంలో కృషి చేస్తునే శ్రీశైలం ఎడమగట్టు కాల్వ సాధన కోసం అనేక పోరాటాలు చేశారు. ప్రజా ప్రతినిధిగా పార్టీ నాయకునిగా పనిచేయడంతో పాటు ప్రజా సంఘాల నిర్మాణానికి పాటు పట్టారు. గీత కార్మిక సంఘం రాష్ట్ర గౌరవాధ్యక్షులుగా నర్రా ఎన్నికై ఎక్సైజ్ విధానానికి, కాంట్రాక్టు పద్ధతికి వ్యతిరేకంగా ఉద్యమాలు చేసి గుర్తింపు తెచ్చారు. గ్రామ సేవకుల సంఘాన్ని జిల్లాలో ఏర్పాటు చేసి రాష్ట్ర ఉద్యమంగా తీర్చిదిద్దడంలో నర్రా పాత్ర ఎంతో ఉంది. చేనేత కార్మికులసమస్యలపై కూడా అనేక పోరాటాలు సాగాయి. వాటికి నర్రా నాయకత్వం వహించి సంఘాన్ని గుర్తింపులోకి తీసుకొ చ్చేందుకు కృషి చేశారు. పార్టీ జిల్లా, నకిరేకల్ కార్యాలయాల నిర్మాణా నికి కృషి చేశారు. గొల్లసుద్దుల - పిట్టల దొర ఇలా అనేక కళారూపాలు ప్రదర్శించి ప్రజల ఆదరణ పొందారు. సులభతరమైన సామెతలు-పొడుపు కథలు చెప్పి ప్రజల్ని అలరింప జేసేవారు. అనారోగ్యంతో బాధపడుతూ, చికిత్స పొందుతూ ఏప్రిల్ 9, 2015 న మృతి చెందారు.

**-రామ కిష్టయ్య సంగన భట్ల**
**9440595494**

# మార్క్ శంకర్‌కు ప్రస్తుతం ఆస్పత్రిలో చికిత్స కొనసాగుతోంది

## • మంత్రి నాదెండ్ల మనోహర్



**అమరావతి, ఏప్రిల్ 8 (నినాదం న్యూస్):** ఏపీ డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్ చిన్న కుమారుడు మార్క్ శంకర్ పవనోవిచ్ సింగపూర్‌లో చదువుతున్న స్కూల్లో జరిగిన అగ్నిప్రమాదంలో గాయపడిన సంగతి తెలిసిందే. ఈ ప్రమాదంపై ఏపీ మంత్రి నాదెండ్ల మనోహర్ స్పందించారు. అగ్నిప్రమాదంలో మార్క్ శంకర్‌ను కాపాడిన సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. ప్రస్తుతం మార్క్ శంకర్‌కు ఆరోగ్య నిలకగా ఉందని, ఆస్పత్రిలో చికిత్స కొనసాగుతోందని వెల్లడించారు. ప్రమాదంపై పవన్ కళ్యాణ్‌తో ప్రధాని మోదీ మాట్లాడారని తెలిపారు. అలాగే అవసరమైన సహాయం అందిస్తామని చెప్పారన్నారు. కాగా, సోమవారం జరిగిన ఈ ఘటనలో ఒకరు మృతి చెందగా, 15 మందికి గాయాలయ్యాయి. స్కూల్ సిబ్బంది సకాలంలో స్పందించడంతో పెద్ద ప్రమాదం తప్పినట్లు సమాచారం. ఇక ఈ ప్రమాదంలో మార్క్ శంకర్ చేతులు, కాళ్లకు గాయాలు కాగా, ఊపిరితిత్తుల్లోకి పొగ చేరడంతో శ్వాస సంబంధిత ఇబ్బందులు కూడా ఎదురయ్యాయి. ప్రస్తుతం మార్క్ శంకర్ సింగపూర్‌లోని ఓ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. అయితే, అల్లూరి జిల్లాలో అడవి తల్లి బాట కార్యక్రమంలో పాల్గొన్న పవన్ కళ్యాణ్.. ప్రమాదం గురించి తెలియగానే హుటాహుటిన సింగపూర్ బయలుదేరారు. ప్రమాదం గురించి తెలిపిన పవన్ కళ్యాణ్ అభిమానులు, జనసేన సానుభూతిపరులు మార్క్ శంకర్ త్వరగా కోలుకోవాలని సోషల్ మీడియా వేదికగా కోరుకుంటున్నారు.

# జగన్ హెలికాప్టర్ డ్యామేజ్



**అమరావతి, ఏప్రిల్ 8 (నినాదం న్యూస్):** మాజీ ముఖ్యమంత్రి జగన్ హెలికాప్టర్ డ్యామేజ్ అయింది. జగన్ ప్రత్యేక హెలికాప్టర్ లో రాప్తాడు నియోజకవర్గంలోని రామగిరి మండలం పాపిరెడ్డిపల్లికి చేరుకున్నారు. అక్కడ జగన్ చేరుకునే సమయానికి పెద్ద సంఖ్యలో పార్టీ కేడర్.. అభిమానులు తరలి వచ్చారు. తిరిగి అదే హెలికాప్టర్ లో జగన్ బెంగళూరు వెళ్లాల్సి ఉంది. అయితే, భారీగా అభిమానులు తరలి వచ్చారు. జగన్ పాపిరెడ్డిపల్లిలో హత్యకు గురైన కురుబ లింగమయ్య పరామర్శ పూర్తి చేసుకొని వచ్చే సమయానికి హెలికాప్టర్ డామేజ్ కావటంతో.. పైలెట్లు అందులో ప్రయాణానికి తిరస్కరించారు. సరైన భద్రత లేని కారణంగానే ఈ పరిస్థితి ఏర్పడిందని పార్టీ నేతలు ఆరోపిస్తున్నారు. హెలికాప్టర్ దగ్గర సరిపడా సెక్యూరిటీ లేదని వైసిపి ఆరోపించింది. వైసీపీ ట్విట్టర్ ఖాతాలో కొన్ని ఫోటోలను పోస్ట్ చేసింది. పైలెట్ల సూచనతో రోడ్డు మార్గంలో జగన్‌బెంగళూరుకు వెళ్లిపోయారు. పర్యటనల సమయంలో వైయస్. జగన్‌కు భద్రత ఇవ్వని ప్రభుత్వం సరిపడా బందోబస్తు ఏర్పాటు చేయని పోలీసులు అంటూ వైసీపీ ఆరోపణలు చేస్తోంది. ప్రభుత్వ పెద్దల ఉద్దేశ పూర్వక చర్యలు ఇప్పటికే వైయస్. జగన్‌కు తగిన భద్రత ఇవ్వాలంటూ కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది.

# క్యూఆర్ కోడ్ స్కాన్‌తో.. విద్యుత్‌బిల్లుల చెల్లింపులు







**నెల్లూరు, ఏప్రిల్ 8 (నినాదం న్యూస్):** క్యూఆర్ కోడ్‌తో విద్యుత్ బిల్లులు చెల్లింపులను ఏపీ విద్యుత్ శాఖ ప్రయోగాత్మకంగా ప్రవేశపెట్టింది. ప్రస్తుతం ఫోన్ పే, గూగుల్ పే, ఇతర ఆన్ లైన్ సర్వీసుల ద్వారా బిల్లుల చెల్లింపులు జరుగున్నాయి. ఈ క్రమంలో విద్యుత్ వినియోగదారులకు తరచూ ఇబ్బందులు ఎదురు కావడంతోపాటు పలు రకాల సమస్యలను ఎదుర్కొంటున్నారు. వీటన్నిటికి చెక్ పెట్టేలా విద్యుత్ శాఖ %ు=% కోడ్ విధానాన్ని అమల్లోకి తెస్తోంది. దీనిని మొదటిసారిగా నెల్లూరు పట్టణంలో ప్రయోగాత్మకంగా ప్రవేశపెట్టనున్నారు. దీనికి సంబంధించిన వివరాలను జిల్లా సూపరింటెండింగ్ ఇంజనీర్ వి.విజయన్ నెల్లూరు విద్యుత్ భవన్‌లో మంగళవారం విలేకరులకు వెల్లడించారు. విద్యుత్ బిల్లుల చెల్లింపులను సరళతరం చేయాలనే ఉద్దేశంతో క్యూఆర్ కోడ్‌ను నెల్లూరు టౌన్‌లో అందుబాటులోకి తెచ్చామని చెప్పారు. త్వరలో జిల్లా అంత అంతటా అందుబాటులోకి వస్తుందని తెలిపారు. డిజిటల్ చెల్లింపుల్లో జాప్యం జరుగుతున్న తరుణంలో ఏపీఎస్పీడీసీయల్ ఈ ఇక్కట్లను చెక్ పెట్టేందుకు క్యూఆర్ కోడ్‌ను అందుబాటులోకి తీసుకొచ్చిందని తెలిపారు. మీకు ఇచ్చే బిల్లులో పొందుపరిచిన క్యూఆర్ కోడ్‌ను ఫోన్ పే, గూగుల్ పే ద్వారా స్కాన్ చేసి నగదును చెల్లించే అవకాశం కల్పించామని తెలిపారు. బకాయిలు లేని వారికే ఈ తరహా బిల్లు ప్రస్తుతానికి జారీ అవుతుందని వెల్లడించారు.

**విద్యుత్ అధికారులకు కీలక ఆదేశాలు**

పెండింగ్ వ్యవసాయ సర్వీసులను వెంటనే మంజూరు చేయాలని అధికారులను జిల్లా సూపరింటెండింగ్ ఇంజనీర్ వి.విజయన్ ఆదేశించారు. ప్రస్తుతం పూర్తిస్థాయిలో పరికరాలు అందుబాటులో ఉన్నాయని వెంటనే పనులు ప్రారంభించాలని ఆదేశాలు ఇచ్చారు. వేసవిని దృష్టిలో పెట్టుకుని విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడకుండా చర్యలు తీసుకోవాలన్నారు. మరమ్మతులకు గురైన ట్రాన్స్ఫార్మర్లను వెంటనే మార్పు చేసి అందించాలన్నారు, అధికలోడ్ ఉన్న ప్రాంతాల్లో ట్రాన్స్ఫార్మర్ లోడ్ పెంచాలని అధికారులకు సూచించారు. విద్యుత్ వినియోగదారుల ఫోన్లకు వెంటనే స్పందించాలని, 24 గంటలు అలెర్ట్‌గా ఉండాలని సిబ్బందిని అలర్ట్ చేశారు. విద్యుత్ సమస్యలపై వినియోగదారుల నుంచి ఎప్పుడు ఫిర్యాదులు వచ్చిన వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు.

**50% రాయితీతో అదనపు లోడు క్రమబద్ధీకరణ..**

పరిమితికి మించి విద్యుత్ లోడ్ వాడకంతో తరచూ గృహ వినియోగదారులు ఓల్టేజ్ సమస్యలతో సతమతమవుతున్నారు. తక్కువలోడుతో కనెక్షన్ తీసుకొని అధిక సంఖ్యలో విద్యుత్ ఉపకరణాల వినియోగం వల్ల లోడ్ పెరిగి అనేక సమస్యలు ఉత్పన్నమవుతున్నాయి. దీనిని దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం క్రమబద్ధీకరణకు గతంలో చెల్లిస్తున్న ధరలో సగం రాయితీ కల్పిస్తూ నిర్ణయం తీసుకుంది. 50% రాయితీ క్రమబద్ధీకరణకు జూన్ 30 వరకు గడువుంది. రాయితీ ధరపై లోడ్ ను క్రమబద్ధీకరించుకునేందుకు మీ సేవ కేంద్రాలతో పాటు విద్యుత్ శాఖ వెబ్ సైట్ లో నేరుగా చెల్లించవచ్చు.

# వెట్టిచాకిరి ఘటనపై ఎస్టీ కమిషన్ చైర్మన్ ఆగ్రహం




**బాపట్ల, ఏప్రిల్ 8 (నినాదం న్యూస్):** రేపల్లె మండలం బొబ్బర్లంకకు చెందిన ఎస్టీ సామాజిక వర్గ దంపతుల వెట్టి చాకిరీ ఘటనపై జిల్లా అధికారులు సమగ్ర నివేదిక పంపాలని ఎస్టీ కమిషన్ చైర్మన్ డాక్టర్ డివిజి శంకరరావు ఆదేశించారు. తమను వెట్టిచాకిరి చేయిస్తున్నారంటూ నంబూరు పద్మ, అగ్ని దంపతులు ఇచ్చిన ఫిర్యాదు పై స్పందించిన బాపట్ల కలెక్టర్ ను చైర్మన్ అభినందించారు. వెట్టిచాకిరి చేయించడంతో పాటు, దంపతులను అమ్మకానికి పెట్టడంపై చైర్మన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కాలంలో కూడా వెట్టిచాకిరి చేయించేందుకు యత్నించడం దారుణమన్నారు. ఇటువంటి పరిణామాలు పునరావృతం కాకుండా తగిన చర్యలు తీసుకోవాలని చైర్మన్ డాక్టర్ డివిజి శంకరరావు పేర్కొన్నారు. ఈ ఘటనపై పూర్తి నివేదికను బాపట్ల జిల్లా అధికారులు వెంటనే కమిషన్ కు సమర్పించాలని ఆదేశించారు.

## అకీరా పుట్టినరోజున మార్క్ శంకర్‌కు..

# ప్రమాదం జరగడం దురదృష్టకరం

## • డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్

**అమరావతి, ఏప్రిల్ 8 (నినాదం న్యూస్):** తన చిన్న కొడుకు మార్క్ శంకర్ చదువుతున్న సమ్మర్ క్యాంప్ స్కూల్‌లో ప్రమాదం జరిగిందని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తెలిపారు. ప్రమాదం తీవ్రత ఇంతలా ఉంటుందని ఊహించలేకపోయానన్నారు పవన్ కల్యాణ్. మరికాసేపట్లో సింగపూర్‌కు బయలుదేరుతున్నట్లు తెలిపారు. ఈ ప్రమాదంలో మార్క్ శంకర్ చేతులు, కాళ్లకు గాయాలయ్యాయని, ఊపిరితిత్తుల్లోకి పొగ వెళ్లినట్టు తెలిసిందన్నారు పవన్. మంగళవారం సాయంత్రం జూబ్లీహిల్స్ నివాసంలో మీడియాతో మాట్లాడిన పవన్ కల్యాణ్, కొడుకు మార్క్ శంకర్ ఆరోగ్య పరిస్థితిని వివరించారు. ఈ ఘటనపై ప్రధాని మోదీ ఫోన్ చేసి ఆరా తీశారని పవన్ కల్యాణ్ తెలిపారు. సింగపూర్ హైకమిషనర్ కూడా సమాచారం అందించారన్నారు. ఈ ఘటనపై ఏపీ సీఎం చంద్రబాబు, తెలంగాణ



సీఎం రేవంత్ రెడ్డి సహా స్పందించిన వారందరికీ పవన్ కల్యాణ్ కృతజ్ఞతలు తెలిపారు. అరకు పర్యటనలో ఉండగా నాకు ఫోన్ వచ్చింది. సింగపూర్ హైకమిషనర్ సమాచారం అందించారు. మొదట చిన్నపాటి అగ్ని ప్రమాదం అనుకున్నా. కానీ, ప్రమాద తీవ్రత ఇంత ఉంటుందని ఊహించలేదన్నారు పవన్. అకీరా పుట్టినరోజున ప్రమాదం జరగడం దురదృష్టకరమన్నారు. పొగ పీల్చడం వల్ల ఇబ్బందులు రావడంతో.. బాబును వైద్యులు చికిత్స అందిస్తున్నారని తెలిపారు. మంది పిల్లలు సమ్మర్ క్యాంప్‌లో ఉండగా ఈ ప్రమాదం జరిగిందని పవన్ కల్యాణ్ తెలిపారు. ఓ చిన్నారి చనిపోయిందని, తన కుమారుడు మార్క్ శంకర్ తోసహా పలువురు పిల్లలకు గాయాలయ్యాయన్నారు. ఇదిలావుంటే, ఏప్రిల్ 8వ తేదీ (మంగళవారం)ఉదయం 9,45గం. ప్రాంతంలో రివర్ వ్యాలీ రోడ్ ఎడ్యుకేషన్ సెంటర్‌లో అగ్నిప్రమాదం సంభవించింది. ప్రమాద సమయంలో 80 మంది విద్యార్థులు ఉన్నారు. అరగంటపాటు శ్రమించిన ఫైర్ సిబ్బంది మంటలను అదుపులోకి తీసుకువచ్చారు. ఈ ప్రమాదంలో ఓ చిన్నారి మరణించగా.. 15 మంది పిల్లలు, నలుగురు సిబ్బంది గాయపడ్డారు. ఈ ఘటనపై అక్కడి అధికారులు దర్యాప్తు చేపట్టారు.

# జగన్ ఒక సైకోలా మాట్లాడుతున్నారు

## • మంత్రి అనగాని హాట్ కామెంట్స్

**రాప్తాడు, ఏప్రిల్ 8 (నినాదం న్యూస్):** జగన్ ఒక సైకోలా మాట్లాడుతున్నారని, పోలీసుల పట్ల అలాంటి వ్యాఖ్యలు చేయడం బాధాకరమని మంత్రి అనగాని సత్యప్రసాద్ అన్నారు. మాజీ సీఎం జగన్ రాప్తాడులో మీడియాతో మాట్లాడుతూ.. పోలీసులపై అభ్యంతరకరమైన వ్యాఖ్యలు చేశారు. దీనిపై సత్యప్రసాద్ మాట్లాడుతూ.. ప్రజలు 9 నెలల క్రితమే బట్టలూడదీశారని మాజీ ముఖ్యమంత్రి గుర్తుంచుకోవాలన్నారు. ఈ రోజు మళ్లీ పోలీసుల బట్టలూడదీస్తామని మాట్లాడటం బాధాకరంగా ఉందని అన్నారు. గత ఐదేళ్ల రాక్షస పాలనలో జగన్ ఒక సైకోలా వ్యవహరించారని, ఆఖరికి సోషల్ మీడియాలో పోస్ట్ లు పెట్టిన వారిపై కూడా కేసులు నమోదు చేశారని, అమరావతి రైతులకు సంకెళ్లు వేశారని తెలిపారు. అలాంటి పాలన జరగకూడదని చూస్తుంటే, ఈ సైకో జగన్ ఇలాంటి మాటలు మాట్లాడితే.. 11 కాదు పక్కన 1 కూడా పోతుందని అన్నారు. అనంతపూర్ లో జరిగిన చిన్న ఘటనను రాజకీయం చేయాలని చూస్తున్నారని, చంద్రబాబు పాలనలో రాజకీయ కక్ష్యలు ఉండవని తెలిపారు. గతంలో పేద ప్రజలను ఇబ్బందులు పెట్టిన వాళ్లపై మాత్రమే కేసులు పెడుతున్నారని, రాజకీయ కక్ష్యతో కాదని అన్నారు. అలాగే జగన్ ఇలాంటి మాటలు మానుకోవాలని హితవు పలికారు. జగన్ వ్యాఖ్యలపై




పోలీసు సంఘాలు స్పందించాలని, పోలీస్ సంఘాలకు తమ మద్దతు ఉంటుందని మంత్రి స్పష్టం చేశారు. ఇక రాష్ట్రంలో ఇలాంటి అరాచక సంఘటనలు జరకుండా ఉండటానికి ప్రయత్నిస్తామని అనగాని వెల్లడించారు. కాగా రాప్తాడులో జగన్ మాట్లాడుతూ.. చంద్రబాబు మెప్పుకోసం కొందరు పోలీసులు వాచ్‌మెన్లుగా పనిచేస్తున్నారని అన్నారు. అలాంటి పోలీసులకు చెబుతున్నా.. ఎల్లకాలం చంద్రబాబు పరిపాలన సాగదని, మీ యూనిఫాం తీయించి.. దోషులుగా మిమ్మల్ని నిలబెడతామని సంచలన వ్యాఖ్యలు చేశారు. అంతేగాక మీరు చేసిన ప్రతి పనినీ వడ్డీతో సహా లెక్కేసి మీతోనే కక్కిస్తామని జగన్ వ్యాఖ్యానించారు.

# ఇక్కడ భయపడే వారెవరు లేరు..

## • రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత ధ్వజం



**రాప్తాడు, ఏప్రిల్ 8 (నినాదం న్యూస్):** 'ఇక్కడ భయపడేవారు ఎవరూ లేరు.. చెల్లికి న్యాయం చేయలేదు వ్యక్తి.. ఈరోజు నా మండలానికి వచ్చి మాట్లాడతాడా.. అంటూ రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత ధ్వజమెత్తారు. విలేకరులతో మాట్లాడుతూ జగన్ వ్యాఖ్యలకు ఆమె కౌంటర్ ఇచ్చారు. నీకు నవ్వుకు ఏడుపుకు తెలియదు అన్నారు. జగన్ శవరాజకీయాలు చేస్తున్నాడని ఆలోచించారు. లింగమయ్య కుటుంబాన్ని పరామర్శించడానికి వచ్చాడా లేక ప్రచారానికి వచ్చాడా అని ప్రశ్నించారు. అభిమానుల చేత జేజేలు పలికించుకుంటూ.. జగన్ సీఎం అని అనిపించుకోవడానికి వచ్చాడా అని అడిగారు. జేజేలు పలుకుతూ సెల్ఫీలు తీసుకుంటూ పరామర్శకు వస్తారా అని ప్రశ్నించారు. గ్రామాల్లో చిచ్చు పెట్టే విధంగా జగన్ మాట్లాడుతున్నాడని ఆరోపించారు. ఒక మాజీ ముఖ్యమంత్రి, ప్రస్తుత ఎమ్మెల్యే నోటి నుంచి ఒక్క నిజమైన వచ్చిందా అని అడిగారు. ఇక్కడి మాజీ ఎమ్మెల్యేలు చెప్పిన అబద్ధపు మాటలు విని విషయం పూర్తిగా తెలుసుకోకుండా ఇక్కడికి వచ్చి పల్లెల్లో రెచ్చగొడుతున్నారని ఆరోపించారు. పులివెందులలో బాత్రూంలో చంపుతారు ఏమో గాని.. అనంతపురంలో అటువంటి హత్యలు జరగవన్నారు. అబద్ధాలు పేపర్ పై రాసుకొచ్చి జగన్ మాట్లాడి వెళ్లారని అన్నారు. లింగమయ్య మరణాన్ని ఫ్యాక్షన్ మర్డర్ గా చిత్రీకరించే ప్రయత్నం చేస్తున్నారని ఆమె ఆరోపించారు. పోలీసులను ఇష్టానుసారంగా మాట్లాడటం ఏంటి అని ప్రశ్నించారు. పోలీసులపై దుర్మార్గంగా మాట్లాడటం సరికాదు అని హితవు పలికారు. నన్ను, నా కుమారుడిని టార్గెట్ చేసి మాట్లాడుతున్నావు.. అంటూ మండిపడ్డారు. మేము కావాలంటే ఎంపీపీ స్థానాన్ని దక్కించుకునే వారమని తెలిపారు. జగన్ నాయన వచ్చినా నన్ను ఆపలేరు అన్నారు. కానీ అంత నీతిమాలిన రాజకీయాలు చేతలచుకోలేదని ఆమె తెలిపారు. నువ్వు బైబిల్ మీద ప్రమాణం చేస్తావా నేను భగవద్గీత మీద ప్రమాణం చేస్తానని జగన్కు సవాలు విసిరారు. ఎమ్మెల్యే తోపును ఉద్దేశించి చేతకాని దద్దమ్మ అని వ్యాఖ్యానించారు. జగన్ పోలీసులపై చేసిన వ్యాఖ్యలకు జిల్లా ఎస్పీ స్పందించాలన్నారు. మా నాయకులు, మా కార్యకర్తలు, మేము అనుకుని ఉంటే మీరు ఈ గడ్డ మీద అడుగు పెట్టేవారు కాదన్నారు. పదేపదే లేనివి ఉన్నట్టు సృష్టించి మాట్లాడటం సరికాదన్నారు. ఈరోజు జగన్ మాట్లాడిన దానిలో పచ్చి అబద్ధాలు ఉన్నాయన్నారు. జగన్ పచ్చి అబద్ధాలు మాట్లాడుతుంటే జనం నవ్వుకుంటున్నారని అన్నారు.

# పదో తరగతి పరీక్షా ఫలితాల కంటే ముందే ఇంటర్‌లో చేరొచ్చు

**అమరావతి, ఏప్రిల్ 8 (నినాదం న్యూస్):** 2025–26 విద్యా సంవత్సరం ఏప్రిల్ నుంచే ప్రారంభమవుతుండటంతో, ప్రభుత్వం ముందుగానే విద్యార్థుల చేర్పును ప్రారంభించింది. దీంతో 10వ తరగతి ఫలితాలు రాకముందే ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో తాత్కాలికంగా అడ్మిషన్లు ఇవ్వడం ప్రారంభమైంది. ఈ కార్యక్రమంలో భాగంగా, ఏప్రిల్ 1వ తేదీ నుంచి 23వ తేదీ వరకు ప్రత్యేకంగా బ్రిడ్జి కోర్సు నిర్వహిస్తున్నారు. ఇది ఇంటర్మీడియట్ సబ్జెక్టులపై పునాది కల్పించేలా రూపొందించబడిన ప్రాథమిక కోర్సు. ఇందులో చేరిన విద్యార్థులు, ఫలితాలు రాకముందే ఇంటర్ తరగతుల పరిచయం పొందుతారు. ఈ కోర్సు ద్వారా వారిలో కొత్త తరగతుల పట్ల ఆసక్తి కలిగించడమే లక్ష్యం.

**ఆన్‌లైన్ అడ్మిషన్లు..**

ఏప్రిల్ 24 నుంచి వేసవి సెలవులు ప్రారంభమవుతాయి. మే చివరలో పదో తరగతి ఫలితాలు విడుదలయ్యే అవకాశం ఉంది. ఆ ఫలితాల ఆధారంగా విద్యార్థులకు పూర్తి స్థాయి అడ్మిషన్ల ప్రక్రియ ప్రారంభమవుతుంది. ఈ అడ్మిషన్లు పూర్తిగా ఆన్లైన్ విధానంలో నిర్వహించనున్నారు. ఇప్పుడే తాత్కాలికంగా జూనియర్ కాలేజీలో చేరిన విద్యార్థులు, ఫలితాల తర్వాత అదే కాలేజీలో చదువును కొనసాగించవచ్చు. వారిని మరోసారి విడిగా



ప్రాసెస్ చేయాల్సిన అవసరం లేదు. ఈ విధానం వల్ల విద్యార్థుల సమయం వృథా కాకుండా, చదువు నిరవధికంగా కొనసాగుతుంది. ప్రభుత్వం తీసుకున్న ఈ చర్య విద్యార్థులకు ఎంతో ప్రయోజనకరంగా మారింది. చదువు మధ్యలో ఆగిపోకుండా, ముందుగానే కొత్త తరగతులకు అలవాటు కావడానికి ఇది గొప్ప అవకాశం. ఇందులో భాగంగా అనేక మంది విద్యార్థులు ఇప్పటికే జూనియర్ కాలేజీల్లో చేరుతూ, తమ ఇంటర్ విద్యాభ్యాసాన్ని ప్రారంభించారు.

# అంగన్‌వాడీ కేంద్రంలో ఫుడ్ పాయిజన్..





## • పులిహోర తిన్న విద్యార్థులకు అస్వస్థత

**సూళ్లూరుపేట, ఏప్రిల్ 8 (నినాదం న్యూస్):** ఓ అంగన్ వాడీ కేంద్రంలో పులిహోర తిన్న చిన్నారులు తీవ్ర అస్వస్థకు గురైన సంఘటన తిరుపతి జిల్లాలో కలకలం సృష్టించింది. ఆడుకుంటూ వెళ్లిన విద్యార్థులు అచేతన స్థితిలోకి వెళ్లడంతో చిన్నారుల తల్లిదండ్రులు ఆందోళనకు గురయ్యారు. రంగంలోకి దిగిన పోలీసులు పిల్లలను వెంటనే ఆస్పత్రికి తరలించి చికిత్సను అందిస్తున్నారు. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. పెళ్లకూరు మండలం, కానూరు దళిత వాడలోని కానూరు అంగన్వాడీ కేంద్రానికి మంగళవారం ఉదయం 18 మంది పిల్లలు హాజరయ్యారు. మెనూ ప్రకారం పులిహోర అన్నం వడ్డించారు. దానిని తిన్న తర్వాత చిన్నారులు ఇళ్లకు వెళ్లారు. వీరిలో ఐదుగురు చిన్నారులు తీవ్రంగా వాంతులు చేసుకుంటూ అస్వస్థతకు గురయ్యారు. గమనించిన తల్లిదండ్రులు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో ఎస్ఐ నాగరాజు హుటాహుటిన గ్రామానికి చేరుకోని చిన్నారులను నాయుడుపేట సామాజిక వైద్యశాలకు తరలించారు. అస్వస్థత గురైన విద్యార్థులలో గురవయ్య(4) గురువర్షిని (3) నాని(5) జోత్స్న(4) జస్వంత్ (3) ఉన్నారు. వీళ్లకు వైద్యులు చికిత్స అందిస్తున్నారు. చిన్నారులు అస్వస్థతకు గురి కావడానికి అంగన్వాడీ కేంద్రంలో వడ్డించిన పులిహోరే కారణమని తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. మరోవైపు సమాచారం అందుకున్న ఐసీడీఎస్ సూపర్వైజర్ శ్రీదేవి ఆసుపత్రి వద్దకు చేరుకుని వివరాలను సేకరించారు. అంగన్ వాడీ కేంద్రంలోనూ తనిఖీలు చేశారు. అంగన్ వాడీ కేంద్రంలో నాణ్యత ప్రమాణాలు పాటించడం లేదని, నిన్న వండిన వంటకాలను ఇవాళ వడ్డిస్తున్నారని తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. నాసిరకమైన ఆహారం వడ్డిస్తూ పిల్లల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సంఘటనకు కారణమైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని చిన్నారుల తల్లిదండ్రులు డిమాండ్ చేశారు.

# పవన్ చిన్న కుమారుడు గాయపడటం ఆందోళన కలిగించింది

## • సీఎం చంద్రబాబు




**అమరావతి, ఏప్రిల్ 8 (నినాదం న్యూస్):** ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ చిన్న కుమారుడు మార్క్ శంకర్ సింగపూర్ చదువుతున్న స్కూల్‌లో అగ్నిప్రమాదం చోటు చేసుకుంది. ఇందులో మార్క్ శంకర్ చిక్కుకోవడంతో.. శంకర్ కాళ్ళు, చేతులకు గాయాలయ్యాయి. దట్టమైన పొగ కారణంగా ఊపిరితిత్తుల్లోకి పొగ వెళ్లిపోవడంతో ఇబ్బందులకు లోనయ్యాడు. దీంతో శంకర్ ను ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. కాగా ఈ సమాచారం అందుకున్న పవన్ కల్యాణ్ రేపటి విశాఖ పర్యటనను రద్దు చేసుకొని.. సింగపూర్ వెళ్లనున్నారు. కాగా ఈ ప్రమాద సమాచారం అందుకున్న ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ట్విట్టర్ ద్వారా స్పందించారు. ఈ సందర్భంగా సీఎం తన ట్వీట్‌లో "సింగపూర్ లోని స్కూల్లో జరిగిన అగ్నిప్రమాద ఘటనలో అక్కడ చదువుకుంటున్న ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ చిన్న కుమారుడు మార్క్ శంకర్ కు గాయాలైన విషయం ఆందోళన కలిగించింది. సింగపూర్ ఆసుపత్రిలో చికిత్స తీసుకుంటున్న శంకర్ త్వరగా కోలుకోవాలని భగవంతుని ప్రార్థిస్తున్నాను." అని రాసుకొచ్చారు.

**స్పందించిన కేంద్ర మంత్రి బండి సంజయ్**

సింగపూర్ ప్రమాదంలో పవన్ కుమారుడికి గాయాలు కావడంపై కేంద్ర మంత్రి బండి సంజయ్ స్పందించారు. ఈ సందర్భంగా ఆయన ట్వీట్‌లో ఇలా రాసుకొచ్చారు. "సింగపూర్‌లోని పాఠశాలలో జరిగిన అగ్ని ప్రమాదం గురించి తెలిసి షాక్ అయ్యాను. ఆ స్కూల్‌లో ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ చిన్న కుమారుడు మార్క్ శంకర్ చదువుతున్నారు. పిల్లలందరి భద్రత, శ్రేయస్సు కోసం అమ్మవారిని ప్రార్థిస్తూ.. మార్క్ శంకర్ సురక్షితంగా, క్షేమంగా ఉండాలని ఆశిస్తున్నాను." అని బండి సంజయ్ రాసుకొచ్చారు.

# యధావిధిగా ఎన్టీఆర్ వైద్య సేవలు


## • సీఎం చంద్రబాబు హామీ..



**అమరావతి, ఏప్రిల్ 8 (నినాదం న్యూస్):** ఏపీ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులలో నిన్న ఎన్టీఆర్ వైద్య సేవలు ఎక్కడికక్కడ నిలిచిపోయాయి. తమకు రావాల్సిన నిధులు విడుదల చేయాలని డిమాండ్‌తో వైద్య సేవలను నిలిపివేయడంతో సీఎం చంద్రబాబు నాయుడు అప్రమత్తమయ్యారు. నిన్న సాయంత్రం చంద్రబాబు నాయుడు.. ఏపీ సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రుల ప్రతినిధులతో అత్యవసర భేటీ ఏర్పాటు చేశారు. ఈ ఎన్టీఆర్ వైద్య సేవలు నిలిపివేయడంపై వైద్య అధికారులతో సీఎం చర్చించారు. వారి డిమాండ్లను అడిగి తెలుసుకొని.. ఎన్టీఆర్ వైద్య సేవలకు సంబంధించిన బకాయిలు చెల్లిస్తామని సీఎం చంద్రబాబు నాయుడు హామీ ఇచ్చారు. ఇందుకోసం తక్షణమే రూ.500 కోట్లు విడుదల చేస్తామని తేల్చి చెప్పారు. పేదలకు అందించే వైద్య సేవల విషయంలో స్వయంగా ముఖ్యమంత్రి జోక్యం చేసుకొని నిధులు విడుదల చేస్తామని.. హామీ ఇవ్వడంతో ఈ రోజు నుంచి రాష్ట్ర వ్యాప్తంగా యధావిధిగా ఎన్టీఆర్ వైద్య సేవలు కొనసాగుతున్నాయి. ఇదిలా ఉంటే.. గత కొన్ని సంవత్సరాలుగా ఎన్టీఆర్ వైద్య సేవల్లో భాగంగా అందించిన వైద్యానికి.. ఇప్పటి వరకు రూ. 3,500 కోట్ల విలువైన బిల్లులను ప్రభుత్వం చెల్లించాల్సి ఉంది. ఈ బిల్లులపై ప్రభుత్వం స్పష్టమైన హామీ ఇస్తే వైద్యం కొనసాగిస్తామని డిమాండ్ చేస్తూ.. సోమవారం ఎన్టీఆర్ వైద్య సేవలను నిలిపివేశారు. దీంతో ఎన్టీఆర్ వైద్య సేవ ట్రస్ట్ ద్వారా లబ్ధి పొందుతున్న రోగులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు.

# నా సూసైడ్‌కు కారణం.. నా తల్లిదండ్రులే

## • యువకుడి సెల్ఫీ వీడియో వైరల్



**కాకినాడ, ఏప్రిల్ 8 (నినాదం న్యూస్):** నా ఆత్మహత్యకు కారణం నా తల్లిదండ్రులేనని ఓ వ్యక్తి వీడియో విడుదల చేసి సూసైడ్ చేసుకున్నాడు. నన్ను, నా భార్యను టార్చర్ చేస్తున్నారని, నా తల్లిదండ్రులను చట్ట ప్రకారం శిక్షించాలని ఆ వ్యక్తి వీడియో ద్వారా కోరాడు. కాకినాడ రూరల్ శశికాంత్ నగర్ కు చెందిన దుర్గా వేణుగోపాలకృష్ణ అనే వ్యక్తి ఆత్మహత్య చేసుకునే ముందు ఒక వీడియో రిలీజ్ చేశారు ఇప్పుడు ఆ వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఈ వీడియోలో.. నేను ఆత్మహత్య చేసుకుంటున్నానని నా మృతికి కారణం తల్లితండ్రులేనని, ముఖ్యంగా తల్లి ప్రధాన కారణం అని తెలిపాడు. నాకు వద్దన్నా వినకుండా పెళ్లి చేశారని, తర్వాత నాతో పాటు భార్యను పలు వేధింపులకు గురి చేస్తున్నారని ఆవేధన వ్యక్తం చేశాడు. తల్లిదండ్రుల వేదింపులు తట్టుకోలేకపోతున్నానని, అందుకే సూసైడ్ చేసుకుంటున్నానని తెలిపాడు. ఆత్మహత్య చేసుకోవాలనుకున్న కానీ ధైర్యం చాలడం లేదని, గత్యంతరం లేని స్థితిలో ఆత్మహత్య చేసుకోవలసి వస్తుందని అన్నాడు. అంతేగాక నా ఆత్మహత్యకు మా అమ్మ ప్రధాన కారణం.. ఆమెకి వత్తాసు పలికే నా తండ్రి కూడా కారణమేనని, వారి భారి నుంచి తన భార్యను కాపాడాలని వేడుకున్నాడు. తన తల్లిదండ్రులకు తగిన శిక్ష పడేలా చేయాలని కోరుకుంటూ వీడియో విడుదల చేసి, మృతి చెందాడు. ఇక ఈ మృతిపై కాకినాడ రూరల్ సర్పవరం పోలీసులు అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేశారు.

# దళారులను నమ్మి మోసపోవద్దు...

- ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి
- అనంతగిరి ఎమ్మార్వో హిమబిందు

**కోదాడ/అనంతగిరి, ఏప్రిల్ 8 (నినాదం న్యూస్):** మధ్య దళారులను నమ్మి రైతులు మోసపోవద్దని ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని అనంతగిరి ఎమ్మార్వో హిమబిందు అన్నారు. మండలంలో శాంతినగర్, అమీనాబాద్, గోల్ తండా, త్రిపురవరం, ఐకెపి సెంటర్లను మంగళవారం ఆమె ప్రారంభిచారు.రైతులు పండించిన ధాన్యాన్ని వారి పొలాల్లోనే అరబెట్టుకుని కొనుగోలు సెంటర్లకు తీసుకురావాలన్నారు.



అనంతరం కాంగ్రెస్ పార్టీ అనంతగిరి మండల అధ్యక్షులు ముసుకు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ...దళారీ వ్యవస్థను నమ్మి మోసపోకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం అమ్మి మద్దతు ధర పొందాలని రైతులకు సూచించారు... ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ముసుకు శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎంపీపీ చుండూరు వెంకటేశ్వర్లు,ఏపీఎం లక్ష్మి,కాంగ్రెస్ పార్టీ గౌరవ అధ్యక్షులు కొండపల్లి వాసు,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గునుకుల గోపాల్ రెడ్డి,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ లు బాబు నాయక్,గుర్రం వెంకటరెడ్డి,సీనియర్ నాయకులు దేగ కొండయ్య,మాజీ సర్పంచ్ లు ముత్తినేని కోటేశ్వరరావు,వేనేపల్లి వెంకటేశ్వరరావు,బద్ధం కృష్ణారెడ్డి,ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు,సంబంధిత క్లస్టర్ ఏఈఓ లు అన్వేష్,మహేశ్వరి,దస్తగిరి,గునుకుల స్వరూప వెంకటరెడ్డి, ఈదుల కృష్ణయ్య,సీసీలు లక్ష్మీ, యేసయ్య, ఐకెపి నిర్వాహకులు పాల్గొన్నారు.

## ఘనంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడి జన్మదిన వేడుకలు



**నేరేడుచర్ల, ఏప్రిల్ 08(నినాదం న్యూస్):** కాంగ్రెస్ పార్టీ కష్టాల కడలిలో ఉన్నప్పుడు మంత్రి కెప్టెన్ నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి చొరవతో పార్టీ కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ కాంగ్రెస్ పార్టీకి తిరుగులేని మెజార్టీని సాధించిన ధీశాలి,కార్యకర్తలే బలం,బలగం అంటూ హృదయాన్ని పంచే మానవతా వాది నేరేడుచర్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొణతం చిన వెంకటరెడ్డి జన్మదినం సందర్భంగా మంగళవారం రోజు నేరేడుచర్ల మండల ప్రాధమిక ఆరోగ్య కేంద్రం లో జిల్లా కాంగ్రెస్ యువ నాయకులు సారెడ్డి బాల్ రెడ్డి రోగులకు పండ్లు,బ్రెడ్ లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా బాల్ రెడ్డి మాట్లాడుతూ...ప్రతి ఒక్కరూ సేవా తత్పరత గుణం కలిగి ఉండాలని,కాంగ్రెస్ పార్టీ ప్రతి కార్యకర్త కి త్యాగ గుణం ఉంటుందని అలాగే కొణతం చిన వెంకటరెడ్డి ఆయురారోగ్యాలతో,సుఖసంతోషాలతో ఉండాలని రాజకీయాలలో ఉన్నత శిఖరాలను అందుకోవాలని,యువతకు మార్గదర్శకంగా ఉండాలని అన్నారు.కార్యక్రమంలో డాక్టర్లు నాగిని,సౌమ్య ఆస్పత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ



**నేరేడుచర్ల, ఏప్రిల్ 08(నినాదం న్యూస్):** నేరేడుచర్ల మండలం దిర్శించర్ల గ్రామానికి చెందిన నన్నెపంగ సైదులు,పడిగెపాటి సరోజనమ్మ,సారెడ్డి క్రాంతి రెడ్డి,తక్కల రాకేష్,కందుకూరి సరోజన,కళ్యాణి,కుర్రి వనజాత,పెద్దపంగ సైదమ్మ లకి ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన 3,08,500 రూపాయల విలువగల చెక్కులను మంగళవారం రోజు నేరేడుచర్ల మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షులు కొనతం చిన్న వెంకటరెడ్డి అందజేశారు.కార్యక్రమంలో నేరేడుచర్ల మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కట్టా రామారావు,కాంగ్రెస్ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు వూట్కూరి భార్గవ్ సైదులు,దిర్శించర్ల గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మోదాల వెంకట సైదులు,పగిడపాటి సైదిరెడ్డి,కుర్రి శీను,నన్నెపంగ శ్రీను,మొదల శ్రీనివాస్,జొన్నలగడ్డ గాంధీ మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పెంచిన గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరలను వెంటనే తగ్గించాలి

- కామల్ల నవీన్



**గరిడేపల్లి ఏప్రిల్ 08 (నినాదం న్యూస్):** పెంచిన గ్యాస్ పెట్రోల్ డీజిల్ ధరలను వెంటనే తగ్గించాలని ఐ ఎఫ్ టి యు జిల్లా అధ్యక్షులు కామల్ల నవీన్ ప్రకటనలో తెలిపారు కేంద్ర ప్రభుత్వం పెట్రోల్ డీజిల్ వంట గ్యాస్ ధరలను పెంచి పేద ప్రజల పైన భారం మోపుతుందని అన్నారు భారతదేశం వెలిగిపోతుంది పేదరికం లేని దేశంగా మారుతుందని మోదీ విదేశీ పర్యటనలో మాట్లాడిన మాటలు నీటి బుడగలాగా అయ్యాయని అన్నారు పెంచిన పెట్రోల్,డీజిల్,వంటగ్యాస్ ధరలు పెంచి పేదవారి నడ్డి విరచడమేనా మీరు చెప్పే మాటలు చేసే విధానాలు నీటి మీది బుడగలాగా అయ్యాయని ఆయన అన్నారు నిత్య అవసర ధరలు పెరిగి ప్రజలు సతమతమవుతున్నటువంటి పరిస్థితులలో వంట గ్యాస్ ధర పెట్రోల్ డీజిల్ ధరలను పెంచి ప్రజలను ఇంకొంచెం అణిచివేతకు గురి చేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు విదేశీ పెట్టుబడులకు కార్పొరేట్ శక్తులకు బడా భూస్వామ్య వ్యవస్థకు తలవంచి నరేంద్ర మోడీ ప్రభుత్వం ప్రజలను అణచివేతకు గురి చేస్తుందని ఆయన అన్నారు కార్మిక వర్గం ఎదుర్కొంటున్నటువంటి సమస్యలను పట్టించుకోకుండా విదేశీ శక్తులకు విదేశీ పెట్టుబడులకు తలవంచి నిత్యవసర వస్తువుల ధరలు పెంచి కార్మిక వర్గంపై మరింత భారాన్ని మోపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు కార్మిక వర్గం పనులు లేక పొట్ట చేత పట్టుకొని పట్టణాలలకు పరుగులు తీస్తున్నారు అటువంటి పరిస్థితులలో వంట గ్యాస్ ధర పెట్రోల్ డీజిల్ ధరలను పెంచి కార్మిక వర్గాన్ని మరింత పేదరికం లోకి నెట్టివేయబడుతుందని అన్నారు వెంటనే వంటగ్యాస్ పెట్రోల్ డీజిల్ ధరలను తగ్గించాలని డిమాండ్ చేశారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం



- కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి

**కోదాడ/అనంతగిరి, ఏప్రిల్ 8 (నినాదం న్యూస్):** సీఎం రిలీఫ్ ఫండ్ పథకం నిరుపేదలకు వరంలాంటిదని కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి అన్నారు. అనంతగిరి మండల వ్యాప్తంగా లబ్ధిదారులకు మంజూరైన 50 చెక్కులను ఎమ్మెల్యే మంగళవారం కోదాడ పట్టణ క్యాంప్ కార్యాలయంలో పంపిణీ చేశారు.ప్రభుత్వం సామాన్య ప్రజలకు నాణ్యతమైన వైద్య సేవలు అందించేందుకు సీఎం రిలీఫ్ ఫండ్ చేయూతనిస్తుందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అనంతగిరి మండల అధ్యక్షులు ముసుకు శ్రీనివాస్ రెడ్డి, మండల పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ బాబు నాయక్, ఖానాపురం పార్టీ గ్రామ శాఖ ఉపాధ్యక్షులు గాదె రామారావు లబ్ధిదారులు ఉన్నారు.

## మట్టపల్లి రజకసత్రం అభివృద్ధికి సహకరించాలి

- కమిటీ అధ్యక్షులు పిల్లుట్ల కృష్ణయ్య

**హుజూర్‌నగర్ ( మఠంపల్లి ) ఏప్రిల్ 08 (నినాదం న్యూస్):** మట్టపల్లి రజక సత్రం అభివృద్ధికి రజక కులస్తులందరు సహకారం అందించాలని కమిటీ అధ్యక్షులు పిల్లుట్ల కృష్ణయ్య అన్నారు. మంగళవారం మట్టపల్లి రజక సత్ర కమిటీ సమావేశం హుజూర్ నగర్ పట్టణంలోని విశ్రాంత ఉద్యోగుల భవనంలో నిర్వహించారు. ఈ సమావేశంలో మట్టపల్లి రజక సత్ర కమిటీ అధ్యక్షులు పిల్లుట్ల కృష్ణయ్య మాట్లాడుతూ మే నెలలో జరగబోయే మట్టపల్లి లక్ష్మీనరసింహస్వామి కళ్యాణోత్సవాన్ని పురస్కరించుకొని మట్టపల్లి రజక సత్రంలో అన్నదాన కార్యక్రమ నిర్వహణ, సత్రం అభివృద్ధి అంశాలు, మట్టపల్లి రజక సత్రం అభివృద్ధికి పలు సూచనలు చేశారు. కమిటీకి సంబంధం లేని కొంతమంది వ్యక్తులు మట్టపల్లి రజక సత్రం అన్నదాన ఏర్పాట్ల కోసం చందాల పేరిట వసూళ్లకు పాల్పడుతున్న విషయం మా కమిటీ దృష్టికి వచ్చిందని సత్రం అభివృద్ధికి దోహదపడే దాతలు అటువంటి వ్యక్తులకు డబ్బులు ఇచ్చి మోసపోవద్దని సూచించారు.



రజక సత్రం అభివృద్ధికి బీసీ కార్పొరేషన్ నుండి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ని కలిసి మట్టపల్లి రజక సత్రం కమిటీకి సహాయపడాలని కోరనున్నట్లు తెలిపారు. రజక సత్రం అభివృద్ధికి రజక కులస్తులందరు సహకారం అందించాలని కోరారు ఈ కార్యక్రమంలో మట్టపల్లి రజక సత్రం కమిటీ గౌరవ అధ్యక్షులు సట్టు నాగేశ్వరావు, ప్రధాన కార్యదర్శి రేపాకుల కోటయ్య, కోశాధికారి దగ్గి గురువర్మ, పానుగోటి కోటయ్య, పానుగోటి రంగా, చిత్తలూరి సునీత, ఇందిరాల కళమ్మ, జయమ్మ, జూపల్లి శ్రీనివాస్, కోమరాజు నాగయ్య, వడ్లానపు శ్రీను, గూడెపు నాగలింగం, కోమరాజు అంజయ్య, సట్టు ఎల్లయ్య ఉల్లెందుల రమణయ్య పాల్గొన్నారు.

# మద్యం దుకాణంలో చోరీ

**చింతపల్లి, ఏప్రిల్ 8 (నినాదం న్యూస్):** మండల కేంద్రంలోని దుర్గా వైన్ షాపులో గుర్తుతెలియని దొంగలు సుమారు 15 వేల రూపాయల విలువ గల మద్యం సీసాలను దొంగిలించినట్లు స్థానిక ఎస్సై భీమనమోని యాదయ్య తెలిపారు. మండల కేంద్రంలోని దుర్గా వైన్స్ లో సోమవారం అర్ధరాత్రి దొంగలు పడిన విషయం తెలుసుకున్న ఆయన మంగళవారం వైన్ షాపును పూర్తిగా పరిశీలించారు.దుకాణంలో కొంత నగదు తో పాటు మద్యం సీసాలను గుర్తు తెలియని దొంగలు దొంగిలించుకుపోయినట్లు ఆయన తెలిపారు. షాపు లో



పనిచేస్తున్న క్యాషియర్ గడిగ రాజు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## బీఆర్ఎస్ రేవల్లి మండల అధ్యక్షుడి అంత్యక్రియల్లో మాజీ మంత్రులు





**వనపర్తి ప్రతినిధి, ఏప్రిల్ 8 (నినాదం న్యూస్):** రేవల్లి మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు,సీనియర్ నాయకులు రఘురామారావు కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ సోమవారం మృతి చెందారు. ఆయన మరణ వార్త విన్న మాజీ మంత్రులు సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, నాగం జనార్ధన్ రెడ్డి లు మంగళవారం ఆయన అంతిమ యాత్రలో పాల్గొని పూలమాల వేసి నివాళులు అర్పించారు. మాజీ మంత్రుల వెంట బీఆర్ యస్ రాష్ట్ర నాయకులు నాగం తిరుపతి రెడ్డి, జిల్లా పార్టీ అధ్యక్షుడు గట్టు యాదవ్, అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్, సింగల్ విండో అధ్యక్షులు వెంకట్ రావ్, మాజీ జెడ్పీటీసీ భీముడు, మాజీ ఎంపిపి సేనాపతి, మండల పార్టీ అధ్యక్షుడు మాణిక్యం, మాజీ సర్పంచ్ భాను ప్రకాష్ రావు, గౌడ నాయక్, గోపాల్ రావు, నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# దమ్మాయిగూడలో వ్యభిచార గృహంపై పోలీసుల దాడి

- ముగ్గురు బాధితులు, నిర్వాహకుడి అరెస్ట్

**జవహర్‌నగర్, ఏప్రిల్ 8 (నినాదం న్యూస్):** దమ్మాయిగూడ లో ఓ వ్యభిచార గృహంపై పోలీసుదు దాడి చేశారు. ఈ సంఘటన జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధి దమ్మైగూడ అంజనాద్రి నగర్ లో చోటుచేసుకుంది. ఎస్ హెచ్ ఓ సైదయ్య తెలిపిన వివరాల ప్రకారం దమ్మాయిగూడ అంజనాద్రి నగర్ లో గుట్టుచప్పుడు కాకుండా ఇంట్లో వ్యభిచారం నడిపిస్తున్నట్లు విశ్వసనీయ సమాచార మేరకు సబ్ ఇన్స్పెక్టర్ ఇద్రిస్ అలీ ఆధ్వర్యంలో జవహర్ నగర్ పోలీసుల సహాయంతో వ్యభిచార గృహంపై దాడి చేసి పట్టుకున్నారు. ఖాదర్ అలీముల్లా (26) వెస్ట్ బెంగాల్ నేను రామ్ అలియాస్ రాజు పటేల్ (35) రాజస్థాన్ రుబీనా ఘాజి( 23 )వెస్ట్ బెంగాల్ బాధితులను పోలీసులు పట్టుకున్నారు. కొంతకాలంగా వ్యభిచారం నడిపిస్తున్నట్టు బాధితులు ఒప్పుకున్నారు. వ్యభిచార గృహ నిర్వాహకుడు రెహాన్ ముగ్గురు బాధితులను అదుపులో తీసుకొని కేసులు నమోదు చేశారు. బాధితులను ప్రజ్వల హెూంకి తరలించామని పేర్కొన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## ఏసీబీ వలలో చింతలపాలెం ఎస్సై




**హుజూర్‌నగర్ (చింతలపాలెం), ఏప్రిల్ 8 (నినాదం న్యూస్):** పిడిఎస్ బియ్యం కేసులో స్టేషన్ బెయిల్ కోసం పదిహేను వేలు డిమాండ్ చేసి పది వేలు లంచం తీసుకున్న చింతలపాలెం ఎస్సై అంతిరెడ్డి ను ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. నల్లగొండ ఏసీబీ డీఎస్పీ జగదీష్ చందర్ తెలిపిన వివరాల మేరకు గతంలో పిడిఎస్ బియ్యం రవాణా చేస్తూ దొరికిన కేసులో ఆంధ్రా కు చెందిన బాధితుడు కు స్టేషన్ బెయిల్ కోసం చింతలపాలెం ఎస్సై అంతిరెడ్డి పదిహేను వేలు డిమాండ్ చేశారు. దీంతో బాధితుడు నల్గొండ ఏసీబీ ఆఫీసులో ఫిర్యాదు చేశాడు. దీంతో బాధితుడు వద్ద పది వేలు లంచం తీసుకుంటున్న ఎస్సై ను ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. గతంలో కూడా ఎస్సై మీద పలు ఆరోపణలు వచ్చాయని. పోలీస్ స్టేషన్, ఎస్సై ఇంటిలో సోదాలు నిర్వహిస్తున్నామని. ఎస్సై ను అదుపులోకి తీసుకొని నాంపల్లి కోర్టులో %××% అదనపు న్యాయమూర్తి ముందు హాజరు పరుస్తామని నల్లగొండ ఏసీబీ డీఎస్పీ జగదీష్ చందర్ తెలిపారు.

## వైద్య సదుపాయాలపై ఎమ్మెల్యే ఆరా



**కోదాడ,ఏప్రిల్ 8 (నినాదం న్యూస్):** కోదాడ ప్రాంతీయ వైద్యశాలను కోదాడ ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి, జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ తో కలిసి మంగళవారం సందర్శించారు.ఆసుపత్రి అన్ని వార్డులను పరిశీలించి అక్కడ పేషెంట్లకు అందుతున్న వైద్యం, మందుల అందుబాటు తదితర విషయాలను అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలో రోగులకు అందుతున్న వైద్యం, అందుబాటులో ఉన్న వైద్య పరికరాలపై వైద్యులతో చర్చించారు. ఆసుపత్రికి వచ్చే ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలని ఎమ్మెల్యే, కలెక్టర్ సూచించారు. అనంతరం వైద్యశాల పరిసరాలు, 100 పడకల వైద్య శాల నిర్మాణం చేసే స్థలాన్ని పరిశీలించారు. ఈ సమావేశంలో ఆర్డీవో సూర్యనారాయణ, డి సి హెచ్ ఎస్ వెంకటేశ్వర్లు, హాస్పిటల్ సూపర్నెంట్ దశరథ నాయక్, మున్సిపల్ కమిషనర్ రమాదేవి వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నిబంధనలు ఉల్లంఘిస్తే కఠినచర్యలు

- ట్రాఫిక్ ఎస్ఐ మల్లేష్




**కోదాడ,ఏప్రిల్ 8 (నినాదం న్యూస్):** ఆటో డ్రైవర్లు ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని ట్రాఫిక్ ఎస్సై మల్లేష్ హెచ్చరించారు. కోదాడ పట్టణంలోని బిఎస్ఎన్ఎల్ ఆఫీస్ వద్ద కార్లు, ఆటో డ్రైవర్లకు రోడ్డు ప్రమాదాలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ట్రాఫిక్ ఎస్సై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. ఆటోలు, మినీ టాటా ఏసీ వాహనాల్లో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకోవద్దని సూచించారు. హైవేలో వెళ్లేటప్పుడు యూటర్న్ వద్ద తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు.డ్రైవర్లంతా డ్రైవింగ్ లైసెన్స్-ఆర్సీ ఉంచుకోవాలని చెప్పారు.ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ ఖయ్యూం, హెడ్ కానిస్టేబుల్ రామయ్య, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అలరించిన బుర్ర కథా కాలక్షేపం

**చింతపల్లి, ఏప్రిల్ 8 ( నినాదం న్యూస్) :** ఆధునిక కాలంలో సినిమాలు, టీవీలు, సామాజిక మాధ్యమాలు రాజ్యమేలుతున్న సమయంలో అలనాటి బుర్రకథ కాలక్షేపాలను కూడా ప్రజలు ఆదరిస్తున్నారన్న సత్యాన్ని బుర్రకథ కళాకారుడు బాణాల రంగాచారి తన కథా కాలక్షేప కౌశలంతో నిరూపించిన సంఘటన మండలంలోని గొడకండ్ల గ్రామంలో చోటుచేసుకుంది.



మండలంలోని గొడకొండ్ల గ్రామంలో బుర్రకథ కళాకారుడు బాణాల రంగాచారి శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి వారి చరిత్రను బుర్రకథ ద్వారా గానం చేసి ప్రజలను మంత్రముగ్ధులను చేశాడు. శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి వారి చరిత్రను మూడు రోజుల పాటు వరుసగా బుర్ర కథా కాలక్షేపంతో గానం చేసి ప్రజలను అలరింప చేశాడు. స్వామి వారి చరిత్రను కనులకు కట్టినట్లుగా బుర్రకథ కాలక్షేపాన్ని ఎంతో చక్కగా గానం చేసిన బాణాల రంగాచారిని ప్రజల అభినందించారు. కథకుడు రంగాచారికి వంతలుగా సహకరించిన మల్లోజు ఆచారి, పోలేపల్లి లక్ష్మయ్య లు మధ్య మధ్యలో కథకు అనుగుణంగా విసిరిన చలోక్తులు ప్రజలను ఎంతో ఆకట్టుకున్నాయి. గ్రామీణ ప్రాంతంలో నేటికీ నాటి కథలను ఆదరిస్తూనే ఉంటారని మాజీ ఎంపీపీ కొండూరు భవాని పవన్ కుమార్, మాజీ సర్పంచ్ శ్రీదేవి శ్రీనివాస్,వేణుగోపాల స్వామి ఆలయ కమిటీ చైర్మన్ అంగిరేకుల గోపాల్, శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ కమిటీ చైర్మన్ ఊరే లక్ష్మణ్, గ్రామ పెద్దలు అంగురేకుల గోవర్ధన్, గ్యార పోశయ్య, మాస భాస్కర్, రామిని నగేష్, జగన్ చారి, శ్రీనివాస చారి, తదితరులు అన్నారు.

## పంట నష్టం పరిశీలించిన నాయకులు



**ములుగు ప్రతినిధి, (నినాదం):** ములుగు జిల్లా ఏటూరు నాగారం మండలంలో అకాల వర్షం, వడగండ్లతో నష్టపోయిన పంటలను కాంగ్రెస్ నాయకులు పరిశీలించారు. రాష్ట్ర మంత్రి ధనసరి అనసూయ సీతక్క ఆదేశాలు, డీడీసీ అధ్యక్షులు పైడాకుల అశోక్ సూచనల మేరకు ఆయా గ్రామాల్లో పర్యటించిన నాయకులు రైతులతో మాట్లాడారు. మండల పార్టీ అధ్యక్షుడు చిటమట రఘు అధ్యక్షతన ఏటూరు నాగారం, రోహీర్, అల్లంవారి గణపురం, శంకరాజుపల్లి, వీరపూర్, బాణాజీబంధం, భూటారం, చల్పాక గ్రామాల్లో నష్టపోయిన మొక్కజొన్న, వరి పంటలను రైతులతో కలిసి పరిశీలించారు. వారం రోజులలో పంట చేతికి వస్తుందనే లోపు అకాల వర్షంతో పంట తడిసి పూర్తిస్థాయిలో నేల పాలు అయిందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. అయితే తడిసిన ప్రతి గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని, రైతులు అధైర్య పడవద్దని, నష్టపోయిన ప్రతి రైతుకు ప్రభుత్వం నష్టపరిహారం అందిస్తుందని నాయకులు రైతులకు భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మైనారిటీ సెల్ అధ్యక్షులు ఎండీ అయూబ్ ఖాన్, జిల్లా ఉపాధ్యక్షులు ఎండీ ఖలీల్ ఖాన్, జిల్లా కార్యదర్శి గుడ్ల దేవేందర్, జిల్లా అధికార ప్రతినిధి ముక్కెర లాలయ్య, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి వావిలాల నర్సింగరావు, మండల ప్రధాన కార్యదర్శి వావిలాల ఎల్లయ్య, మండల సోషల్ మీడియా కోర్డినేటర్ సోదారి హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## బెట్టింగ్ యాప్‌లకు బలవుతున్న యువత



భారతదేశంలో ఎంతో యువ సంపద ఉందని ప్రపంచ దేశాలు సైతం మన దేశం వైపు చూస్తున్నాయి. మారుతున్న కాలంతో పాటు శాస్త్ర సాంకేతిక రంగాలు సైతం పురోగతిని సాధిస్తున్నాయి. దాంతో పాటు మోసాలు ,అఘాయిత్యాలు కూడా పెరుగుతూ వస్తున్నాయి. ప్రస్తుత సమాజంలో విపరీతమైన ప్రభావం చూపుతున్న ఘరానా మోసానికి అడ్డాగా బెట్టింగ్ యాప్‌లు తయారయ్యాయి. ఎంతో గొప్ప చదువులు చదువుకొని ఉన్నతమైన ఆలోచనలు కలిగిన యువత బెట్టింగ్ యాప్ ల బారిన పడి ఉసురు తీసుకుంటున్నారు. తల్లిదండ్రులు కష్టపడి ఎన్నో ఆశలతో కాలేజీలకు పంపించి చదువులు చెప్పిస్తుంటే బెట్టింగ్ వ్యసనాల ప్రభావానికి బానిసలై నిండు నూరేళ్ల జీవితాలను అర్ధాంతరంగా ముగింపు చేసుకుంటున్నారు. నేటి కాలంలో మితిమీరిన సెల్ ఫోన్ వాడకం దీనికి ఒక కారణంగా చెప్పుకోవచ్చు. సోషల్ మీడియాలో వచ్చే నివ్వెరపోయే ప్రకటనలకు ప్రభావితమై వాటిలో రిజిస్ట్రేషన్ చేసుకుని నిర్వాహకుల చేతిలో కీలుబొమ్మలుగా మారుతున్నారు. చీకటి తర్వాత వెలుగు, కష్టం తర్వాత సుఖం అని నమ్మే జీవితాల్లోకి సులభంగా డబ్బులు సంపాదించే ఆలోచనలు అధికమై బెట్టింగ్ లాంటి వ్యసనాలకు దారులు పడుతున్నాయి. పెరుగుతున్న సాంకేతికత మాటను ప్రాణాలు తీసుకునే వ్యసనాల వల కూడా ఉందని గుర్తించడంలో యువత అలసత్వం వహిస్తున్నారు. సోషల్ మీడియా పేరుతో బెట్టింగ్ యాప్ లు, ఆన్లైన్ గేమ్ లు, రమ్మీ, ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో రకాల పేర్లతో ప్రమోషన్లు విచ్చలవిడిగా జరుగుతున్నాయి. వ్యక్తి స్వేచ్ఛ అనే ఆలోచనలను ఆసరాగా చేసుకుని చాలా మంది విపరీతమైన పోకడలకు పాల్పడుతున్నారు. అబ్బురపరిచే ప్రకటనలతో యువతను ఆకట్టుకోవడంలో బెట్టింగ్ నిర్వాహకులు సఫలీకృతం అవుతున్నారు. తల్లిదండ్రులకు తెలియకుండా ఎంతోమంది చదువుకునే యువత బెట్టింగ్ యాప్ లో డబ్బులు పెట్టి మోసపోతూ లెక్కకు మించిన వడ్డీలకు అప్పులు తీసుకొని కట్టలేక మానసిక క్షోభతో సతమతమవుతున్నారు. బెట్టింగ్ యాప్ లు సంపన్న కుటుంబాలతో పాటు మధ్యతరగతి, నిరుపేద కుటుంబాలను సైతం చిన్నాభిన్నం చేస్తున్నాయి. ఋణ యాప్ ల నిర్వాహకులు పెట్టే వేధింపులకు భరించలేక బలవన్మరణాలకు పాల్పడిన యువకులు చాలామంది ఉన్నారు. యువత మితిమీరిన ఆశలకు పోయి జీవితాన్ని మంచి భవిష్యత్తును నాశనం చేసుకొని తల్లిదండ్రులకు కన్నీటి వ్యధను మిగులుస్తున్నారు. స్టూడియోలో కూర్చొని ప్రమోషన్లు చేసి మధ్య తరగతి యువత ఆశలతో వ్యాపారం చేస్తున్న బెట్టింగ్ నిర్వాహకుల పట్ల చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. గడిచిన కాలం పోయిన ధనం మళ్ళీ తిరిగి రావు కానీ జీవితం మనతో ఉంది.

ఆ జీవితంలో కష్టపడే సత్తా ఉంటే దేనినైనా సాధించవచ్చని ఆత్మవిశ్వాసంతో నేటి యువత ఉండాలి. బెట్టింగ్ యాప్ లు , ఆన్లైన్ గేమ్ లు వల్ల జరిగే ఆకృత్యాల పట్ల పాఠశాల కళాశాలల్లో అవగాహన కార్యక్రమాలు చేపట్టాలి. బెట్టింగ్ బారిన పడిన యువకులకు కౌన్సిలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసి వాటి బారిన పడకుండా యువతను చైతన్యపరిచారు. హైదరాబాద్ గ్రేటర్ పరిధిలో ఈ రెండేళ్లలో సుమారు పదిమంది యువకులు బెట్టింగ్ యాప్ వలలోపడి బలవన్మరణం చెందినట్లు అంచనా. ఇంకా బయట సమాజానికి తెలియని బెట్టింగ్ బారిన పడిన కుటుంబాల కన్నీటి బాధలు ఎన్నో ఉన్నాయి. చేతికి అందివచ్చిన కొడుకులను కోల్పోయి వారి జ్ఞాపకాలతో జీవితాలను వెల్లతీస్తున్న తల్లిదండ్రుల గురించి ప్రభుత్వ పాలకులు ఆలోచన చేయాలి. బెట్టింగ్ యాప్ లు, ఆన్లైన్ గేమ్ లు పట్ల ప్రభుత్వం ప్రతినిత్యం పర్యవేక్షణ చేసి వారి ఆగడాలను అరికట్టాలి. సామాజిక మాధ్యమాల్లో కొత్తగా వచ్చే యాప్ పట్ల సైబర్ క్రైమ్ విభాగం పూర్తి నిఘా ఉంచాలి. బెట్టింగ్ యాప్ ల గురించి యువతను అప్రమత్తం చేయాలి.

వంశీకృష్ణ గౌడ్ బండి
రంగయ్యపల్లి, రేగొండ జయశంకర్ భూపాలపల్లి జిల్లా
9550837962

# అంబరాన్నంటిన భూపాల్ నాయక్ జన్మదిన సంబరాలు

- గ్రామ తండాన మారుమోగిన భూపాల్ నాయక్ నామస్మరణం
- ప్రజా సేవకుడికి వెల్లువెత్తిన జన్మదిన శుభాకాంక్షలు
- సిరోల్ మండల కో- ఆర్డినేటర్ విష్ణు నాయక్





**డోర్నకల్/సిరోల్ ఏప్రిల్08(నినాదం న్యూస్):** మహబూబాద్ జిల్లా డోర్నకల్ నియోజకవర్గం సిరోల్ మండలంలోని కంపల్లి, సిరోల్,రూప్ల నాయక్ తండా, చింతపల్లి, మన్నెగూడెం,రేకుల తండా,మరెన్నో గ్రామాలలో ఘనంగా భూపాల్ నాయక్ జన్మదిన వేడుకలు సంబరాలు జరుపుకున్నారు. పార్టీలకు అతీతంగా,కుల మత భేదాలు లేకుండా,చర్చిలో, దేవాలయాలలో,ప్రత్యేకమైన ప్రార్థనలు జరుపుకున్నారు..మరియు మండలాలలనీ ప్రాథమిక హాస్పిటల్లో రోగులకు పండ్ల పంపిణీ ,నిరుపేద కుటుంబాలకు, నిత్యవసర వస్తువులు, దుప్పట్ల పంపిణీ పంచి జన్మదిన వేడుకలు ఘనంగా జరుపుకున్నారు.సందర్భంగా సిరోల్ మండల కోఆర్డినేటర్ విష్ణు నాయక్ మాట్లాడుతూ...ఈ రోజు కిసాన్ పరివార్ వ్యవస్థాపకులు మహానుభావుడి భూపాల్ నాయక్ జన్మదిన వేడుకలు జరుపుకోవడం మన అదృష్టమని తెలిపారు. భవిష్యత్తులో ఇలాంటి వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆ భగవంతుడి ఆశీస్సులు భూపాల్ నాయకు ఉండాలని కొనియాడారు...మరి ముఖ్యంగా సిరోల్ మండలానికి ఎన్నో గొప్ప కార్యక్రమాలు చేసి ఎంతో అభివృద్ధికి ముందు అడుగు వేసిన మహానుభావుడు భూపాల్ నాయక్.. భూపాల్ నాయక్ తో పాటుగా ...అతని యొక్క సహోదరుడు డాక్టర్ వివేక్ మరెన్నో కార్యక్రమానికి నాంది పలికారన్నారు.సిరోలు మండల విద్యార్థుల పట్ల,రైతుల పట్ల,వరద బాధితులకు మరియు గ్రామదేవతలకు , పాఠశాలలకు,లక్షలాది రూపాయలు సహాయం చేసిన ఘనత భూపాల్ నాయక్ కే దక్కుతుందన్నారు భూపాల్ నాయక్ మరియు డాక్టర్ వివేక్ లకు సిరోల్ మండలం తరపున ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలుపుకుంటున్నాము అన్నారు. ఈ కార్యక్రమంలో ఇంటర్నేషనల్ కబడ్డీ క్రీడాకారులు రంగన్న గౌడ్, బహుజన వాది రవి, చిలుకలపాడు గ్రామా పెద్ద మనుషులు...గ్రామ మాజీ సర్పంచ్, భద్రయ్య, రాము,లింగరాజు,వెంకటేష్,ప్రసాద్ నాయక్, పేరెంట్స్ కమిటీ చైర్మన్ దేవేందర్ నాయక్,కంపల్లి గ్రామ యువ దళపతి అనిల్ గౌడ్,ఓబీసీ సిరోల్ మండల అధ్యక్షుడు కొండా రాము,రాజు, నరేష్,ప్రసాద్,శ్రీ పాల్, లింగన్న, నరేష్, వీరేష్,రమేష్,పండు,వినయ్,సాయి పాల్గొన్నారు...

## పంట నష్టపోయిన రైతులకు పరిహారం అందేలా చర్యలు తీసుకుంటాం

**ఎవరు ఆందోళన చెందవద్దు.**

**జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.**



**మంగపేట, ఏప్రిల్ 08 (నినాదం న్యూస్ ) :** అకాల వర్షాల కారణంగా దెబ్బతిన్న పంటల వివరాలను సేకరిస్తున్నామని, పంట నష్టపోంకు నష్టపరిహారం అందేలా చర్యలు తీసుకుంటున్నామని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అన్నారు. మంగళవారం మంగపేట మండలం నర్సింహసాగర్ గ్రామంలో అకాల వడగళ్ల వాన కారణంగా దెబ్బతిన్న పంటలను అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ నష్టపోయిన రైతులను నష్టపోయిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం కలెక్టర్ రైతులతో మాట్లాడుతూ నష్టపరిహారం అందే విషయంలో రైతులు ఎవరు ఆందోళన చెందావద్దని, దెబ్బతిన్న పంటల వివరాలను సేకరించి వెంటనే తమకు అందజేయాలని సంబంధిత వ్యవసాయ అధికారులను ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం దెబ్బతిన్న పంటల వివరాలను అందచేయాలని ఆదేశించడం జరిగిందని, నష్టపోయిన రైతుల వివరాలను సేకరిస్తున్నామని వివరించారు. అనంతరం మల్లూరు లోని శ్రీ హేమాచల లక్ష్మీ నరసింహ స్వామీ దేవాలయంను కలెక్టర్ సందర్శించి, మే నెలలో జరుగనున్న బ్రహ్మోత్సవాలకు కావలసిన ఏర్పాట్ల పై సంబంధిత అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ రవీందర్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పంట నష్టపోయిన రైతులను ఆదుకుంటాం

- తడిసిన ప్రతి గింజను ప్రభుత్వమే కొంటుంది
- అధికారులు పంటనష్టం అంచనా వేయాలి
- రాష్ట్ర మంత్రి దనసరి అనసూయ సీతక్క



**ములుగు ప్రతినిధి, (నినాదం):** అకాల వర్షం, వడగండ్లతో పంట నష్టపోయిన ప్రతి రైతులను ప్రభుత్వం అదుకుంటుందని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క భరోసా ఇచ్చారు. మంగళవారం ఆమెమీడియాతో మాట్లాడుతూ ములుగు జిల్లాలో కురిసిన అకాల వర్షంతో పంట నష్టంపై అంచనా వేసి ప్రభుత్వానికి నివేదికలు అందించాలని జిల్లా కలెక్టర్‌ను ఆదేశించినట్లు తెలిపారు. రైతులు అధైర్యపడవద్దని ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. రైతు సంక్షేమానికి పెద్దపీట వేసిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకృతి వైపరీత్యాలతో నష్టపోయిన రైతులకు అండగా నిలుస్తుందన్నారు. అయితే అకాల వర్షాలకు పంట తడిసిందని ఆందోళన చెందవద్దని, తడిసిన ప్రతి గింజను ప్రభుత్వం కొంటుందన్నారు. మండలాల వారిగా అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి పంట నష్టం అంచనా వేయాలని, నష్టం అంచనాలను ప్రభుత్వానికి అందించాలన్నారు. అలాగే కాంగ్రెస్ పార్టీ నాయకులు సైతం గ్రామాల్లో అధికారులతో కలిసి పర్యటించి రైతులకు ధైర్యం చెప్పాలని, ప్రజాప్రభుత్వం రైతులకు వెన్నంటి ఉంటుందనే భరోసా కల్పించాలన్నారు. అకాల వర్షంతో నష్టపోయిన ప్రతీ రైతుకు నష్టపరిహారం అందిస్తామని ఆయన ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

## రాజ్యాంగ పరిరక్షణ కాంగ్రెస్‌తోనే సాధ్యం



**జమ్మికుంట, ఏప్రిల్ 8 (నినాదం న్యూస్):** ఏఐసీసీ, డిసిసి పిలుపు మేరకు మంగళవారం హుజురాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ప్రణవ్ ఆదేశానుసారం జమ్మికుంట పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సుంకరి రమేష్ ఆధ్వర్యంలో జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని 23వ వార్డు తాజా మాజీ కౌన్సిలర్ పొనగంటి మల్లయ్య తో కలిసి..

రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ అహింసా మార్గంలో పోరాటం చేస్తూ ప్రపంచానికి ఆదర్శంగా నిలిచి స్వాతంత్రం సిద్ధింప చేసిన మహాత్మా గాంధీతో పాటు ప్రజల స్వేచ్ఛ సమానత్వం కోసం రాజ్యాంగం రచించిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ను బిజెపి ఆర్ఎస్ఎస్ లు అవమాన పరుస్తున్నారని వారు మండిపడ్డారు. పార్లమెంట్ సాక్షిగా కేంద్ర హోం మంత్రి అమిత్ షా అంబేద్కర్ కు వ్యతిరేకంగా చేసిన వ్యాఖ్యలే అందుకు నిదర్శనం అని వారు తెలిపారు. మహనీయుల ఆశయాలను కాపాడడం తోపాటు ప్రజలకు స్వేచ్ఛను ప్రసాదించిన రాజ్యాంగాన్ని పరిరక్షించడానికి కాంగ్రెస్ అగ్రనేత లోక్ సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ దేశవ్యాప్తంగా జై బాబు జై భీమ్ జై సమిధన్ అభియాన్ ర్యాలీ నిర్వహిస్తున్నారని వారు ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు రేణుక శివకుమార్ గౌడ్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎర్రం సతీష్ రెడ్డి కమిటీ డైరెక్టర్ సూర్య లతో పాటు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మోలుగూరి సదయ్య సీనియర్ కాంగ్రెస్ నాయకులు గూడెం సారంగపాణి మాజీ కౌన్సిలర్లు పొనగంటి రాము రావికంటి రాజు దేశిని సదానందం పొనగంటి సారంగపాణి శ్రీహరి మోహన్ యువజన నాయకులు సాయిని రవి పంజాల అజయ్ గౌడ్ మైసమ్మేందర్ వార్డ్ కమిటీ అధ్యక్షులు ముద్దమల్ల రవి గుల్లి జఫ్ఫానియా దొడ్డే నవీన్ శ్యామ్ చిన్నింటి నాగేంద్ర పొనగంటి విష్ణు బోళ్ల కుమార్ 23 వ వార్డు ప్రజలు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## విద్యుత్ శాఖ అధికారుల పనితీరు ప్రశంసనీయం





**దమ్మపేట, ఏప్రిల్ 8(నినాదం న్యూస్):** మండలంలో విద్యుత్ శాఖ అధికారుల సేవలు ప్రశంసనీయమని మండల ప్రజలు వాపోతున్నారు. మండల వ్యాప్తంగా సోమవారం సాయంత్రం నాలుగు గంటల నుండి విపరీతమైన వడగళ్ళ వానతో పలుచోట్ల ఈదురు గాలులకు చెట్లు కొమ్మలు విరిగి విద్యుత్ వైర్ల మీద పడి సుమారు 45 స్తంభాలు రెండు ట్రాన్స్ఫార్మర్లు, అలాగే అశ్వారావుపేట మండల పరిధిలో 15 స్తంభాలు విరిగి విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది. ఈ క్రమంలో అశ్వరావుపేట ఏడిఈ బి.వెంకటరత్నం సబ్ డివిజన్ పరిధిలో గల ఏఈ లు సబ్ ఇంజనీర్లు, విద్యుత్ సిబ్బందితో కలిసి హుటాహుటిన సంబంధిత ప్రాంతాలకు చేరుకొని కరెంటు తీగలపై ఉన్న కొమ్మలను, విరిగిన స్తంభాలను తొలగించి రాత్రంతా దాదాపు 9 గంటల పాటు శ్రమించి లైన్ మరమ్మత్తులు చేసి మండల పరిధిలోని అన్ని గ్రామాలకు రాత్రి రెండు గంటల లోపు కరెంటు ఇవ్వడం జరిగింది. విరిగిన స్తంభాలు మరియు చెడిపోయిన ట్రాన్స్ఫార్మర్లు విలువ సుమారు 4 నుంచి 5 లక్షల వరకు ఉంటుందని ఏడీఈ తెలిపారు. రాత్రంతా విరామం లేకుండా శ్రమించిన విద్యుత్ శాఖ సిబ్బందిని మండల ప్రజలు, ప్రజా ప్రతినిధులు ప్రశంసించారు.

**విద్యుత్ వినియోగదారులు అప్రమత్తంగా ఉండాలి.....**

గాలి దుమ్ములు వర్షాల నేపథ్యంలో విద్యుత్ వినియోగదారుల అప్రమత్తంగా ఉండాలని ఏడిఈ బి వెంకటరత్నం తెలిపారు. విద్యుత్ ప్రమాదాల బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఎక్కడైనా వైర్లు తెగిపడిన స్తంభాలు విరిగిన వాటికి దూరంగా ఉండి వెంటనే విద్యుత్ శాఖ సిబ్బందికి తెలిపి ప్రమాదాలు జరగకుండా ఉండేలా సిబ్బందికి సహకరించాలని కోరారు.

## జై బాపు జై భీమ్ జై సంవిధాన్ పై అవగాహన కార్యక్రమం






**ఎమ్మెల్యే జారె ఆదినారాయణ**

**దమ్మపేట, ఏప్రిల్ 8(నినాదం న్యూస్):** మండల పరిధిలోని గండుగులపల్లి గ్రామంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జై బాపు జై భీమ్ జై సంవిధాన్ పై అవగాహన కార్యక్రమాన్ని మంగళవారం నియోజకవర్గ ఇంచార్జ్ ప్రమోద్ కుమార్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమలో స్థానిక శాసనసభ్యులు జారె ఆదినారాయణ మాట్లాడుతూ భారతదేశపు స్వాతంత్ర్య పోరాటంలో మహాత్మా గాంధీ చూపిన అహింసా మార్గం డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ రాజ్యాంగ నిర్మాణంలో చేసిన విశేష కృషి మరియు మన రాజ్యాంగం అందించిన సమానత్వం న్యాయం వంటి విలువలను గౌరవించేందుకు భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ జై బాపు జై భీమ్ జై సంవిధాన్ అనే ఉద్యమాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రారంభించిందని అయన పేర్కొన్నారు. ఈ ఉద్యమం ద్వారా మహాత్మా గాంధీ శాంతి సందేశం అంబేద్కర్ సామాజిక న్యాయం కోసం చేసిన పోరాటం మరియు మన రాజ్యాంగంలోని విలువలను ప్రజలకు చేరవేయడం కాంగ్రెస్ పార్టీ నాయకులు లక్ష్యంగా భావించాలన్నారు. జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమం దేశవ్యాప్తంగా పాదయాత్రలు గ్రామస్థాయి, బ్లాక్ స్థాయి, జిల్లాస్థాయి, రాష్ట్రస్థాయిలో ర్యాలీల ద్వారా కొనసాగించి ప్రజలకు అవగాహన కల్పించడం కాంగ్రెస్ పార్టీ ప్రధాన లక్ష్యమన్నారు. ప్రస్తుత రాజకీయ పరిస్థితుల్లో కొన్ని శక్తులు మన రాజ్యాంగాన్ని స్వాతంత్ర్య సమరయోధులను అవమానిస్తున్నాయని, అలాంటి పరిస్థితుల్లో మనందరం ఐక్యంగా నిలిచి ఈ ఉద్యమంలో పాలుపంచుకొని రాజ్యాంగ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కట్టుబడి ఉండాలన్నారు. ఈ సందర్భంగా జై బాపు జై భీమ్ జై సంవిధాన్ ఉద్యమంలో భాగస్వామ్యం కావాలని నియోజకవర్గ ప్రజలకు పిలుపునిచ్చారు. మన రాజ్యాంగాన్ని రాజ్యాంగ విలువలను రక్షించేందుకు ప్రతి ఒక్కరి సహకారం అవసరముందని తెలిపి సంబంధిత సభ్యులతో ప్రతిజ్ఞ చేయించి కరపత్రాలను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ఐదు మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దారం గోవింద రెడ్డి, తాండ్ర ప్రభాకర్ రావు, వనమా గాంధీ, మద్దిశెట్టి సత్యప్రసాద్, తుమ్మా రాంబాబు, జై బాపు జై భీమ్ జై సంవిధాన్ అభియాన్ మండల కోఆర్డినేటర్ లు వీరాపురం రామలక్ష్మణ్ రావు, నాగాసీతారాములు, సురేష్ నాయక్, మంగీలాల్ నాయక్, పసుపులేటి వీరబాబు, సోషల్ మీడియా కోఆర్డినేటర్ లు పాల్గొన్నారు.

## నిరుద్యోగుల కోసమే రాజీవ్ యువ వికాసం

**నూతనకల్ ఏప్రిల్ 8నినాదం న్యూస్:** నిరుద్యోగ యువత ఆర్థికంగా అభివృద్ధి చెందాలనే ఉద్దేశంతో ప్రభుత్వం రాజీవ్ యువ వికాస పథకం ప్రారంభించిందని ఎంపీడీవో సునీత అన్నారు. మీ సేవలో రాజీవ్ యువ వికాసం ఆన్లైన్ దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులు ప్రజా పాలన కేంద్రం ఎంపీడీవో కార్యాలయంలో ఇవ్వాలన్నారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ, బిసి మైనారిటీ ఇతర వెనుకబడిన తరగతుల నిరుద్యోగ యువత ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు ఈ పథకం ద్వారా చేయూత అందించడం జరుగుతుందన్నారు. అర్హులైన వారు ఈనెల 14వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.

## మంద కృష్ణ మాదిగను సన్మానించిన ఆకినపల్లి శిరీష



**జమ్మికుంట, ఏప్రిల్ 8 (నినాదం న్యూస్):** లక్షల డప్పులు వేల గొంతుల సాంస్కృతిక కార్యక్రమం కోసం విలువైన సమయం వెచ్చించి ఎంతో శ్రమించిన కళా నేతలందరి తో పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ ఆత్మీయ సమావేశం హైదరాబాద్ శివారులో గల మేడ్చల్ మండలంలోని నూతనకల్ గ్రామ పరిధిలోని ఒక ఫామ్ హౌస్ లో జరగగా వారిని మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించిన హుజూరాబాద్ నియో జకవర్గం ఇంచార్జ్ ఆకినపల్లి శిరీష. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ఎస్సీ వర్గీకరణ బిల్లు కోసం అలుపెరుగని పోరాటం చేసిన దళిత జాతి ముద్దుబిడ్డ పద్మశ్రీ మందకృష్ణ మాదిగ సేవలు చిరస్మరణీయమని ఆయన సాధించిన విజయం గొప్పదని ఆమె ఈ సందర్భంగా పేర్కొన్నారు. దళితుల ఆత్మ గౌరవాన్ని నిలబెట్టిన మందకృష్ణ మాదిగ ను కలిసి సన్మానించడం తన అదృష్టంగా భావిస్తున్నానని ఆమె ఈ సందర్భంగా అన్నారు.

కార్యమానికి హుజూరాబాద్ డివిజన్ ఇన్చార్జిగా వ్యవహరించిన శిరీష గారు పాల్గొని ,గత 30 సంవత్సరాలుగా ఎస్సీ వర్గీకరణ కోసం పోరాటం చేసి వర్గీకరణ సాధించిన మందకృష్ణ గారిని ఘనంగా సన్మానించి ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు.

# కల్యాణలక్ష్మి చెక్కులను త్వరగా లబ్దిదారులకు ఇవ్వండి

- రీల్స్ కాకుండా రియల్ లైఫ్ లోకి కౌశిక్ రెడ్డి రావాలి.....
- ప్రజా సమస్యలు గాలికి వదిలేసిన ఎమ్మెల్యే
- చెక్కులు పంచక పోతే లబ్దిదారులు మండల ఆఫీస్ కి వెళ్ళండి
- హుజురాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ ప్రణవ్



కమలాపూర్ మండలం ఉప్పల్ గ్రామంలో బీఆర్ఎస్, బిజెపి పార్టీల నుండి భారీ సంఖ్యలో కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. ఈ సందర్భంగా వారికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

**జమ్మికుంట, ఏప్రిల్ 8 (నినాదం న్యూస్):** కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ విషయంలో ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి లబ్దిదారులను ఇబ్బంది పెడుతున్నారని,చెక్కులు వచ్చి నెల రోజులు అయినా ఇంకా వాటిని లబ్దిదారులకు పంపిణి చేయడం లేదని ఆరోపించారు హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్. అనంతరం వారు మీడియాతో మాట్లాడుతూ హుజురాబాద్ నియోజకవర్గంలోని జమ్మికుంట, హుజురాబాద్, వీరవంక, కమలాపూర్, ఇల్లందకుంట మండలాల్లో కళ్యాణి లక్ష్మి చెక్కులను సరిగ్గా డేట్ అయిపోయే ముందు రోజు చెక్కులు లబ్దిదారులకు పంచుతున్నారని, నియోజకవర్గం మొత్తంలో సుమారు 200 పైచిలుకు చెక్కులు మండల తాసిల్దార్ కార్యాలయంలో వచ్చి ఉన్నాయని పేదలకు పంపిణీ చేసే చెక్కులు పంపిణీ చేయకుండా ఇబ్బందులకు గురి చేయడం కౌశిక్ రెడ్డికి తగదని అన్నారు. ఇదే పద్ధతిని కొనసాగిస్తే లబ్దిదారులు స్వయంగా స్థానిక మండల స్థాయి కార్యాలయానికి వెళ్లి చెక్కులను తీసుకోవాలని, అధికా రులు వారికి సహకరించాలని కోరారు.నెలరోజుల క్రితం వచ్చిన చెక్కులను పంపిణీ చేయడానికి కూడా కౌశిక్ రెడ్డికి సమయం సరిపోవడం లేదని,రీల్స్ చేయడంలో ఉన్న దృష్టి ప్రజా సమస్యల పరిష్కారంలో కూడా ఉండాలని అన్నారు.రీల్స్ లైఫ్ లో కాకుండా రియల్ లైఫ్ లోకి కౌశిక్ రెడ్డి రావాలని కోరారు.

రాజకీయాలు పక్కన పెట్టీ చెక్కుల పంపిణీ త్వరగా చేయాలని కోరారు.

నినాదం
తెలంగాణ ప్రాంతీయం
బుధవారం । తెలంగాణ
9 ఏప్రిల్ 2025
www.ninadam.co.in


# అంబేద్కర్‌ను అవమానిస్తున్న బీజేపీ నేతలు

- రామంతాపూర్‌లో జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ అభియాన్ ర్యాలీ
- రాజ్యాంగ విలువలను పాటించని బీజేపీ విభజన మత రాజకీయాలు చేస్తుంది
- ఉప్పల్ నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ మందుముల పరమేశ్వర్ రెడ్డి






**మేడ్చల్ మల్కాజిగిరి ప్రతినిధి, ఏప్రిల్08, (నినాదం న్యూస్):** రాష్ట్రంలో అమలు చేస్తున్న సన్నబియ్యం పథకం పేదలకు వరంగా మారిందని పలువురు కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి పేదల పక్షపాతిగా సన్న బియ్యం పథకాన్ని ప్రవేశ పెట్టి అమలు చేస్తున్నారని తెలిపారు. బిఆర్ అంబేద్కర్ ను అవమానించేలా పార్లమెంటులో హెూంమంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలకు రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా సోమవారం రామంతాపూర్‌లోని వెంకట్‌రెడ్డినగర్‌లో ర్యాలీ నిర్వహించారు. ఉప్పల్ నియోజకవర్గం కార్యక్రమ కో ఆర్డినేటర్ శోభారాణి, నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్‌రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడారు. భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్‌ను, మన రాజ్యాంగాన్ని అవమానిస్తూ బీజేపీ, దాని అనుబంధ సంస్థలు దాడులు చేస్తున్నాయని గుర్తు చేశారు. ఈ దాడులను క్షేత్రస్థాయి నుంచే తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. రాజ్యాంగాన్ని కాపాడుకుంటూ అంబేద్కర్‌ను గౌరవించాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు.

రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యంలో ప్రజాపాలన నడుస్తుందన్నారు. యువ వికాసం వంటి పథకాలు నిరుద్యోగులకు వరంగా మారుతాయన్నారు. అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డుల అందేలా ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. కార్యక్రమంలో హబ్సిగూడ, రామంతాపూర్ ,చిల్కానగర్ ,ఉప్పల్ డివిజన్ సీనియర్ నాయకులు ,కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## చిన్న కాళేశ్వరం పనులపై గ్రామసభ



**మహాదేవపూర్ ఏప్రిల్ 8, ( నినాదం న్యూస్):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం లో జరుగుతున్న చిన్న కాళేశ్వరం పనులపై మంగళవారం బ్రాహ్మణపల్లి లో ప్రత్యేక గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా డిప్యూటీ తహసిల్దార్ కృష్ణ ప్రాథమిక ప్రకటన లోని అంశాలను రైతులకు వివరించారు. కాగా ఈ ప్రకటనలో కొంతమంది రైతులు తమ అభ్యంతరాలు తెలియజేయగా వారి యొక్క దరఖాస్తులను స్వీకరించారు. కాలేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ లో భూములు కోల్పోతున్న వారి వివరాలను తెలియజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ డి సి కార్యాలయ తహసిల్దార్ షఫీ, డిప్యూటీ తాసిల్దార్ గంగాధర్, ఇరిగేషన్ ఏ ఈ ఈ భరత్ ఆనంద్, సీనియర్ అసిస్టెంట్ సౌభాగ్యవతి, జూనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్, రాజబాపు, పంచాయతీ కార్యదర్శి సమ్మయ్య తోపాటు గ్రామస్తులు మరియు రైతులు పాల్గొన్నారు.

## లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ



వనపర్తి ప్రతినిధి, ఏప్రిల్ 8 (నినాదం న్యూస్) వనపర్తి జిల్లా కేంద్రంలోని గాంధీ నగర్ 19వ వార్డుకు చెందిన పలువురు లబ్ధిదారులకు మాజీ కౌన్సిలర్ చంద్రకళ, ఎల్ఐసి కృష్ణ యాదవ్ సీఎంఆర్ఎఫ్ చెక్కులను మంగళవారం పంపిణీ చేశారు. వార్డులోని చిలుక అరుణ లక్ష్మికి రూ. 22,500, రషీదా బేగం కు రూ. 15,500, జంగిడి బాలమ్మకు రూ. 6000, ఆఫ్షన్ బేగం కు రూ. 8000 వేల చెక్కులను వారికి అందజేశారు. వార్డు లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు మంజూరు చేసినందుకు ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డికి మాజీ కౌన్సిలర్ చంద్రకళ, ఎల్ఐసి కృష్ణ యాదవ్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు కాంగ్రెస్ నాయకులు తిరుపతి నాయక్, ప్రవీణ్ సాగర్, సాయి చింతల, శేఖర్, బీసం తిరుపతయ్య, అజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## 756 గ్రాముల గంజాయి పట్టివేత



**జిన్నారం/పటాన్ చెరు ఏప్రిల్ 8 (నినాదం న్యూస్)**

పటాన్ చెరు పట్టణంలో ఒక వ్యక్తి వద్ద నుండి గంజాయిని ఎక్సైజ్ అధికారులు పట్టుకున్నారు. అసిస్టెంట్ కమిషనర్ ప్రొహిబిషన్, ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ మెదక్ డివిజన్ శ్రీనివాస్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. అక్రమంగా గంజాయి అమ్ముతున్నట్లు నమ్మదగిన సమాచారం మేరకు మంగళవారం పటాన్ చెరు పట్టణంలోని గోకుల్ నగర్ లో ఒక ఇంటి లోపల గంజాయి అమ్ముతున్నారన్న సమాచారం మేరకు ఎక్సైజ్ అధికారులు దాడులు నిర్వహించారు. ఈ తనిఖీలలో ఇంటి లోపల మొత్తం బరువు (756) గ్రాములతో ఒక వ్యక్తి పట్టుబడ్డాడని తెలిపారు. పట్టుబడిన వ్యక్తి నుండి ఒక మొబైల్ ఫోను సీజ్ చేసినట్టు అధికారులు తెలిపారు. సదరు పట్టుబడిన వ్యక్తి లాలన సహాని (45) అని, బీహార్ రాష్ట్రానికి చెందిన వాడని, ప్రస్తుతం అతను మేస్త్రీగా పనిచేస్తూ బీహార్ లో గంజాయి కొని ఇక్కడ అధిక ధరకు అమ్ముతున్నట్లు అధికారులు తెలిపారు. లాలన సహాని అరెస్ట్ చేసి రిమాండ్ తరలించినట్లు ఎక్సైజ్ అధికారులు తెలిపారు. ఈ తనిఖీలో సీఐ బి.గాంధీ నాయక్, ఎస్ఐ బి.యాదయ్య, హెడ్ కానిస్టేబుల్ ఎండీ.అలీమ్, డి.సతీస్ మోహన్, కానిస్టేబుల్ కరీమా, జె.ప్రహ్లాద్ రెడ్డి, తదితరులు ఉన్నారు.

## మ్యారామ యాడీ పల్లకి యాత్రను విజయవంతం చేయండి

- గిరిజన భక్తులు అధికంగా పాల్గొనండి
- రాష్ట్ర లైవ్ సమన్వయకర్త జాదవ్ రమేష్ నాయక్



**డోర్నకల్/మరిపెడ ఏప్రిల్ 08(నినాదం న్యూస్):** సప్త భవాని మాతలు 6 గురు జాతి గురువులు కొలువు అయి నిత్య పూజలు అందుకుంటూ(భోగ్ ధప్కార్) అనేపురం రెవెన్యూ గ్రామం లో వెంకట్ తండా లో ఆది వాసి గిరిజన లంబాడీల గోర్ ధాం అయిన రాజ్ గడ్ నుండి పల్లకి యాత్ర మొదలు అయి అనేపురం స్టేజ్ మీదుగా మరిపెడ బంగ్లా పట్టణం కాకతీయ తోరణం మీదుగా మరిపెడ మున్సిపాలిటీ కార్యాలయం నుండి భావసింగ్ బావ మాకుల క్షేత్రంలో నూతనంగా నిర్మించిన మ్యారామ యాడి దేవాలయం వరకు కొనసాగుతుంని లంబాడీల ఐక్య వేదిక రాష్ట్ర ముఖ్య సమన్వయ కర్త జాదవ్ రమేష్ నాయక్ తెలిపారు. భావసింగ్ బావ్ మాకుల క్షేత్రంలో నూతనంగా నిర్మించిన దేవాలయంలో కొలువు అవబోతున్న జగజ్జనని మ్యారామ యాడీ లేదా దండి మ్యారామ యాడి లేదా దేశ ప్రధాని నరేంద్ర మోడీ కి ఇష్టము అయిన దేవత పోహ్రాదేవి జగదంబ మాత పేరు మీద తెలంగాణ రాష్ట్ర లో 40 లక్షల మంది కొలిచే అమ్మ వారు, భారత దేశం మొత్తం మీద 18 కోట్ల మంది కొలిచే అమ్మ వారు ప్రపంచం లో 60 దేశాలలో పూజలు అందుకునే అమ్మ వారు కొలువు అవుతున్న సందర్భంగా రాజ్ ఘడ్ నుండి పల్లకి మీద సద్గురువు భావసంగ్ మహారాజ్,జగజ్జనని మ్యారామ యాడీ,మరియు సద్గురువు సేవా లాల్ మహారాజ్ ,సద్గురువు హాతీరామ్ మహారాజ్ లా చిత్ర పటాలతో పల్లకి యాత్ర జరుగుతుంది అని తెలియ చేసారు. ఈ యాత్రకు మహబూబాబాద్,ఖమ్మం,భద్రాద్రి కొత్తగూడెం, సూర్యాపేట,నల్గొండ, వరంగల్ నుండి భక్తులు పాల్గొని పల్లకి యాత్రను విజయవంతం చేయబోతున్నారు అని తెలిపారు. ఈ యాత్ర కనీసం యాభై బండ్లతో పల్లకి వాహనంతో బయలు దేరుతుంది అని లంబాడీల ఐక్య వేదిక రాష్ట్ర ముఖ్య సమన్వయ కర్త జాదవ్ రమేష్ నాయక్ తెలిపారు.

## కొన్నూరులో అంబలి కేంద్రాన్ని ప్రారంభించిన రాచాల



**వనపర్తి ప్రతినిధి, ఏప్రిల్ 8 (నినాదం న్యూస్) :** వనపర్తి జిల్లా మదనాపూర్ మండలం కొన్నూరు గ్రామంలో బీసీ పొలిటికల్ జెఎసి జిల్లా ఉపాధ్యక్షులు గూడుషా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అంబలి కేంద్రాన్ని మంగళవారం స్టేట్ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా రాచాల మాట్లాడుతూ వేసవి కాలంలో ప్రజల దాహార్తి తీర్చేందుకు గూడూషా అంబలి కేంద్రాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. మండుతున్న ఎండల నుంచి ప్రజలు ఉపశమనం పొందేందుకు అంబలి కేంద్రాలు ఎంతగానో ఉపకరిస్తాయని, ప్రజలు వీటిని ఉపయోగించుకోవాలని సూచించారు. గ్రామానికి విచ్చేసిన సందర్భంగా రాచాలను శాలువా, పూలమాలతో గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బీసీ పొలిటికల్ జెఎసి జిల్లా ఉపాధ్యక్షులు గూడుషా, రాష్ట్ర కార్యదర్శి వివి గౌడ్, మండల అధ్యక్షులు మహేందర్ నాయుడు, మండల కన్వీనర్ నరసింహ యాదవ్, కొత్తకోట మండల అధ్యక్షులు అంజన్న యాదవ్, వనపర్తి పట్టణ అధ్యక్షులు దేవర శివ, ఆర్టీఐ విభాగం ఉపాధ్యక్షులు రాఘవేందర్ గౌడ్, చెలిమిల్ల రామన్ గౌడ్, శేఖర్, గ్రామస్తులు బాలేమియా, కుర్మయ్య, ఖాజా, మొగులయ్య, మురళి, మహేష్, పెంటన్న, శివ, బాలరాజు, రవి తదితరులు పాల్గొన్నారు

## కార్పొరేట్ బ్యాంక్‌లకు ఆదర్శంగా కేంద్ర సహకార బ్యాంక్ సేవలు

**అంతర్జాతీయ సహకార సంవత్సరం 2025కి స్వాగతం పలికిన కేంద్ర సహకార బ్యాంక్ చైర్మన్ కొండూరి రవీందర్ రావు**



**కరీంనగర్, ఏప్రిల్ 8(నినాదం న్యూస్):**

కరీంనగర్ డిస్ట్రిక్ట్ కోఆపరేటివ్ సెంట్రల్ బ్యాంక్ లిమిటెడ్ కరీంనగర్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో చైర్మన్ కొండూరు రవీందర్ రావు మాట్లాడుతూ కి ఫైనాన్సియల్ పార్టిక్యూలర్స్ ని ప్రవేశపెట్టడం జరిగింది. మొత్తం వ్యాపారం రూ. 6500 కోట్ల నుండి రూ. 7300 కోట్లకు పెరిగింది, రూ. 800 కోట్ల వృద్ధి (12.40%),డిపాజిట్లు 12.60% వృద్ధితో రూ. 2530 కోట్ల నుంచి రూ. 2850 కోట్లకు పెరిగాయని,రుణాలు 12.20% వృద్ధితో రూ. 3972కోట్ల నుంచి రూ. 4458కోట్లకు పెరిగాయి,షేర్ క్యాపిటల్ ఫారమ్ రూ. 188.68 కోట్లకు 216.12 కోట్లకు పెరిగింది, పంట రుణాలు రూ. 1515కోట్లు పంపిణీ చేయబడ్డాయి, దీర్ఘకాలిక రుణాలు రూ. 288 కోట్లు పంపిణీ చేయబడ్డాయి,గృహ రుణాలు రూ. 152 కోట్లు,విద్యా రుణాలు రూ. 61కోట్లు పంపిణీ చేయబడ్డాయి, సెల్ఫ్ హెల్ప్ గ్రూప్స్ రుణాలు రూ. 223కోట్లు పంపిణీ చేయబడ్డాయి,రుణాల రికవరీ శాతం 98%,స్థూల న పి ఏ ల శాతం 0.73% నుండి 0.54%కి తగ్గింది. 18 బ్రాంచ్‌లు 100% లోన్‌లను రికవరీ చేశాయని చెప్పారు. నాలుగు శాఖలు ఒక మీరిన లోన్ ఖాతాను మాత్రమే మిగిల్చాయి, (2) (4) బ్రాంచ్‌లలో లోన్ ఖాతాలు. స్థూల లాభం .100%ఖతీ% నుండి రూ. 119%ఖతీ%కి పెరిగింది. 131 పీఏసీఎస్‌లలో 128 పీఏసీఎస్‌లు లాభాల్లో ఉన్నాయి. పిఏసిస్ వద్ద 60000 ఎం టీ గోడౌన్ సామర్థ్యం సృష్టించబడింది. అన్ని డిజిటల్ సేవలు అంటే యూపీఐ, మొబైల్ యాప్, ఐ ఎం పి స్, నెఫ్ట్/ర టీజీస్ సౌకర్యాలు అందించబడతాయి. బీమా సౌకర్యం అందుబాటులో సేఫ్ లాకర్స్ సౌకర్యం అన్ని శాఖలలో అందుబాటులో ఉంది. 2025-26 కోసం లక్ష్యాలు డిపాజిట్లు రూ. 3600%ఖతీ%, రూ. 5400 కోట్లు,వ్యాపారం రూ. 9000 కోట్లు, పంట రుణాలు- రూ. 600 కోట్లు, రుణాలు రూ. 350కోట్లు,ఎస్‌హెచ్‌జి రుణాలు -రూ. 300 కోట్లు,గృహ రుణాలు - రూ. 175 కోట్లు, విద్యా రుణాలు- సహకార సంఘాల అభివృద్ధికి తన మద్దతు కోసం కూడా గత సంవత్సరాల్లో మాదిరిగానే %ూాజూ%తో వరి సేకరణ కేంద్రాన్ని కొనసాగించాలని జిల్లా అడ్మిన్‌ను అభ్యర్థించడం. అద్భుతమైన విజయాన్ని అందించినందుకు జిల్లా అడ్మిన్, కరీంనగర్ డెయిరీ ముల్కనూర్ సొసైటీ, మా అనుబంధ సంఘాలు, కస్టమర్లు, రైతు సంఘం బ్యాంకు ఉద్యోగులకు ప్రత్యేక ధన్యవాదాలు. తెలిపారు. కేంద్ర హెూం వ్యవహారాలు, సహకార మంత్రి అమిత్ షా నుండి 2023-2024తో సహా (8) సంవత్సరాల పాటు జాతీయ స్థాయి ఉత్తమ పనితీరు డీసీసీబీ అవార్డును బ్యాంక్ అందుకుందన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ పి. రమేష్,డైరెక్టర్స్ రామచంద్ర రావు,శ్రీనివాస్, మోహన్ రావు, కమలాకర్, సురేందర్, మోహన్ రెడ్డి, స్వామి రెడ్డి తిరుపతిరెడ్డి,సీఈఓ సత్యనారాయణ, డీజీఎం ఏజీఎం, మేనేజర్లు పాల్గొన్నారు.

## కృష్ణవేణిలో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే






**గోదావరిఖని ఏప్రిల్ 08 (నినాదం న్యూస్):** మంగళవారం గ్రాడ్యుయేషన్ డే పురస్కరించుకొని కృష్ణవేణి పాఠశాల ఆధ్వర్యంలో గోదావరిఖనిలోని బృందావన్ గార్డెన్ లో గ్రాడ్యుయేషన్ డే యూకేజీ, ఐదవ తరగతి విద్యార్థులచే కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది. ముందుగా కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన మంజుల శ్రీనివాస్ రెడ్డి ని పాఠశాల పూర్వ విద్యార్థులు ఎం శ్రీనివాస్ (కెనడా), సాయి గణేష్ ఏం బి బి ఎస్ మంథని, కె సాయి చంద్ (ఏ ఇ పోలీస్ హౌసింగ్ బోర్డు,మనోజ్ (ఆర్ టీవీ యాంకర్,సన్మానించడం జరిగింది. స్నాతకోత్సవం ప్రాముఖ్యత గురించి మంజుల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ తమ విద్యా ప్రయాణంలో తమకు మద్దతు ఇచ్చి ప్రోత్సహించిన వారి కుటుంబం, స్నేహితులు మరియు మార్గదర్శకు లకు కృతజ్ఞతలు తెలిపే సందర్భంతో ముడిపడి ఉన్న రోజు అని తెలిపినారు. ఈ గ్రాడ్యుయేషన్ డే విద్యార్థుల విజయంలో వారి సహకారాన్ని మరియు వారు పోషించిన పాత్రను గుర్తించే రోజు కాబట్టి ఈ గ్రాడ్యుయేషన్ డే ను చిన్నారులచే నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో చిన్నారులు ఆటపాటలతో సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించడం, చిన్నారులను గ్రాడ్యుయేషన్ డే సందర్భంగా వారికి పురస్కారాలను కూడా అందించడము జరిగింది..కార్యక్రమం చివరగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయ బృందమును అభినందించడం జరిగింది.

## నిద్రిస్తున్న ఇద్దరు వ్యక్తుల పై దూసుకెళ్లిన కారు

**జమ్మికుంట, ఏప్రిల్ 8 ( నినాదం న్యూస్):** జమ్మికుంట పట్టణంలో సోమవారం రాత్రి నిద్రిస్తున్న ఇద్దరు వ్యక్తుల పై కారు దూసుకెళ్లి కాళ్ళు విరిగిన ఘటన చోటు చేసుకుంది.. పట్టణ సీఐ వరగంటి రవి తెలిపిన వివరాల ప్రకారం జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని మోతుకులగూడెం గ్రామానికి చెందిన గాదే మణిదీప్ కి చెందిన ఉనుక లారీలతో వ్యాపారం చేసుకుంటూ ఉండగా తన వద్ద గత రెండు సంవత్సరాలుగా పనిచేస్తున్న సుమన్ కుమార్ మహత్, పవిత్ర మాజీ డ్రైవర్లు లారీలని పక్కకి ఆపుకొని మడిపల్లి రోడ్డులో గల ఆదిత్య కాటన్ ఇండస్ట్రీస్ ఎదురుగా నిద్రిస్తున్న సమయంలో రాత్రి పదిన్నర గంటలకి మోతుకులగూడెం చెందిన పొన్నగంటి సాత్విక్ కారులో అతివేగంగా, అజాగ్రత్తగా వచ్చి నిద్రిస్తున్న సుమన్ కుమార్, పవిత్ర మాజీ వారి కాళ్లపై నుండి కారుని పోనివ్వగా వారికి ఇద్దరికీ కాళ్లు విరిగి రక్త గాయాలైనాయని పోలీస్ స్టేషన్ కి వచ్చి పిర్యాదు చేయగా సాత్విక్ పై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

## సన్న బియ్యం లబ్ధిదారుల ఇంట్లో భోజనం చేసిన కోలన్ హన్మంత్ రెడ్డి



**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 8 (నినాదం న్యూస్) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ ప్రగతి నగర్ సైదప్ప బస్తిలో సన్న బియ్యం లబ్ధిదారలు సార్ల ఉమామహేశ్వరి లక్ష్మణ్ దంపతుల ఇంట్లో వారి కుటుంబ సభ్యులతో కలిసి కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి సహపంతి భోజనం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేశంలోనే తొలిసారిగా రేషన్ దుకాణాలలో సన్న బియ్యం ఇచ్చిన ఘనత తెలంగాణ రాష్ట్ర ఆహార, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సారథ్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి దక్కిందని పేర్కొన్నారు. రేషన్ దుకాణాల ద్వారా సన్న బియ్యం పంపిణీ తో పేద మధ్యతరగతి కుటుంబాలలో ఆనందం వెల్లువిరిస్తుందని వాపోయారు. ఇదివరకు ఇచ్చిన దొడ్డు బియ్యం 90 శాతం మంది వాటిని తక్కువ ధరకు అమ్ముకొని దుకాణాలలో కిలో 40 నుండి 50 రూపాయలు పెట్టి కొని తినేవారని నేడు ఆ సమస్య పూర్తిగా సమస్య పోయిందని కొలను హనుమంత రెడ్డి వివరించారు. ఈ కార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షులు దమ్మని శ్రావణ్ కుమార్ ముదిరాజ్, నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు కోలన్ రాజశేఖర్ రెడ్డి, బహదూర్ పల్లి మాజీ సర్పంచ్ మైసిగారి శ్రీనివాస్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు కోలన్ జీవన్ రెడ్డి, సిద్ధనోళ్ల సంజీవ రెడ్డి, మల్లికార్జున్, డివిజన్ అధ్యక్షులు లాయక్, గణేష్, గఫ్ఫార్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## భూములకు పట్టా, పాసు బుక్కులు ఇవ్వాలి



**నర్సంపేట, ఏప్రిల్ 8(నినాదం):** చెన్నారావుపేట మండలం లింగగిరి గ్రామంలో 356 సర్వే నెంబర్ గల గుడిసెలు వేసుకున్న భూములకు పట్టాలు పాస్ బుక్స్ ఇవ్వాలని సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జి నాగయ్య అన్నారు. చెన్నారావుపేట మండల కేంద్రంలో తాసిల్దార్ ఆఫీస్ ముందు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం ధర్నా చేయడం జరిగింది. అనంతరం ముఖ్యఅతిథిగా వచ్చిన సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జి నాగయ్య పాల్గొని మాట్లాడుతూ చెన్నారావుపేట మండలం పరిధిలో ఉన్నటువంటి చెన్నరావుపేట నెంబర్ వన్ కాలనీ, ఖాదర్ పేట, జోజిపేట , లో ఉన్న 356 సర్వేనెంబర్ గల భూములకి పట్టాదారు పాస్ బుక్స్ ఇవ్వాలని గత 50 సంవత్సరాల నుండి రైతులు భూమిపై కాస్తు చేసుకుంటున్నప్పటికిని ఇప్పటివరకు రైతులకు పట్టాదార్ పాస్ బుక్కులు ఇవ్వకపోవడం చాలా విడ్డూరంగా ఉందన్నారు. భూములకుపట్టాలేక ,రైతుబంధు ,రైతు భరోసా రుణమాఫీ, క్రాఫ్ లోన్లు , రావడం లేదని అని మండిపడ్డాడు. 1971లో ఇందిరాగాంధీ హయాంలో రైతులకు బావులు తవ్వించి, ఎడ్ల బండ్లు ఇచ్చారని 1991, 2001, 2005 ఈ యొక్క భూములు అ సైడ్ చేయబడ్డాయన్నారు. లావును పట్టగా ఉన్నాయని అన్నారని తెలిపారు. లింగగిరి లో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో వేసిన గుడిసెలకు పట్టాలు ఇవ్వాలని, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కట్టించాలని నాగయ్య డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఈసం పెల్లి బాబు, కోరబోయిన కుమారస్వామి, ఏరియా కమిటీ కార్యదర్శి నమిండ్ల స్వామి, పరికి మధుకర్, చెన్నారావుపేట మండల నాయకులు జన్ను రమేష్, ఏరియా కమిటీ సభ్యులు బిల్లా భూపాల్ రెడ్డి, జనార్దన్ రెడ్డి, అబ్బ దాసి అశోక్, చేనురు యాకయ్య, రాజు, మొర్రి శ్రీను,రైతులు తదితరులు పాల్గొన్నారు.

## గైర్హాజరు సింగరేణి కార్మికులకు కౌన్సిలింగ్



**భూపాలపల్లి, ఏప్రిల్ 8 (నినాదం న్యూస్):** భూపాలపల్లి ఏరియాలోని ఆయా గనులలో విధులు నిర్వహిస్తూ డ్యూటీలు సరిగా చేయని సింగరేణి కార్మికులకు మంగళవారం స్థానిక జీఎం కార్యాలయంలో జిఎం ఏనుగు రాజేశ్వర్ రెడ్డి కౌన్సిలింగ్ నిర్వహించారు. 2022 సంవత్సరం నుండి 2024 సంవత్సరం వరకు ఏదైనా ఒక సంవత్సరం లో 100 అంతకంటే తక్కువ మస్టర్లు చేసిన మరియు 01.01.2025 నుండి 21.02.2025 వరకు 48 మస్టర్లకు తక్కువ చేసిన ఉద్యోగులను కౌన్సెలింగ్ నకు పిలవగా ఏరియా లో 364 మంది ఉద్యోగులు ఉన్నారు. మొత్తం 364 మందికి గాను 99 మంది ఇట్టి కౌన్సెలింగ్ నకు హాజరు అయ్యారు. ఈ సందర్భంగా జనరల్ మేనేజర్ ఏనుగు రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ సక్రమంగా ఉద్యోగం చేసుకోవాలని, ఉద్యోగం చేయడం వలన వ్యక్తిగతంగా, కుటుంబానికి ఆర్థిక స్వాతంత్రం ఉంటుందని, మరియు సమాజం లో తగు గౌరవం దక్కుతుందని తెలిపారు. అంతేగాక ఉద్యోగం చేసుకుంటూ కుటుంబాన్ని, సింగరేణి సంస్థ అభివృద్ధికి తోడ్పడాలని కోరారు. ఈ కౌన్సెలింగ్ నకు ఏరియా కవీంద్ర- ఎస్.ఓ.టు జి.ఎం, జోతి - ఏ.జి.ఎం.(ఐ.ఇ), కావూరి మారుతి-పర్సనల్ మేనేజర్, మురలి మోహన్ %-% ఏరియా సెక్యూరిటి ఆఫీసర్,గుండు రాజు - డి.వై.పి.ఎం., పి.శ్రవణ్ కుమార్-సీనియర్ పి.ఓ, ఆయా గనుల సంక్షేమాధికారులు, యూనియన్ నాయకులు మోటపలుకుల రమేశ్-ఏఐటియూసి నాయకులు, బెత్తెల్లి మధుకర్ రెడ్డి %-% ఐఎన్‌టియూసి నాయకులు, సేవా కార్యదర్శి గుగ్గిళ్ల లక్ష్మి, ఉద్యోగులు, ఉద్యోగుల కుటుంబ సభ్యులు హాజరు అయ్యారు.

## నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

- మాజీ జెడ్పీ చైర్ పర్సన్ బడే నాగజ్యోతి

**ములుగు ప్రతినిధి, (నినాదం):** జిల్లాలో కురిసిన అకాల వర్షానికి నష్టపోయిన రైతులకు నష్టపరిహారం అందించి ఆదుకోవాలని మాజీ జడ్పీ చైర్ పర్సన్, నియోజకవర్గ ఇంచార్జ్ బడే నాగజ్యోతి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గోవిందరావుపేట మండలం కోటగడ్డ గ్రామాల రైతులతో కలిసి నష్టపోయిన పంట పొలాలను, దెబ్బతిన్న ఇండ్లను పరిశీలించారు. నష్టపోయిన ప్రతి రైతుకు ఎకరానికి రూ. 50వేల చొప్పున నష్టపరిహారం అందించాలని అన్నారు. వడగండ్ల వర్షంతో కూలిపోయిన ఇండ్లకు రూ. 5 లక్షల సాయం అందించాలని ప్రభుత్వాన్ని కోరారు, పలు గ్రామాలలో గాలి బీభత్సంతో దెబ్బతిన్న మొక్కజొన్న, వరి, మిర్చి, రైతులకు ప్రభుత్వం వెంటనే సాయం అందించాలని, వాతావరణ శాఖ ముందస్తు చర్యలు లేకపోవడంతో రైతులు భారీగా నష్టపోయారని ఆమె అన్నారు. రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, బిఆర్ఎస్ పార్టీ అండగా నిలిచి పోరాటం చేస్తుందన్నారు, ఇది రాజకీయాలు చేయాల్సిన సందర్భం కాదని మానవత దృక్పథంతో రైతులను ఆదుకోవాలని అన్నారు, ఈ కార్యక్రమంలో గోవిందరావుపేట మండల అధ్యక్షుడు లకావత్ నరసింహ నాయక్, పిన్నింటి మధుసూదన్ రెడ్డి, పూర్ణచందర్, మల్లేష్ గౌడ్, ఐలయ్య, గడ్డం తిరుపతమ్మ, పాల్వాయి మల్లమ్మ, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు శిక్షణలు సద్వినియోగం చేసుకోవాలి

- తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ప్రోత్సహించాలి
- విద్యార్థులకు మెడల్స్, సర్టిఫికెట్స్ అందజేసిన కలెక్టర్
- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి




**కరీంనగర్, ఏప్రిల్ 8(నినాదం న్యూస్):** జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో వివిధ ప్రైవేట్ విద్యా సంస్థల సహకారంతో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ఇస్తున్న శిక్షణలను సద్వినియోగం చేసుకుని చదువులో రాణించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో అల్ఫోర్స్ విద్యాసంస్థ సహకారంతో వివిధ ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ఒలంపియాడ్ లో శిక్షణ ఇప్పించారు. ఈ పరీక్ష రాసి మెరిట్ సాధించిన విద్యార్థులకు మెడల్స్, సర్టిఫికెట్స్ ప్రదానోత్సవ కార్యక్రమం కలెక్టరేట్ ఆడిటోరియంలో మంగళవారం జరిగింది. ఒలంపియాడ్‌లో మెరిట్ సాధించిన 16 మంది ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు కలెక్టర్ చేతుల మీదుగా మెడల్స్, సర్టిఫికెట్లు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ,ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు వివిధ రంగాల్లో శిక్షణ ఇచ్చే విధంగా ప్రైవేటు యాజమాన్యాలతో గతంలో ఒప్పందం కుదుర్చుకున్నామని అన్నారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు సైతం అన్ని రంగాల్లోనూ రాణించాలన్న ఆలోచనతో ఈ కార్యక్రమం చేపట్టామని తెలిపారు. ఇందులో భాగంగా అల్ఫోర్స్ విద్యాసంస్థ 400 మంది ప్రభుత్వ విద్యార్థులకు ఒలంపియాడ్‌లో శిక్షణను ఇచ్చిందని తెలిపారు. వీరిలో 80 మంది మెరిట్ సాధించగా 16 మందికి మెడల్స్ వచ్చాయని తెలిపారు. మెరిట్ సాధించిన 80 మంది విద్యార్థులకు ఈనెల 24 నుండి మరో దఫా శిక్షణ ఉంటుందని తెలిపారు. విద్యార్థులు మంచి ఫలితాలు సాధించడం సంతృప్తినిస్తోందని అన్నారు. అవకాశం, వేదిక ఇస్తే ప్రభుత్వ పాఠశాలల్లోని ఎంతోమంది పిల్లలు విజయం సాధిస్తారని నిరూపితమైందని అన్నారు. ఈ వేసవిలో చేపట్టబోయే మరిన్ని శిక్షణ కార్యక్రమాలకు విద్యార్థులు హాజరై అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. విద్యార్థులను తల్లిదండ్రులు ప్రోత్సహించి శిక్షణకు పంపించాలని, వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేయాలని సూచించారు. అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల్లో టాలెంట్ ఉందని అన్నారు. వారికి అవకాశాలు ఇచ్చి ప్రోత్సహించాలని తెలిపారు. అల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ నరేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ విద్యార్థులకు ఎప్పుడూ చేయూతనిస్తామని అన్నారు. రానున్న ఐదేళ్లలో మరిన్ని శిక్షణలు చేపట్టి ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు మంచి అవకాశాలు వచ్చేలా చూస్తామని తెలిపారు. ఒలంపియార్డులో మెరిట్ సాధించిన 80 మందికి ఈనెల 23 నుండి వచ్చే నెల 11 వరకు మరో శిక్షణ ఇవ్వనున్నామని అన్నారు. శిక్షణకు అయ్యే ఖర్చు అంతా తామే భరిస్తామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి చాడ జైపాల్ రెడ్డి, ప్లానింగ్ కోఆర్డినేటర్ మిల్కూరి శ్రీనివాస్, భవిత కేంద్రాల కోఆర్డినేటర్ ఆంజనేయులు, ఎంఈఓలు, ప్రధానోపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# పారిశ్రామిక రంగంపై విద్యార్థుల అవగాహన

## క్షేత్ర పరిశీలనలో ఎస్ ఆర్ యూనివర్సిటీ విద్యార్థులు



**జమ్మికుంట, ఏప్రిల్ 8 (నినాదం న్యూస్):** జమ్మికుంట పట్టణంలోని పత్తి మార్కెట్లో జరుగుతున్న వ్యాపార లావాదేవీలను, కొనుగోలను తెలుసుకునేందుకు ఎస్ఆర్ యూనివర్సిటీ లో బీఎస్సీ అగ్రికల్చర్ రెండవ సంవత్సరం చదువుతున్న విద్యార్థులు పత్తి మార్కెట్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థులు పత్తి మార్కెట్లో జరుగుతున్న క్రయ విక్రయాలతో పాటు వివిధ పంటల సాగు ఖర్చుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. పత్తి మార్కెట్ పరిశీలన ద్వారా విద్యార్థులలో పాఠశాల విద్య మరియు యదార్థ వ్యవసాయ అనుభవాల మధ్య వంతెనగా పని చేస్తుందని, వ్యవసాయ రంగంలో తమ ప్రాక్టికల్లో అవగాహన పెంచుకోవడం కోసం ఈ విజిట్ ఎంతో గాను ఉపయోగపడుతుందని మార్కెట్ కార్యదర్శి మల్లేశం తెలిపారు. జమ్మికుంట పత్తి మార్కెట్ విజిట్ కు దాదాపు 85 మంది బిఎస్సి అగ్రికల్చర్ రెండవ సంవత్సర విద్యార్థులు పాల్గొని మెలుకువలు నేర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ భూపాల్ రాజ్, శ్రీను ,సాయి కృష్ణారెడ్డి, పూజ శ్రీ వాత్సవ్, శ్రావ్య ముత్త, డాక్టర్ విజయ్ కుమార్ తోపాటు పాల్గొన్నారు.

# దళిత బంధు రెండో విడత నిధులు మంజూరు చేయండి

## ఎంపీడీవోను కలిసిన టిఆర్ఎస్ నేత పర్లపల్లి రమేష్



**జమ్మికుంట, ఏప్రిల్ 8 (నినాదం న్యూస్) :** హుజురాబాద్ నియోజకవర్గంలోని దళిత కుటుంబాలకు రావలసిన రెండో విడత దళిత బంధు నిధులను విడుదల చేయాలని జమ్మికుంట ఎంపీడీవో భీమేష్ ను కలిసి సమస్యను పరిష్కరించాలని కోరిన టిఆర్ఎస్ నేత మాచనపల్లి మాజీ సర్పంచ్ పర్లపల్లి రమేష్, మంగళవారం ఎంపీడీవో కార్యాలయానికి వచ్చిన రమేష్, ఎంపీడీవో ను కలిసి దళిత బంధు రెండో విడత నిధులు రావలసిన కుటుంబాలకు దృష్టిలో పెట్టుకొని అధికారుల దృష్టికి సమస్యను తీసుకువెళ్లి నిధులు వెంటనే విడుదల చేసే విధంగా ప్రభుత్వం చేయాలని వారు కోరినట్లు తెలిపారు. అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ దళితుల సంక్షేమం కోసం ప్రతి దళిత కుటుంబానికి 10 లక్షలు ప్రకటించి చాలా కుటుంబాలకు అందించారని ఇంకా కొంత మందికి మొదటి విడత ఐదు లక్షల రాగా రెండో విడత 5 లక్షల రూపాయలు అలాగే ఉండిపోయాయని వాటికోసం దళిత కుటుంబాలు గత రెండు సంవత్సరాలుగా ఎదురుచూస్తున్నారని వారి ఆవేదనను అర్థం చేసుకొని ప్రభుత్వం వెంటనే ఇచ్చిన హామీని నెరవేరుస్తూ రెండో విడత నిధులు విడుదల చేయాలని ఆయన కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం దళితులను విస్మరిస్తుందని న్యాయంగా వారికి రావలసిన రెండో విడత నిధులు మంజూరు చేసి తమ నిబద్ధతను నిలుపుకోవాలని ఆయన ఈ సందర్భంగా కోరారు.

# యూత్ కాంగ్రెస్ కార్యాలయం ప్రారంభించిన ప్రణవ్

- కాంగ్రెస్ పార్టీకి యూత్ కాంగ్రెస్ సేవలు ఎంతో అవసరం
- కార్యాలయం ప్రారంభించడం మంచి శుభ పరిణామం
- యూత్ కాంగ్రెస్ నాయకులను అభినందించిన ప్రణవ్



**జమ్మికుంట, ఏప్రిల్ 8(నినాదం న్యూస్):** జమ్మికుంట మండలం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బుడిగె శ్రీకాంత్ ఆధ్వర్యంలో పట్టణంలోని మోత్కులగూడెంలో యూత్ కాంగ్రెస్ కార్యాలయాన్ని ఏర్పాటు చేయగా నియోజకవర్గ ఇన్చార్జ్ ప్రణవ్ మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రణవ్ మాట్లాడుతూ యూత్ కాంగ్రెస్ కార్యాలయం ఏర్పరచిన బుడిగె శ్రీకాంత్ ను మండల కమిటీని ఆయన అభినందించారు. కాంగ్రెస్ పార్టీకి యూత్ కాంగ్రెస్ ఒక కుడి భుజం లాంటిదని తెలియజేశారు కాంగ్రెస్ పార్టీకి యువకులే పట్టుకొమ్మలని, పార్టీకి యూత్ సేవలు కీలకం అని ఈ సందర్భంగా వారు అభివర్ణించారు. ఏఐసీసీ నుంచి మండల కమిటీ వరకు ఏ పిలుపు వచ్చిన సమర్థవంతంగా ఎదుర్కొని పార్టీ కార్యకలాపాలలో ముందుండి పార్టీని నడిపించే విధంగా, యూత్ కాంగ్రెస్ ఎప్పుడూ ముందుండాలని ఆయన సూచించారు.

ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ మండల కమిటీ, జిల్లా కమిటీ బాధ్యులు మరియు నియోజకవర్గ కమిటీ బాధ్యులు, వివిధ హోదాల్లో ఉన్న ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, బ్లాక్ కాంగ్రెస్ నాయకులు, మహిళ కాంగ్రెస్ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, ఎన్ఎస్‌యుఐ నాయకులు, పాల్గొన్నారు.

# మంద కృష్ణ మాదిగను సన్మానించిన ఆకినపల్లి శిరీష



**జమ్మికుంట, ఏప్రిల్ 8 (నినాదం న్యూస్):** లక్షల డప్పులు వేల గొంతుల సాంస్కృతిక కార్యక్రమం కోసం విలువైన సమయం వెచ్చించి ఎంతో శ్రమించిన కళా నేతలందరి తో పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ ఆత్మీయ సమావేశం హైదరాబాద్ శివారులో గల మేడ్చల్ మండలంలోని నూతనకల్ గ్రామ పరిధిలోని ఒక ఫామ్ హౌస్ లో జరుగగా వారిని మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించిన హుజూరాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ ఆకినపల్లి శిరీష. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ఎస్సీ వర్గీకరణ బిల్లు కోసం అలుపెరుగని పోరాటం చేసిన దళిత జాతి ముద్దుబిడ్డ పద్మశ్రీ మందకృష్ణ మాదిగ సేవలు చిరస్మరణీయమని ఆయన సాధించిన విజయం గొప్పదని ఆమె ఈ సందర్భంగా పేర్కొన్నారు. దళితుల ఆత్మ గౌరవాన్ని నిలబెట్టిన మందకృష్ణ మాదిగ ను కలిసి సన్మానించడం తన అదృష్టంగా భావిస్తున్నాని ఆమె ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమానికి హుజూరాబాద్ డివిజన్ ఇన్చార్జిగా వ్యవహరించిన శిరీష గారు పాల్గొని ,గత 30 సంవత్సరాలుగా ఎస్సీ వర్గీకరణ కోసం పోరాటం చేసి వర్గీకరణ సాధించిన మందకృష్ణ గారినిఘనంగాసన్మానించిఆయనకుశుభాకాంక్షలు తెలియజేశారు

# రాజ్యాంగ పరిరక్షణ కోసం కాంగ్రెస్ శ్రేణులు ఏకం కావాలి

## రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్రలో ఇంగిలే రామారావు




**జమ్మికుంట, ఏప్రిల్ 8(నినాదం న్యూస్):** జై బాపు . జై భీమ్. జై సంవిధాన్. ప్రచారం. శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం చైర్మన్ ఇంగిలే రామారావు ఆధ్వర్యంలో మండలంలోని శ్రీరాములపల్లి గ్రామంలో రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర చేపట్టారు. ఈ సందర్భంగా వారు గ్రామంలోని వాడ వాడలా తిరుగుతూ జై బాపు. జై భీమ్. జై సంవిధాన్ అభియాన్. కార్యక్రమాన్ని ప్రతిజ్ఞ బూని వార్డులో ఈంటింటికి తిరుగుతూ ప్రజలకు వివరిస్తూ పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా రామారావు మాట్లాడుతూ శ్రీరాములపల్లి గ్రామంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ప్రచారం ప్రారంభించడం జరిగిందన్నారు. భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ పై కేంద్ర హోం మంత్రి అమిత్ షా పార్లమెంటులో అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు గాను కాంగ్రెస్ పార్టీ దేశ వ్యాప్తంగా జై బాపు జై భీమ్. జై సంవిధాన్ . అనే కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ ప్రారంభించిందని తెలిపారు. అంబేద్కర్‌ను అవమానిస్తూ, రాజ్యాంగాన్ని కించపరిచేలా బీజేపీ- ఆర్ఎస్ఎస్‌లు ఏవిధంగా వ్యవహరిస్తున్నాయో ప్రజలకు తెలియజేయడానికే ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని వారు తెలిపారు.ప్రతి వాడవాడలో ఇంటింటికి మన రాజ్యాంగ అవశ్యకతను తెలుపుతూ మహాత్మా గాంధీ అంబేద్కర్ రాజ్యాంగాన్ని చేత పట్టుకొని కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరకంగా నిరసనలు తెలిపి ప్రజలను చైతన్య వంతులను చేయడం జరుగుతుందని అన్నారు. గాంధేయ మార్గంలో ఊరురా పాదయాత్రలో జాతీయ జెండాతో మహాత్మా గాంధీ చిత్ర పటం అంబేద్కర్ చిత్రపటం భారత రాజ్యాంగం ప్రదర్శించి నిరసన వ్యక్తం చేసినట్లు ఆయన తెలిపారు.రాజ్యాంగాన్ని రక్షించుకుంటేనే దేశమనగడ సాధ్యం అన్నారు. కేంద్రంలోని బిజెపి రాజ్యాంగ విలువలను కాలరాస్తూ మనువాద రాజ్యాంగాన్ని తీసుకురావాలని ప్రయత్నిస్తుందన్నారు.మతవాదుల నుండి దేశాన్ని కాపాడుకోవాలంటే మరోసారి గాంధేయ మార్గంలో జై బాపూ జై భీమ్ జై సంవిధాన్ అభియాన్ పేరుతో గ్రామ గ్రామాన పాదయాత్రలు చేపట్టి భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు.

గ్రామంలో కరపత్రాలు పంపిణీ చేశారు

అంబేద్కర్ గొప్పతనాన్ని చాటి చెప్పి మన భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాలి అని కార్యక్రమంలో పాల్గొన్న వాళ్ళందరూ ప్రమాణం చేశారు. గ్రామ అధ్యక్షులు మేకల సురేష్ మండల అధ్యక్షులు పెద్దికుమార్ జిల్లా ప్రధాన కార్యదర్శి గూడెపు సా రంగపాణి కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రవీణ్ ఓదెలు యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు రాజు, సంతోష్ ,పద్మయ, రామస్వామి, రాజేశ్వరరావు యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# వేతనాలు చెల్లించాలని ఎంపీడీవోకు సమ్మె నోటీసు ఇచ్చిన కార్మికులు



**జమ్మికుంట, ఏప్రిల్ 8 (నినాదం న్యూస్):** తెలంగాణ గ్రామపంచాయతీ వర్కర్స్ అండ్ యూనియన్ సిఐటియు అనుబంధం జమ్మికుంట మండల శాఖ ఆధ్వర్యంలో మంగళవారం ఎంపీడీవో భీమేష్ కు పంచాయతీ కార్మికులు సమ్మె నోటీసు అందించారు. సందర్భంగా కార్మికులు మాట్లాడుతూ పంచాయతీ సిబ్బందికి బకాయి వేతనాలు చెల్లించాలని వేతనాలకు బడ్జెట్ కేటాయించాలని గ్రీన్ ఛానల్ ద్వారా వేతనాలు ఇవ్వాలని పంచాయతీ సిబ్బందిని రెండవ పిఆర్సి లోనికి తీసుకోవాలని వారు వారి డిమాండ్లను తెలిపారు. జీవో నెంబర్ 51 సవరించి మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని కేటాగిరిల వారిగా నియమించాలని పంచాయతీ సిబ్బందికి ఉద్యోగ భద్రత కల్పించాలని రిటైర్డ్ బెనిఫిట్ ఐదు లక్షలు ఇవ్వాలని పర్మినెంట్ చేయాలని ప్రభుత్వాన్ని కోరారు .కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలు అమలు చేయాలని ఈ డిమాండ్లతో రాష్ట్ర నాయకత్వం పలుమార్లు పంచాయతీరాజ్ మంత్రి సీతక్క ని పలుమార్లు వినతి పత్రాలు ఇచ్చిన పంచాయతీరాజ్ మంత్రి సమస్యలపై దృష్టి పెట్టడం లేదనీ పలుమార్లు ముఖ్యమంత్రి ని కూడా కలవడం జరిగిందనీ వారు ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఎంతమంది అధికారులను మంత్రులను ముఖ్యమంత్రిని కలిసిన మా సమస్యల పట్ల చొరవ చూపడం లేదని గత్యంతరం లేని పరిస్థితుల్లో కార్మికులు ఈనెల 19 తర్వాత ఏక్షణమైన సమ్మె చేయడానికి సిద్ధంగా ఉన్నామని కార్మికులు ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ఎండిగ రవీందర్రావు ప్రధాన కార్యదర్శి లద్దూనూరి కుమార్ కోశాధికారి మ్యకల్లమల రాము జిల్లా కార్యవర్గ సభ్యులు ఆసాల సారయ్య తిరుపతి రాజ కొమురయ్య మొగిలి సంపత్ సదానందం రమేష్ రవి స్వామి ఆదిరెడ్డి భద్రయ్య ఈ కార్యక్రమంలో 30 మంది గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# గ్రంథాలయాన్ని సందర్శించిన ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు




**జమ్మికుంట, ఏప్రిల్ 8 (నినాదం న్యూస్):** జమ్మికుంట ప్రభుత్వ డిగ్రీ, పీజీ కళాశాల విద్యార్థిని విద్యార్థులు కళాశాల అధ్యాపక బృందం మంగళవారం జమ్మికుంట శాఖ గ్రంథాలయాన్ని సందర్శించారు. జమ్మికుంట డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్ కుమార్ గ్రంథాలయం ప్రాధాన్యతను వివరిస్తూ, పుస్తక పఠనం వల్ల మేధో వికాసం పెరుగుతుందని, విద్యార్థులు అనుకున్న లక్ష్యాలను నెరవేర్చుకోవాలని తమ అనుభవాలను తెలియజేశారు. తెలుగు అధ్యాపకురాలు డాక్టర్ ఎం.శ్యామల మాట్లాడుతూ గ్రంథాలయం విజ్ఞాన భాండాగారమని, పుస్తకాలను చదివి సద్వినియోగం చేసుకోవాలని విద్యార్థులకు వివరించారు. ఆంగ్ల అధ్యాపకురాలు ఉమా కిరణ్ మాట్లాడుతూ వివిధ రకాల పోటీ పరీక్షలకు సంబంధించిన పుస్తకాలు జమ్మికుంట గ్రంథాలయంలో ఉన్నాయని వాటిని సద్వినియోగం చేసుకొని విజయం సాధించాలని విద్యార్థులకు తెలియజేశారు.గ్రంథాలయ నిర్వహణ అధికారి కనకలక్ష్మి, లైబ్రరీ ఇంచార్జ్ సౌందర్య, కళాశాల అధ్యాపకులు, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగ పరిరక్షణ కాంగ్రెస్‌తోనే సాధ్యం




## పరిరక్షణ పాదయాత్రలో కాంగ్రెస్ నేత పొనగంటి మల్లయ్య

**జమ్మికుంట,ఏప్రిల్8(నినాదం న్యూస్):** ఏఐసీసీ, డిసిసి పిలుపు మేరకు మంగళవారం హుజురాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ప్రణవ్ ఆదేశానుసారం జమ్మికుంట పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సుంకరి రమేష్ ఆధ్వర్యంలో జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని 23వ వార్డు తాజా మాజీ కౌన్సిలర్ పొనగంటి మల్లయ్య తో కలిసి..

రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ అహింసా మార్గంలో పోరాటం చేస్తూ ప్రపంచానికి ఆదర్శంగా నిలిచి స్వాతంత్రం సిద్ధింప చేసిన మహాత్మా గాంధీతో పాటు ప్రజల స్వేచ్ఛ సమానత్వం కోసం రాజ్యాంగం రచించిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ను బిజెపి ఆర్ఎస్ఎస్ లు అవమాన పరుస్తున్నారని వారు మండిపడ్డారు. పార్లమెంట్ సాక్షిగా కేంద్ర హోం మంత్రి అమిత్ షా అంబేద్కర్ కు వ్యతిరేకంగా చేసిన వ్యాఖ్యలే అందుకు నిదర్శనం అని వారు తెలిపారు. మహనీయుల ఆశయాలను కాపాడడం తోపాటు ప్రజలకు స్వేచ్ఛను ప్రసాదించిన రాజ్యాంగాన్ని పరిరక్షించడానికి కాంగ్రెస్ అగ్రనేత లోక్ సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ దేశవ్యాప్తంగా జై బాబు జై భీమ్ జై సమిధన్ అభియాన్ ర్యాలీ నిర్వహిస్తున్నారని వారు ఈ సందర్భంగా పేర్కొన్నారు. రాజ్యాంగ విలువలను కాపాడడానికి ప్రజల హక్కులను పరిరక్షించడానికి దేశవ్యాప్తంగా అన్ని పట్టణాల్లో గ్రామాలలో సామాజిక న్యాయం ఐక్యత కల్పించే ప్రధాన ఉద్దేశం తో రాజ్యాంగ పరిరక్షణ రాష్ట్రీయ పాదయాత్రను చేస్తు న్నామని అన్నారు. రాజ్యాంగ గొప్పతనాన్ని ప్రజలకు తెలియజేయడంతో పాటు మహనీయులను స్మరించుకుంటూ వారు చేసిన సేవలను నేటి తరానికి తెలియ పరిచే ఉద్దేశంతో ఈ బృహత్తర కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో పట్టణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు రేణుక శివకుమార్ గౌడ్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎర్రం సతీష్ రెడ్డి కమిటీ డైరెక్టర్ సూర్యలతో పాటు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మోలుగూరి సదయ్య సీనియర్ కాంగ్రెస్ నాయకులు గూడెం సారంగపాణి మాజీ కౌన్సిలర్లు పొనగంటి రాము రావికంటి రాజు దేశిని సదానందం పొనగంటి సారంగపాణి శ్రీహరి మోహన్ యువజన నాయకులు సాయిని రవి పంజాల అజయ్ గౌడ్ మైసమ్మేందర్ వార్డ్ కమిటీ అధ్యక్షులు ముద్దమల్ల రవి గుల్లి జఫ్ఫానియా దొడ్డే నవీన్ శ్యామ్ చిన్నింటి నాగేంద్ర పొనగంటి విష్ణు బొల్ల కుమార్ 23 వ వార్డు ప్రజలు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# రాజ్యాంగం కల్పించిన హక్కులను కాలరాసే పార్టీలకు బుద్ధి చెప్పాలి

## వార్డులలో కొనసాగుతున్న రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర

## సుడా చైర్మన్,నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి




**కరీంనగర్, ఏప్రిల్ 8(నినాదం న్యూస్):** జై బాపు,జై భీమ్,జై సంవిదాన్ రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర కొనసాగుతుంది. నగరంలోని నాఖా చౌరస్తా నుండి సుడా చైర్మన్,నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి పాదయాత్ర ప్రారంభించి 4,5,26,27,28 డివిజన్ల మీదుగా వైశ్య భవన్ వరకు కొనసాగించారు. పాదయాత్ర ప్రారంభించే ముందు నాయకులు కార్యకర్తలతో నరేందర్ రెడ్డి ప్రతిజ్ఞ చేయించారు.ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ, రాజ్యాంగం కల్పించిన హక్కులను కాలరాసే విధంగా ప్రవర్తిస్తున్న పార్టీలకు బుద్ధి చెప్పాల్సిన అవసరం ఉందన్నారు.అదే విధంగా అంబేద్కర్ ను కించపరిచే వ్యాఖ్యలు చేసిన వారిని కూడా క్షమించరాదని ఆయన పేర్కొన్నారు.ఈ పాదయాత్రలో నియోజక వర్గ ఇంచార్జి పురుమల్ల శ్రీనివాస్,ఎండి తాజ్,కర్ర రాజశేఖర్,ఖంరొద్దీన్,షబానా మహ్మద్, షెహెన్ష,దన్న సింగ్ ,బషీర్,జిడి రమేష్, మసుమ్ ఖాన్, ఖలీల్, బషీర్, భారీ, జమీల్, జాఫర్,అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# మియాపూర్‌లో లారీ బీభత్సం


## ట్రాఫిక్ కానిస్టేబుల్ దుర్మరణం

## మరో ఇద్దరికి తీవ్ర గాయాలు



**శేరిలింగంపల్లి, ప్రతినిధి,(నినాదం న్యూస్) :** మియాపూర్ లో ఓ లారీ బీభత్సం సృష్టించింది. కూకట్పల్లి నుండి మియాపూర్ వైపు వేగంగా వచ్చిన లరీ ట్రాఫిక్ కా నిస్టేబుల్ ల పైకి దూసుకె ళ్లింది. ఈ ప్రమాదంలో ఓ ట్రాఫిక్ కానిస్టేబుల్ మృతిచెందగా, మరో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ ఘటనకు సంబంధించి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మియాపూర్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌కు చెందిన కానిస్టేబుళ్లు సింహాచలం, రాజ వర్ధన్, విజేందర్ లు మియాపూర్ మెట్రో స్టేషన్ వద్ద రాత్రి నో ఎంట్రీ డ్యూటీలు నిర్వహిస్తున్నారు. కూకట్పల్లి నుండి మియాపూర్ వైపు అతివేగంగా వచ్చి ట్రాఫిక్ బూత్ ను ఢీ కొట్టింది. ఈ ఘటనలో హోంగార్డు సింహాచలం తలకు తీవ్ర గాయాలు కాగా, రాజ వర్ధన్, విజేందర్ లకు స్వల్ప గాయాలయ్యాయి. క్షతగాత్రులను వైద్యం నిమిత్తం ఓ ప్రైవేట్ హాస్పిటల్ కు తరలించారు. కాగా చికిత్స పొందుతూ హోంగార్డు సింహాచలం మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. మరో ఇద్దరి కానిస్టేబుల్ ల ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు. ప్రమాదానికి కారణమైన లారీ డ్రైవర్ పరారీలో ఉన్నాడు. ఈ మేరకు మియాపూర్ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# హనుమాన్ శోభాయాత్రను విజయవంతం చేయాలి



**చేవెళ్ళ ఏప్రిల్ 08(నినాదం న్యూస్):** విశ్వహిందూ పరిషత్ బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో హనుమాన్ విజయోత్సవం సందర్భంగా ఈ నెల 12న నిర్వహిస్తున్న వీర హనుమాన్ విజయయాత్ర విజయవంతం చేయాలని తెలంగాణ రాష్ట్ర గోరక్షదళ్ సభ్యులు రాఘవేందర్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హిందూ బంధువులంతా సంఘటితమై హనుమత్ బ్రహ్మోత్సవం నాడు హిందూ శక్తిని చాటాలన్నారు. హిందువులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# రాజ్యాంగ హక్కులు కాపాడుకోవడం మనందరి బాధ్యత

## ఇల్లంతకుంటలో నియోజకవర్గ ఇన్చార్జి ప్రణవ్



**జమ్మికుంట, ఏప్రిల్ 8(నినాదం న్యూస్):** ఏఐసీసీ పిలుపు మేరకు గ్రామాల్లో వాడ,వాడల జై భీమ్,జై బాపు,జై సంవిధాన్ రాజ్యాంగ పరిరక్షణ పేరుతో కాంగ్రెస్ పార్టీ నిర్వహిస్తున్న పాదయాత్రలకు విశేష స్పందన లభిస్తుందని,స్వచ్ఛందంగా ప్రజలు పాల్గొంటున్నారని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ వొడితల ప్రణవ్ అన్నారు. మంగళవారం నాడు ఇల్లందకుంట మండల కేంద్రంలో ఆయన పాదయాత్ర నిర్వహించారు,పాదయాత్రలో భాగంగా దేశ స్వాతంత్రం కోసం ప్రాణాలర్పించిన గాంధీని, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ ను స్మరించుకుంటూ వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి పాదయాత్ర ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ పార్లమెంట్ సాక్షిగా బిజెపి నాయకులు రాజ్యాంగ అవహేళనలకు పాల్పడుతున్నారని,దేశంలో న్యాయ సమానత్వం కోసం రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో న్యాయ యాత్ర మంచి సత్ఫలితాన్ని ఇచ్చిందని అదే స్ఫూర్తితో రాజ్యాంగాన్ని కాపాడుకునే బాధ్యత కాంగ్రెస్ పార్టీ సైనికులుగా మేము అందరం తీసుకుంటామని తెలిపారు.పార్లమెంట్ సాక్షిగా డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ పై కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యల పట్ల వెంటనే క్షమాపణ చెప్పి తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.దేశ సమగ్రత కోసం కాంగ్రెస్ పాటుపడితే మత విద్వేషాలు రెచ్చగొట్టి బిజెపి దేశ సమగ్రతకు భంగం కలిగిస్తుందని అన్నారు.ఇది ఇలాగే కొనసాగితే భారత రాజ్యాంగానికి ముప్పు అని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పెద్ది కుమార్ ఇల్లంతకుంట దేవస్థానం చైర్మన్ ఇంగిలే రామారావు మండల మహిళా అధ్యక్షురాలు కోడం రజిత కాంగ్రెస్ పార్టీ నాయకులు కనుమల్ల రామకృష్ణ, బ్లాక్ కాంగ్రెస్ నాయకులు గూడెపు సారంగపాణి యూత్ కాంగ్రెస్ నాయకులు కాంగ్రెస్ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మౌలిక వసతుల కల్పనకు కృషి

## కార్పొరేటర్ శాంతి శ్రీనివాసరెడ్డి



**అల్వాల్, ఏప్రిల్8 (నినాదం న్యూస్) :** అల్వాల్ డివిజన్లోని అన్ని ప్రాంతాలలో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నానని కార్పొరేటర్ శాంతి శ్రీనివాసరెడ్డి అన్నారు. మంగళవారం భారతి నగర్ కాలనీలో అధికారులతో కలిసి కార్పొరేటర్ పర్యటించారు. కాలనీవాసులు భారతి నగర్ కాలనీలో మంచినీటి వాటర్ లీకేజీ అవుతుందని కార్పోరేటర్ దృష్టికి తీసుకువచ్చారు. వెంటనే మరమ్మతులు చేపట్టాలని వాటర్ వర్క్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డి ఈ ప్రశాంతి, ఏఈ వరుణ్, వర్క్ ఇన్స్పెక్టర్ రామారావు, వాటర్ వర్క్ అధికారులు శేఖర్, టిఆర్ఎస్ నాయకులు సూర్య ప్రకాశ్ రెడ్డి, యాదగిరి, సాజిత్, తదితరులు పాల్గొన్నారు.

# శరీరంలో ఐరన్ తక్కువైతే కనిపించే లక్షణాలు ఇవే...!



ఐరన్ శరీరంలో హీమోగ్లోబిన్‌తో పాటు మసిల్ సెల్స్‌లో ఉండే మయోగ్లోబిన్ అనే ప్రొటీన్లను కూడా నిర్మించేందుకు సహాయపడుతుంది. ఇవి మన శరీరంలో శక్తిని ఆరోగ్యాన్ని నిలబెట్టడంలో కీలక పాత్ర పోషిస్తాయి.అంతేకాదు ఐరన్ రోగనిరోధక శక్తిని మెరుగుపరిచి చర్మాన్ని, జుట్టును, గోళ్ళను ఆరోగ్యంగా ఉంచుతుంది.ఐరన్ లోపం ఉన్నప్పుడు రక్త ప్రసరణ సరిగా జరగకపోవచ్చు. దీని ప్రభావం చేతులు, కాళ్ల మీద కనిపిస్తుంది. సాధారణంగా వేడి ఉండే ప్రాంతాల్లోనూ వారు చల్లగా అనిపించుకోవచ్చు. ఇది శరీరానికి తగినంత ఆక్సిజన్ అందకపోవడం వల్ల జరుగుతుంది.ఐరన్ తక్కువగా ఉన్నవారికి చిన్న పని చేసినా అలసటగా అనిపిస్తుంది. శరీరంలో తక్కువ ఐరన్ వల్ల ఆక్సిజన్ సరైన మోతాదులో అందకపోవడం వల్ల శక్తి స్థాయి తగ్గిపోతుంది. ఈ కారణంగా వారు శారీరకంగా, మానసికంగా బలహీనంగా అనిపించుకుంటారు.ఐరన్ లోపం ఉన్నవారికి చిన్న దూరం నడిచినా, సగం మెట్లు ఎక్కినా ఊపిరి పెరగడం, గాఢంగా శ్వాస తీసుకోవడం వంటి లక్షణాలు కనిపించవచ్చు. ఇది శరీరంలోని కండరాలకు తగినంత ఆక్సిజన్ అందకపోవడం వల్ల కలిగే పరిణామం.తరచూ తలనొప్పి రావడం కూడా ఐరన్ తక్కువగా ఉన్నట్లు సూచించే ఒక సంకేతం. మెదడుకు తగినంత ఆక్సిజన్ అందకపోవడం వల్ల నాడీ వ్యవస్థ ప్రభావితమవుతుంది. ఫలితంగా మైగ్రేన్ లాంటి తలనొప్పులు వచ్చే అవకాశం ఉంటుంది.ఐరన్ లోపం ఉన్నవారి గోళ్లు బలహీనంగా, పొడిగా మారతాయి. కొంచెం ఒత్తిడి వచ్చినా విరగడం లేదా ముడతలు పడటం వంటి సమస్యలు ఏర్పడతాయి. ఇది శరీరంలో పోషకాల లోపాన్ని సూచించే కీలక లక్షణంగా పరిగణించబడుతుంది. ఐరన్ లోపాన్ని మొదటి దశలోనే గుర్తించి పోషకాహారంతో ఎదుర్కోవడం చాలా అవసరం. ఆహారంలో పాలకూర, బీట్రూట్, గోంగూర, ఎండు ద్రాక్ష వంటి ఐరన్ అధికంగా ఉండే పదార్థాలను చేర్చాలి.

### నానబెట్టిన అంజీర్ తింటే
## ఆరోగ్యమే ఆరోగ్యం..!



అత్తి పండ్లలో ఎక్కువ మొత్తంలో ఖనిజాలు ఉంటాయి. ఇవన్నీ మిమ్మల్ని సమతుల్యంగా ఉంచుతాయి. అంజీర్ పండ్లలో యాంటీ ఆక్సిడెంట్, ఫైబర్ కంటెంట్ ఎక్కువగా ఉం టుంది.ఇది మహిళల్లో రుతుక్రమం తర్వాత, హార్మోన్ల సమస్యలకు ప్రత్యేకంగా సహాయపడుతుంది. మెనోపాజ్ సమస్యలకు ఇది దివ్యౌషధం వంటిది.మీ రక్తంలో చక్కెర స్థాయిలను మెరుగ్గా నిర్వహించగల గుణం అత్తి పండ్లలో ఉంటుంది. ఎందుకంటే ఇందులో పొటాషియం ఎక్కువగా ఉంటుంది. ఇది రక్తంలో చక్కెర స్థాయిని తగ్గిస్తుంది. ఇప్పటికే టైప్ 2 డయాబెటిస్‌తో బాధపడుతున్న వారు నీటిలో నానబెట్టిన అంజీర పండ్లను తీసుకోవడం చాలా మంచిది.చాలా మందికి కడుపుకు సంబంధించిన సమస్యలు ఉంటాయి. మలవిసర్జన సరిగా జరగకపోవడం వల్ల జీర్ణవ్యవస్థ విచ్ఛిన్నమై మలబద్ధకం సమస్య ఏర్పడుతుంది. అలాంటి వారికి రాత్రిపూట అంజూర పండును నానబెట్టి, ఉదయాన్నే ఖాళీ కడుపుతో ఆ నీటిని తాగడం వల్ల మలవిసర్జన సులభతరం చేయబడి, దీర్ఘకాలంగా ఉన్న మలబద్ధకం సమస్య దూరమవుతుంది.ఉదయం పూట రాత్రంతా నానబెట్టిన అంజీర్ నీటిని తాగడం వల్ల మన శరీరంలోని టాక్సిన్స్ తొలగిపోతాయి. ఇది మన చర్మ కాంతిని పెంచడంతోపాటు చర్మ సమస్యలను నయం చేస్తుంది. తద్వారా మీ అందం పెరుగుతుంది.వీటివల్ల రక్తంలో చక్కెర స్థాయిలు కూడా తగ్గుతాయి. అత్తిపండ్లు మనకు అవసరమైన ఫైబర్‌ని అందిస్తాయి. అయితే దీన్ని రెగ్యులర్ పరిమాణంలో తీసుకోవాలి. అధిక బరువు ఉన్నవారు దీన్ని ఎక్కువగా తింటే మళ్లీ బరువు పెరిగే అవకాశం ఉంది.

### కిడ్నీలో రాళ్లను చూర్ణం చేసే
## శక్తివంతమైన మజ్జిగ..!



కిడ్నీలో రాళ్ళు పరిమాణం, ఆకారంలో మారుతూ ఉంటాయి. ఇసుక రేణువు అంత చిన్నవిగా లేదా గోల్ఫ్ బాల్ అంత పెద్దగా కూడా ఉండొచ్చు. మీ శరీరం నుండి కిడ్నీ రాయిని తొలగించకపోతే, అది పెరుగుతూనే ఉంటుంది.కొన్నిసార్లు మూత్రపిండాలు రక్తం నుండి ఉప్పు, నీరు, పొటాషియం, ఆమ్లం, నైట్రోజన్ వంటి వ్యర్థ ఉత్పత్తులను ఫిల్టర్ చేయలేకపోతాయి. అప్పుడు ఈ పదార్థాలు పేరుకుపోయి మూత్రపిండాలలో స్ఫటికాలను ఏర్పరుస్తాయి. ఈ స్ఫటికాలు కిడ్నీ స్టోన్ అనే ఘన పదార్థంగా మారుతాయి. మజ్జిగలో కాల్షియం, విటమిన్లు పుష్కలంగా ఉంటాయి. తక్కువ కొవ్వు ఉన్న మజ్జిగలో లాక్టిక్ యాసిడ్ అనే మంచి బ్యాక్టీరియా ఉంటుంది. మజ్జిగను క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల జీర్ణవ్యవస్థ ఆరోగ్యంగా ఉంటుంది. బరువు తగ్గాలనుకునే వారు భోజనానికి ముందు మజ్జిగ తాగడం చాలా ప్రయోజనకరం అంటున్నారు నిపుణులు.భోజనానికి ముందు మజ్జిగ తాగడం వల్ల మూత్రపిండాల్లో రాళ్లు విచ్ఛిన్నమై శరీరం నుండి బయటకు పోతాయి. కానీ మజ్జిగలో చిటికెడు ఇంగువా కలుపుకుని తీసుకుంటే అనుకున్న ఫలితం ఉంటుందని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. ఇంగువను మజ్జిగలో కలిపి తాగితే, ఎంత పెద్ద కిడ్నీ రాయి అయినా అది విరిగిపోయి మూత్రం ద్వారా బయటకు వెళుతుంది. ఈ పానీయం మూత్రపిండాల ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి కూడా ఉత్తమమైనదిగా నిపుణులు చెబుతున్నారు.

## తునికి.. ఆరోగ్యపు గని..




తునికి పండు.. ఈ పండు పేరు చెప్పగానే అలాంటి పండు కూడా ఉంటుందా అని నోరేళ్ల బెట్టే వాళ్లు ఎందరో..! కానీ ఒక్కసారి రుచి చూశారా మళ్లీ మళ్లీ కావాలని కోరుకోవడం మాత్రం పక్కా.. అలా అని ఈ పండు ఏడాది పొడుగూత దొరుకుతుందనుకుంటే పొరపాటు. కేవలం వేసవిలో అదికూడా కేవలం మూడంటే మూడు వారాలు మాత్రమే దొరికే మహా ప్రసాదం లాంటి పండు అది. అడవి తల్లి అందించిన వరం ఆ పండు. చెప్పుకుంటూ పోతే ఈ పండు ప్రత్యేకతే వేరు.కేవలం నెలరోజులు (మార్చి మూడో వారం నుంచి ఏప్రిల్ రెండో వారం చివరి వరకు) మాత్రమే లభించే ఈ పండ్ల చెట్లను ఎవరూ ప్రత్యేకంగా పెంచరు. ఇతర ప్రాంతాల నుంచి దిగుమతి చేసుకోవడం కూడా అరుదే. కానీ అడవుల జిల్లా ఆదిలాబాద్‌లో మాత్రం మండు వేసవి వచ్చిందంటే చాలు ఈ పండ్లే అటు వన్య ప్రాణులకు ఇటు ఆదివాసీ గిరిజనులకు పోషకాలను అందిస్తాయి. పండు పైభాగంలో గట్టిగా.. లోపలంతా నాజుగ్గా గుజ్జుగా ఉంటుంది. ఈ గుజ్జు రుచి అద్భుతం. అటు తీపి కాదు ఇటు వగరు కాదు అన్నట్టుగా ఉంటుంది ఈ పండు రుచి. ఆదిలాబాద్ ఏజేన్సీలో ఈ పండుకు ఎవర్ గ్రీన్ అటవీ ఆహారంగా పేరుంది. వీటి సేకరణ కూడా అంతే పద్దతిగా, ప్రత్యేకంగా ఉంటుంది. ఉదయం 6 గంటల లోపే అడవిలోకి వెళ్లి తునికి చెట్లకు పండిన ఈ తునికి పండ్లను సేకరిస్తారు గిరిజనులు. అలా లభించిన పండ్లను స్థానిక మార్కెట్ లో విక్రయిస్తారు.తునికి పండ్లు పోషకాలు పుష్కలంగా ఉండి ఆరోగ్య పరంగా అందరికీ మేలు చేస్తాయి. పైన తోలు లోపల గుజ్జు, ఆ గుజ్జు లోపల గింజలు ఉంటా యి. అయితే లోపలి గుజ్జు ను మాత్రమే తింటారంతా. తింటే తీపి, వగరు రుచిలో ఉండే ఈ తునికి పండ్లలో కార్బోహైడ్రేట్లు తక్కువగా ఉండి, ప్రోటీ న్లు పుష్కలంగా ఉంటాయని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. శరీరానికి కావాల్సిన ఖనిజ లవణాలు, వివిధ రకాల చక్కెరలు, పీచు పదార్థం కూడా ఇందులో లభిస్తుంది. కాలానుగుణంగా లభించే ఈ తునికి పండ్లను తీసుకుంటే శరీరానికి కావాల్సిన పోషకాలు లభిస్తాయి. రోగ నిరోధక శక్తిని పెంచే పోషకాలు కూడా ఇందులో చాలానే ఉన్నాయి.ముఖ్యంగా ఈ పండ్లలో యాంటీ ఆక్సిడెంట్లు, ఫైబర్ అధికంగా ఉంటాయి. ఇవి మనల్ని అన్ని రకాలుగా ఆరోగ్యం గా ఉంచుతాయి. విటమిన్లు ఎ, సి, ఇ సమృద్ధిగా ఉంటాయి. ఇవి రోగ నిరోధక శక్తిని పెంచుతాయి. అలాగే చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచుతాయి. ఇవి తినడం వల్ల కంటి చూపు మెరుగుపడుతుంది. తునికి పండ్లు డయాబెటిస్ ఉన్నవారికి గొప్ప వరం అని చెప్తున్నారు నిపుణులు. ఇవి రక్తంలో చక్కెర స్థాయిలను కంట్రోల్ చేస్తాయంటున్నారు.తునికి పండ్లలో యాంటీ ఆక్సిడెంట్లు సమృద్ధిగా ఉండటం వల్ల వయస్సు మీద పడడం, చర్మంపై ముడతలు రావడాన్ని తగ్గిస్తాయి. దీంతోపాటు స్కిన్ టోన్‌ను మెరుగు పరుస్తాయి. అలాగే సూర్యుని నుంచి వచ్చే అతినీలలోహిత కిరణాల భారీ నుంచి సైతం చర్మాన్ని రక్షిస్తాయి. దీంతో చర్మం ఆరోగ్యంగా ఉండటంతో యవ్వనంగా కనిపిస్తారు. తునికి పండ్లలో పొటాషియం సమృద్ధిగా ఉంటుంది. సోడియం తక్కువగా ఉంటుంది. కనుక ఈ పండ్లను తింటే బీపీని నియంత్రించవచ్చు. దీంతో గుండె ఆరోగ్యంగా ఉంటుందని చెప్తున్నారు వైద్యులు. ఫలితంగా హార్ట్ ఎటాక్ లేదా ఇతర గుండె జబ్బులు రాకుండా నివారించవచ్చని చెప్తున్నారు.ఈ తునికి పండ్లు ఆదిలాబాద్ ఆకురాల్చే అడవుల్లో విరివిగా లభిస్తాయి. ఉట్నూర్ ఏజెన్సీ ప్రాంతంలోని నార్నూర్ , జైనూర్ , తిర్యాణి, ఉట్నూర్ ప్రాంతంలో పుష్క లంగా లభిస్తున్నాయి. అయితే అడవుల నరికివేతతో తునికి, పాలచెట్లు అంతరించిపోతు న్నాయి. దీంతో పోషక విలువల గనిగా పేరున్న తునికి, పాలపండ్లు విరివిగా దొరకడం లేదు.

# మార్కెట్

### ఆ ఎలక్ట్రిక్ స్కూటర్‌పై రూ.40 వేల తగ్గింపు
#### -సూపర్ ఆఫర్‌తో ముందుకొచ్చిన కంపెనీ



వీడా వీ2 సిరీస్ స్కూటర్లు వినియోగదారులకు మరింత అందుబాటులోకి తీసుకువచ్చేందుకు కంపెనీ చర్యలు తీసుకుంది. ఈ నేపథ్యంలో రూ.40 వేల తగ్గింపును ప్రకటించింది.వీటిలో వీడా వీ2 లైట్, ప్లస్, ప్రో అనే మూడు రకాలు ఉన్నాయి. వీడా వీ2 లైట్ అత్యంత తగ్గింపు ధరకు లభిస్తుంది. దీనిలో 2.2 కేడబ్ల్యూహెచ్ బ్యాటరీ ఏర్పాటు చేశారు. పూర్తి సింగిల్ చార్జింగ్ పై సుమారు 94 కిలోమీటర్ల రేంజ్ ఇస్తుంది. గరిష్టంగా గంటకు 69 కిలోమీటర్ల వేగంతో పరుగులు తీస్తుంది. రైడ్, ఎకో అనే రెండు రకాల మోడ్ లతో ఆకట్టుకుంటోంది. ఏడు అంగుళాల టీఎఫ్ టీ టచ్ స్క్రీన్ డిస్ ప్లేతో సహా ఆధునిక ఫీచర్లు బాగున్నాయి.వీ2 ప్లస్ లోని 3.44 కేడబ్ల్యూహెచ్ బ్యాటరీ సుమారు 143 కిలోమీటర్ల రేంజ్ అందిస్తుంది. అలాగే వీ2 ప్రోలో 3.94 కేడబ్ల్యూహెచ్ బ్యాటరీ ఏర్పాటు చేశారు. సింగిల్ చార్జ్ పై 165 కిలోమీటర్ల రేంజ్ వస్తుంది. వీ2 సిరీస్ లోని రెండు మోడళ్లలో రిమూవబుల్ బ్యాటరీ ప్యాక్ లు ఉన్నాయి. వీటిని ఆరు గంటల్లో దాదాపు 80 శాతం చార్జింగ్ చేయవచ్చు. ప్రత్యేకతల విషయానికి వస్తే వీడా వీ2 స్వింగ్ ఆర్మ్ పై అమర్చిన పీఎంఎస్ మోటారుతో శక్తిని పొందుతుంది. దీని నుంచి 6 కేడబ్ల్యూ (8 బీహెచ్పీ) శక్తి, 26 ఎన్ఎం టార్క్ విడుదల అవుతుంది. వీ2 ప్లస్, ప్రో మోడళ్లు ఎకో, రైడ్, స్పోర్ట్స్, కస్టమ్ అనే నాలుగు రకాల మోడ్ లను పొందుతాయి. ప్లస్ గరిష్టంగా గంటకు 85 కిలోమీటర్లు, ప్రో 90 కిలోమీటర్ల వేగంతో పరుగులు పెడుతుంది.వీడా వీ1 ఎలక్ట్రిక్ స్కూటర్ మాదిరిగానే వీ2 సిరీస్ వాహనాలు కనిపిస్తాయి. వీటి మధ్య డిజైన్ పరంగా చిన్న తేడాలు మాత్రమే ఉంటాయి. కానీ రెండు కొత్త రంగులైన మాట్టే నెక్సస్ బ్లూ గ్రే, గ్లోసీ స్పోర్ట్స్ రెడ్ లలో ఆకట్టుకుంటున్నాయి. ఐదేళ్లు లేదా 50 కిలోమీటర్ల వారంటీతో కొత్త స్కూటర్ అందుబాటులోకి వచ్చింది. అలాగే బ్యాటర్ ప్యాక్ లు మూడేళ్లు లేదా 30 వేల కిలోమీటర్ల వారంటీతో వస్తాయి. క్రూయిజ్ కంట్రోల్, కీలెస్ ఎంట్రీ, రీజెనరేటివ్ బ్రేకింగ్ తదితర అదనపు ప్రత్యేకతలు ఉన్నాయి.

## గోల్డ్ ఈటీఎఫ్‌లకు పెట్టుబడుల వరద



కేవలం అందం కోసమే కాదు భవిష్యత్తు అవసరాల కోసం బంగారం కొనుగోలు చేసేవారు ఇటీవల ఎక్కువయ్యారు. ఈ నేపథ్యంలో గోల్డ్ ఈటీఎఫ్ లలో పెట్టుబడులు విపరీతంగా పెరిగాయి.2024 ఫిబ్రవరిలో రూ.28,529.88 కోట్లుగా ఉన్న గోల్డ్ ఈటీఎఫ్ ఫండ్స్ నికర ఆస్తుల ఈ ఏడాది ఫిబ్రవరికి దాదాపు రెట్టింపు అయ్యి రూ.55,677.24 కోట్లకు చేరుకున్నాయి. సాధారణంగా బంగారాన్ని రెండు రకాల పద్ధతుల్లో కొనుగోలు చేస్తారు. సమీపంలోని బంగారు దుకాణానికి వెళ్లి, నచ్చిన ఆభరణాన్నిఎంపిక చేసుకుని, ఆ రోజు ధర ప్రకారం డబ్బులు చెల్లిస్తారు. ఈ విధానంలో మీ దగ్గర భౌతికంగా బంగారం ఉంటుంది. రెండో పద్ధతిలో గోల్డ్ ఈటీఎఫ్ ఫండ్స్ లో పెట్టుబడి పెట్టవచ్చు. అంటే ఎలక్ట్రానిక్ విధానంలో బంగారం కొనుగోలు చేయడం. డీమ్యాట్ ఖాతా ద్వారా యూనిట్ల రూపంలో బంగారం కొనవచ్చు. ఈ విధానంలో మీవద్ద భౌతికంగా బంగారం ఉండదు. మీరు మొబైల్ ఫోన్ ను ఉపయోగించి కొనుగోలు, అమ్మకాలు చేయవచ్చు. ప్రస్తుతం వీటిలో పెట్టుబడులు విపరీతంగా పెరుగుతున్నాయి.భౌతిక బంగారం, గోల్డ్ ఈటీఎఫ్ లలో పెట్టుబడుల మధ్య కొన్ని తేడాలు ఉంటాయి. భౌతికంగా మన చేతిలో బంగారం లేకపోవడం మినహా గోల్డ్ ఈటీఎఫ్ లలో అనేక ప్రయోజనాలు ఉన్నాయి.భౌతికంగా బంగారం ఉంటే దాన్ని ఇంటిలో సురక్షితంగా దాచుకోవాలి. లేకపోతే బ్యాంకు లాకర్లలో భద్రపర్చుకోవాలి. కానీ గోల్డ్ ఈటీఎఫ్ ఫండ్స్ లో బంగారం యూనిట్ల రూపంలో ఉంటుంది. దాన్ని ఎవరైనా దొంగిలిస్తారనే భయం ఉండదు.భౌతికంగా బంగారం కొనడానికి దుకాణానికి వెళ్లాలి. కానీ గోల్డ్ ఈటీఎఫ్ లావాదేవీలను ఫోన్ ద్వారా చేసుకోవచ్చు.
దుకాణాల్లో బంగారు ఆభరణాలను కొనుగోలు చేసేటప్పుడు వాటికి తరుగు, మజూరు చార్జీలు వసూలు చేస్తారు. బంగారం ధరకు ఇవి అదనంగా ఉంటాయి. గోల్డ్ ఈటీఎఫ్ లలో మీరు పెట్టుబడికి సరిపడే బంగారం యూనిట్లు మీ ఖాతాలో జమఅవుతాయి.దుకాణాల్లో బంగారు వస్తువు కొనుగోలు చేయాలంటే కనీసం రూ.20 వేలు కావాలి. అయితే గోల్డ్ ఈటీఎఫ్ లలో రూ.75 నుంచి పెట్టుబడి పెట్టవచ్చు.భౌతిక బంగారాన్ని విక్రయించడం కొంచెం కష్టంగా ఉంటుంది. అదే ఈటీఎఫ్ లను ఎప్పుడైనా విక్రయించుకోవచ్చు.ప్రజలకు అత్యధిక రాబడిని ఇచ్చే గోల్డ్ ఈటీఎఫ్ ఫండ్స్ లో క్వాంటం గోల్డ్ ఫండ్, కోటక్ గోల్డ్ ఈటీఎఫ్, ఐసీఐసీఐ ప్రెడెన్షియల్ గోల్డ్ ఈటీఎఫ్, యాక్సిస్ గోల్డ్ ఈటీఎఫ్, ఇన్వెస్కో ఇండియా గోల్డ్ ఈటీఎఫ్ ప్రముఖంగా ఉన్నాయి. వీటిలో పెట్టుబడులకు గణనీయమైన రాబడి వస్తున్నట్టు నివేదికలు చెబుతున్నాయి.

### హమ్మయ్య కోలుకుంది..
## భారీ లాభాలతో స్టాక్ మార్కెట్లు!



అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సుంకాల ప్రకటన తర్వాత వరుసగా మూడు రోజులుగా క్షీణతను చూస్తున్న ప్రపంచవ్యాప్తంగా మార్కెట్లు ఇప్పుడు కోలుకుంటున్నాయి.ఈ క్రమంలోనే ఏప్రిల్ 8న భారత స్టాక్ మార్కెట్లు భారీ లాభాలతో ప్రారంభమయ్యాయి. సెన్సెక్స్ 1200 పాయింట్ల లాభంతో ట్రేడైంది. అదే సమయంలో నిఫ్టీ కూడా 400 పాయింట్లు పెరిగింది. బ్యాంక్ నిఫ్టీ కూడా దాదాపు 800 పాయింట్లు పుంజుకుంది. నిఫ్టీ మిడ్‌క్యాప్ 100 కూడా 1000 పాయింట్లకు పైగా లాభపడింది. ఈ క్రమంలో మార్కెట్లో ఎక్కడ చూసినా కొనుగోళ్లు కనిపిస్తున్నాయి. నిఫ్టీలోని యాభై స్టాక్స్ అన్నీ గ్రీన్ మార్క్‌లో ప్రారంభమై దూసుకెళ్తున్నాయి. దీంతో అనేక మంది మదుపర్లు లాభపడుతున్నారు.డొనాల్డ్ ట్రంప్ విధించిన సుంకాలు మొత్తం ప్రపంచాన్ని ప్రభావితం చేస్తున్నాయి. నిన్న, భారత మార్కెట్ ప్రారంభమైన వెంటనే అది 3000 పాయింట్లు పడిపోయింది. 2024 ఎన్నికల తర్వాత ఒకే రోజులో ఇది అతిపెద్ద తగ్గుదల.
నిన్న ఒక్కరోజు కేవలం 5 నిమిషాల్లోనే రూ.19 లక్షల కోట్ల నష్టాన్ని చూవి చూశారు ఇన్వెస్టర్లు. కానీ నేడు స్టాక్ మార్కెట్ తన గమనాన్ని మార్చుకుంది.

## రైలు మధ్యలో ఏసీ కోచ్‌లను ఎందుకు ఏర్పాటు చేస్తారు?



భారతీయ రైల్వే నెట్‌వర్క్ ప్రపంచంలోనే అతిపెద్ద రైలు నెట్‌వర్క్‌లలో ఒకటిగా ఉంది. దేశ సరిహద్దు ప్రాంతాలను పెద్ద నగరాలకు అనుసంధానించడానికి భారతీయ రైల్వేలు పనిచేస్తున్నాయి.భారతీయ రైల్వేలు మరింత సౌకర్యవంతమైన, సురక్షితమైన రవాణా విధానం. ఈ కారణంగా దేశంలో ప్రతిరోజూ కోట్లాది మంది దీని ద్వారా ప్రయాణిస్తున్నారు. భారతీయ రైల్వేలకు సంబంధించి ఇలాంటివి చాలా ఉన్నాయి. దీని గురించి చాలా తక్కువ మందికి తెలుసు. భారతీయ రైళ్ల మధ్యలో %ూాజ% కోచ్‌లు ఉంటాయన్న విషయం అందరికి తెలిసిందే. అంటే రైలు ఇంజిన్ తర్వాత జనరల్ కోచ్‌లు ఉంటాయి. ఆ తర్వాత ఏసీ కోచ్‌లు ఉంటాయి. మరి మధ్యలో ఏసీ కోచ్‌లు ఎందుకు ఏర్పాటు చేస్తారు?భారతీయ రైళ్లలో జనరల్ కోచ్‌లు ఇంజిన్ తర్వాత జత చేస్తారు. ఆ తర్వాత మధ్యలో స్లీపర్ కోచ్‌లు, ఏసీ కోచ్‌లు ఉంటాయి. దీని తరువాత, స్లీపర్ కోచ్‌లు, దాని జనరల్ కంపార్ట్‌మెంట్‌లు మళ్లీ జత చేస్తారు. రైలు మధ్యలో %ూాజ% కోచ్‌లను ఎందుకు ఉంచుతారో తెలుసుకుందాం.

**మధ్యలో ఏసీ కోచ్‌ల ఏర్పాటుకు కారణాలు ఇవే..**

ఈ నిర్ణయానికి భారత రైల్వేలు ఎటువంటి నిర్దిష్ట కారణాన్ని పేర్కొనలేదు. కానీ సైంటిఫిక్ కారణం ఉంది. ఓ రైల్వే అధికారి తెలిపిన వివరాల ప్రకారం.. స్లీపర్, ఏసీ కోచ్‌ల కంటే రైలు సాధారణ కోచ్‌ల్లో రద్దీ ఎక్కువగా ఉంటుంది. జనరల్ కోచ్‌లల్లో ప్రతి స్టేషన్‌లో ప్రయాణీకులు పెద్ద సంఖ్యలో ఎక్కుతుంటారు. దిగుతుంటారు. అందుకే ఏదైనా రైలు ముందు, వెనుక జనరల్ కంపార్ట్‌మెంట్లను ఉంచడం వల్ల ప్రయాణికుల రద్దీ సమానంగా విభజించేలా ఉంటుంది. ఇలా చేయకుంటే స్టేషన్ మధ్యలో జనం గుంపులు గుంపులుగా ఉంటే రైల్వే స్టేషన్ వ్యవస్థ మొత్తం కుప్పకూలుతుంది. రైలు ముందు, వెనుక జనరల్ కోచ్‌లను ఉంచడం ద్వారా, రైలు బ్యాలెన్స్ కూడా సరిగ్గా ఉంటుంది. ఏ రైలులో అయినా సాధారణ కోచ్‌లలో రద్దీ ఎక్కువగా ఉంటుంది. కాబట్టి మధ్యలో సాధారణ కోచ్‌లు ఉంటే మధ్యలో అధిక లోడ్‌తో రైలు మొత్తం బ్యాలెన్స్ దెబ్బతింటుంది.దీని కారణంగా రైలు ఎక్కేప్పుడు, దిగేప్పుడు కూడా సమస్య ఉంటుంది. మధ్యలో జనరల్ కంపార్ట్ మెంట్ ఉండడంతో సీటింగ్ అరేంజ్‌మెంట్‌తో పాటు మిగిలిన ఏర్పాట్లు కూడా చెల్లాచెదురుగా ఉంటాయి. అందుకే ప్రయాణికుల సౌకర్యం కోసమే రైలు రెండు చివర్లో జనరల్ కోచ్‌లను ఏర్పాటు చేస్తుంది రైల్వే. మిగతావి ఏసీ బోగీలు కాబట్టి అవి మధ్యలో ఉంటాయి.ఏసీ కోచ్‌లలో ప్రయాణించే ప్రయాణీకులకు సులభమైన, సౌకర్యవంతమైన ప్రయాణ సౌకర్యాలను అందించడమేనని నిపుణులు అంటున్నారు. అందువల్ల రైలుకు ఇరువైపులా లగేజ్ కోచ్‌లు ఉంటాయి. తరువాత జనరల్, స్లీపర్ కోచ్‌లు ఉంటాయి. అటువంటి పరిస్థితిలో జనాలు రెండు గ్రూపులుగా విడిపోతారు. అందువల్ల మధ్యలో %ూాజ% కోచ్‌లలో ప్రయాణించే ప్రయాణీకులు తక్కువ రద్దీని ఎదుర్కొంటారు. రెండవ కారణం ఏమిటంటే స్టేషన్ ప్రవేశ, నిష్క్రమణ ద్వారాలు సాధారణంగా మధ్యలో ఉంటాయి. ఏసీ కోచ్‌ల ప్రయాణీకులు రైలు నుండి దిగిన తర్వాత ఈ గేట్ వద్దకు చేరుకోవడానికి ఎక్కువ సమయం పట్టదు. రాక సమయంలో కూడా అదే జరుగుతుంది. వాళ్ళు లోపలికి వెళ్ళగానే వాళ్ళ కోచ్ ఎదురుగా ఉంటుంది.

**వేగం:**

రైలు వేగాన్ని పెంచడానికి ఏసీ కోచ్‌లను మధ్యలో ఉంచడం అవసరం.
గాలి, ధూళి కారణంగా నాన్-ఏసీ కోచ్‌లు రైలు వేగాన్ని తగ్గిస్తాయి.130 కిలోమీటర్ల కంటే ఎక్కువ వేగంతో ప్రయాణించే రైళ్లలో నాన్-ఏసీ కోచ్‌లు సాంకేతిక, ఇతర సమస్యలను సృష్టిస్తాయి.అగ్ని ప్రమాదాల బారిన పడకుండా.. ఇంజిన్ బోగీల పక్కనే ఏసీ కోచ్‌లను ఏర్పాటు చేస్తే.. షార్ట్ సర్క్యూట్ అయ్యే ప్రమాదం ఎక్కువగా ఉంటుందని ఒక వివరణ ఉంది. ఏసీ కోచ్‌లోని సదుపాయలన్నీ మంటలకు ఆజ్యం పోసేలా ఉంటాయి. ఈ కారణంగా కూడా ఏసీ బోగీలను రైలు మధ్యలో ఏర్పాటు చేశారని చెబుతుంటారు.

**జనరల్ కంపార్ట్‌మెంట్ ప్రారంభంలో, చివరిలో ఎందుకు ఉంటుంది?**

జనరల్ కంపార్ట్‌మెంట్లు చాలా రద్దీగా ఉంటాయి. అందువల్ల ఇవి ప్రారంభంలో, చివరిలో ఉంటాయి. ఈ బోగీల్లో అధిక రద్దీ ఉండటంతో స్టేషన్ వద్ద ట్రాఫిక్ జామ్ ఉండకూడదనే ఉద్దేశంతో ఇలా ఉంచుతారు. అందువల్ల రాజధాని, శతాబ్ది లేదా మరే ఇతర పూర్తి రైలులో కోచ్‌ల అమరిక దాదాపు ఒకే విధంగా ఉంటుంది.

## పట్టుదలతో చదివితే ఏదైనా సాధించవచ్చు

### -ఎంఈవో ఆరేపల్లి రాజయ్య



**సుల్తానాబాద్, ఏప్రిల్ 08 (నినాదం న్యూస్):**
విద్యార్థులు పట్టుదలతో చదివితే ఏదైనా సాధించ వచ్చునని మండలవిద్యాధికారిఆరెపల్లిరాజయ్య సూచించారు.సుల్తానాబాద్ మండలం గట్టెపల్లి గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత,ప్రైమరీ పాఠశాల వార్షికోత్సవం సోమవారం ఘనంగా నిర్వహించా రు.ఈ కార్యక్రమానికి మండల ఎంఈఓ రాజయ్య ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.అనంతరం ఆ యన మాట్లాడుతూ, విద్యార్తులు పట్టుదలతో చ దివి మంచి విజయాలు సాధించాలని,ఉత్తీర్ణత శాతం పెంచాలని కోరారు.అనంతరం విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి అన్న పూర్ణ, ప్రైమరీ పాఠశాల ఉపాధ్యాయులు విజేందర్ రెడ్డి, స్పెషల్ ఆఫీసర్ సమ్మిరెడ్డి, ఏ ఏ పి సి చైర్మన్ ఏ కళ్యాణి, మాజీ సర్పంచులు అరుణ జ్యోతి పెద్దన్న, రాజమౌళి, కనకయ్య, మాజీ ఎం పిటిసి శంకర్, డాక్టర్ సతీష్, ఉపాధ్యాయుని ఉపా ధ్యాయులు రవికుమార్, రాజమల్లు, ప్రణయ్, ఉ మాదేవి,రమాదేవి విద్యార్థినీ విద్యార్థులు వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ కార్యదర్శి పై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు

**మంథని ఏప్రిల్ 8 (నినాదం న్యూస్):**



మంథని మండలం ఆరెంద గ్రామపంచాయతీ మాజీ పంచాయతీ కార్యదర్శి సాగర్ రావు పైన అధికార దుర్వినియోగం చేసిన కారణంగా చర్యలు తీసుకోవాలని ఖమ్మంపల్లి మాజీ సర్పంచ్ సముద్రాల రమేష్ పంచాయతీ రాజ్ రూరల్ ఎంప్లాయిమెంట్ కమిషనర్ కు ఫిర్యాదు చేసినట్లు మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అరెంద గ్రామపంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్నప్పుడు రూ. 10 లక్షలు దుర్విని యోగం అయినట్టు విచారణలో తేలినప్పటికీ ఉన్నతాధికారులు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని ఆయన ఆరోపిస్తూ ఫిర్యాదులో పేర్కొన్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి అవినీతి అక్రమాలకు పాల్పడ్డ అధికారులపై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

## నీటి కొరతతో ఇబ్బందులు పడుతున్న ప్రజలు

- పట్టించుకోని అధికారులు
- బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి పోతర వేని క్రాంతి



**మంథని టౌన్ ఏప్రిల్ 08 (నినాదం న్యూస్ )**మంథని మున్సిపల్ పరిధిలో గత పది రోజుల నుండి త్రాగు నీరు రాక ప్రజలు నానా అవస్థలు పడుతున్న మున్సిపల్ అధికారులు కనీసం పట్టించుకోవడంలేదని మంగళవారం బిజెపి జిల్లా అధికార ప్రతినిధి పోతర వేని క్రాంతి అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ముఖ్యంగా మున్సిపల్ పరిధిలో ఉన్న 6వ వార్డ్ బోయిన్ పేట్ లో అసలు మిషన్ భగీరథ ఉన్నట్టా.. లేనట్టా.? అని ప్రశ్నించారు.ఏప్రిల్ నెల ప్రారంభంలోనే ఎండలు ఇలా ఉంటే ఇక ముందున్న మే ,జూన్ నెలల పరిస్థితి ఎలా ఉంటుందో అని ప్రజలు భయాందోళన చెందుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు .రెగ్యులర్ గా వచ్చే నల్లాల సంగతే ఇలా ఉంటే ఇక మిషన్ భగీరథ నల్లాల సంగతి అయితే నెలల తరబడి అగమ్య గోచరంగా మారింది అని ప్రజలు ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రజల గోడును అర్థం చేసుకొని ప్రతి ఇంటికి త్రాగు నీరు అందేవిధంగా ముందస్తు చర్యలు చేపట్టి నీటి సమస్యను తలెత్తకుండా పరిష్కరించాల్సిందిగా సంబంధిత మున్సిపల్ అధికారులనుకోరుతున్నామని లేదంటే ప్రతి ఇంట్లో ఖాళీగా ఉండే బిందె మున్సిపల్ ఆఫీస్ ప్రాంగణంలో ఉండక తప్పదని అధికారులకు ఆయన హెచ్చరించారు.

## ఉపాధి హామీలో ఫొటో యాప్‌ను తొలగించాలి

### -వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బూడిద గణేష్

**మంథని ఏప్రిల్ 8 (నినాదం న్యూస్):**



మంథని మండలం మల్లె పల్లి గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బూడిద గణేష్ మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ ఉపాధి హామీ పనిలో ఫోటో విధానం వల్ల కార్మికులు తీవ్రమైన సమస్యలను ఎదుర్కొంటున్నారని అన్నారు పని దిగిన తర్వాత ఫోటోల కోసం గంటల తరబడి మండుటెండలో కార్మికులు వేచి ఉండాల్సిన పరిస్థితి ఉందని అలాగే మొబైల్ ఫోనుకు సిగ్నల్ అందక ఫోటోలు తీయడంలో తీవ్ర అంతరాయం కలుగుతుందని అన్నారు. పని ప్రదేశంలో కనీస సౌకర్యాలు కూడా లేవని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు పెట్టే కొలతల వలన కార్మికులకు కూలి గిట్టుబాటు కావడం లేదని పనులు ప్రారంభమైన నాటి నుండి బిల్లులు ఇవ్వలేదని అన్నారు.ఆత్మీయ భరోసా కింద లబ్ధిదారులకు ఆర్థిక సాయం ఇవ్వలేదని విమర్శించారు. ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఉపాధి కూలీల సమస్యలను దృష్టిలో ఉంచుకొని ఫోటో యాప్ ను తొలగించి పని ప్రదేశంలో కనీస సౌకర్యాలు కల్పించి ఆత్మీయ భరోసా సహాయం వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఉపాధి కూలీలను కలుపుకొని పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

## బ్రాస్ బ్యాండ్ కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి

- పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణరావు
- నీరుకుల్లలో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే



**సుల్తానాబాద్, ఎప్రిల్ 08 (నినాదం న్యూస్):**
బ్రాస్ బ్యాండ్ కార్మికుల సమ స్యల పరిష్కారానికి కృషి చేస్తాన ని పెద్దపల్లి ఎమ్మెల్యే చింత కుంట విజయ రమ ణరావు హామీ ఇచ్చారు. సుల్తా నాబాద్ మండల కేంద్రం లో ఉమ్మడి కరీంనగర్ జిల్లా బ్రాస్ బ్యాండ్ వర్కర్స్ యూని యన్ ఆధ్వర్యంలోసాయి రాం గార్డెన్ లో ఏర్పాటుచేసిన ఉమ్మడి జిల్లా మ హా సభలకు ముఖ్యఅ తిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బ్రాస్ బ్యాం డు కార్మికుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీ సుకువెళ్లి వాటిని పరిష్కరించేందుకు తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అలాగే బ్యాండ్ కా ర్మికులకు ఈఎస్ఐ సౌకర్యం కల్పించే విధంగా జీ వోను అమలు పరిచే విధంగా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని చెప్పారు. అలాగే బ్యాండ్ పరికరా లను సబ్సిడీపై అందించేందుకు కృషి చేస్తానని అన్నారు. అలాగే కార్మికుల కోరిక మేరకు 50 సం వత్సరాలు దాటిన వారికి పెన్షన్ ఇచ్చే విధానాన్ని ముఖ్యమంత్రి, మంత్రుల దృష్టికి కార్మికులతో కలి సి తీసుకు వెళ్లి వాటి పరిష్కారానికి సహకరిస్తాన ని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు అంతటి అన్నయ్య గౌడ్, వ్యవ సాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మిను పాల ప్రకాష్ రావు, సాయిరీ మహేందర్, పారుపల్లి గుణపతి, కల్లేపల్లిజానీ, సురశ్యామ్, మహ్మద్ రఫీక్, బ్రాస్ బ్యాండ్ జిల్లా మండల స్థాయి నాయకులు రా ములు, రాజయ్య, సాహెబ్ హుస్సేన్, విజయ్ కు మార్, మల్లయ్య, లింగయ్య, శ్రీకాంత్, జహంగీ ర్,షాబుద్దీన్,కాజామీయా,తిరుపతిలతోపాటు పెద్ద సంఖ్యలో బ్యాండ్ కార్మికులు పాల్గొన్నారు.

# మహిళలను కోటీశ్వరులను చేయడమే కాంగ్రెస్ లక్ష్యం

- మంథని సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్



**మంథని ఏప్రిల్ 8 (నినాదం న్యూస్):**
కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని మంథని సింగిల్విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ అన్నారు. జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమంలో భాగంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అయిలి ప్రసాద్ ఆధ్వర్యంలో మంథని మండలం పుట్టపాక,చల్లపల్లి, అక్కెపల్లి గ్రామాల్లోని ఉపాధి హామీ పని స్థలాలకు వెళ్లి కూలీలకు మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ కోటిమంది మహిళలను కోటీశ్వరులను చేసేందుకు కాంగ్రెస్ మ్యానిఫెస్టో కమిటీ చైర్మన్ దుద్దిళ్ల శ్రీధర్ బాబు తమ మ్యానిఫెస్టో లో పెట్టిన ప్రకారం మహిళా శక్తిని వెలికితీసేందుకు తమ ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. ఇందులో భాగంగానే మహిళల పేరిటనే ఇందిరమ్మ ఇళ్ల మంజూరు, మహిళలపేరిటనే రేషన్ కార్డుల జారీ, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రూ.500లకే గ్యాస్ సిలిండర్లుఅందజేయడం జరుగుతుందని అన్నారు. అంతేగాకుండా ఆర్టీసిలో మహిళలు అద్దె బస్సులను నడుపుకోవడం, ప్రభుత్వ పాఠశాలల్లో తరగతి గదుల నిర్మాణం, భోజన పథకం లాంటి కార్యక్రమాలను మహిళలకు అప్పగించడం జరుగుతుందని అన్నారు. గత టీఆర్ఎస్ ప్రభుత్వం మహిళా సంఘాలను నిర్వీర్యం చేయడం జరిగిందని అన్నారు. తమ కాంగ్రెస్ ప్రభుత్వం మహిళామణులందరిని పారిశ్రామికవేత్తలుగా చూడాలన్న సంకల్పంతో వారికి ప్రభుత్వ పరంగా వివిధ పథకాలను అమలు చేయడం జరుగుతుందని అన్నారు. అంతేగాకుండా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మంత్రి శ్రీధర్ బాబు ఉన్న సమయం లోనే ఊరూర వరి ధాన్యం కొనుగోలు ఏర్పాటు చేసేకార్యక్రమానికి శ్రీకారం చుట్టారని అన్నారు. సన్న వడ్లకు క్వింటాళ్కు రూ.500 బోనస్, రేషన్ షాపు ల ద్వారా సన్న బియ్యం పంపిణీ లాంటి పథకాలను అమలు చేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమాల్లో కాంగ్రెస్ నాయకులు జనగామ నర్సింగారావు, పెండ్లి రమా, మూల సరోజన, కుదుదుల వెంకన్న, రావికంటి సతీష్, కొత్త శ్రీనివాస్, మంథని సత్యనారాయణ, ఆకుల కిరణ్, బూడిద శంకర్, చాట్లపల్లి సంతోష్, కల్వల రాజేశం, పోరెడ్డి తిరుపతి రెడ్డి, మంథని రాకేష్, ఊట్ల అనిల్, మంథని శ్రీనివాస్, మబ్బు తిరుపతి, అక్కపాక సది, భీముని వెంకటస్వామి,సేమంతుల ఓదెలు, కరుణ కృష్ణ, సాదుల శ్రీకాంత్, ఎరుకల ప్రవీణ్, రేపాక లక్ష్మణ్, ఎడ్ల శ్రావణ్, అయిలి శ్రీను, రాజేశం, సవాయి గట్టయ్య, కన్నూరి రాజబాపు, కన్నూరి సదానందం, రవి, కన్నూరి సుదర్శన్, మారిశెట్టి కుమార్, మునిగళ్ల ప్రదీప్, హుస్సేన్ బీ, తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరికి 5 కిలోల సన్నబియ్యం అందజేస్తున్న మోడి ప్రభుత్వం

- ఉచిత బియ్యం అందజేస్తున్న మోడీ చిత్రపటాన్ని రేషన్ షాపు ముందు ఉంచాలి
- బిజెపి రామగుండం ఇంచార్జి కందుల సంధ్యారాణి డిమాండ్



**గోదావరిఖని ఏప్రిల్ 08 (నినాదం న్యూస్)** బిజెపి రామగుండం నియోజకవర్గ ఇంచార్జ్ కందుల సంధ్యారాణి, అంతర్గాం మండల బిజెపి అధ్యక్షులు బోడకుంటి సుభాష్ ఆద్వర్యంలో మండలంలోని పలు గ్రామాల్లో ఉన్న రేషన్ షాప్ దుకాణాలను సందర్శించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, పేదల సంక్షేమం పట్ల ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తీసుకుంటున్న చర్యలు ప్రశంసనీయమని అన్నారు. ముఖ్యంగా ప్రధాన్ మంత్రి గరీబ్ కళ్యాణ్ అన్న యోజన పథకం ద్వారా ప్రతి పేద కుటుంబానికి ఉచితంగా సన్న బియ్యం అందించబడుతోందని, ఇది సామాజిక సమానత్వానికి ప్రధాన ఉదాహరణ అని పేర్కొన్నారు.దీని ఫలితంగా ప్రతీ పెదవానికి ఆహార భద్రత లభించిందన్నారు...పథకం ద్వారా లబ్ధి పొందుతున్న ప్రతి పేద కుటుంబానికి ఈ సమాచారం సులభంగా అందాలంటే, ప్రధానమంత్రి మోడీ చిత్రపటాన్ని ప్రతి రేషన్ షాపు వద్ద ఏర్పాటు చేయాలని డీలర్లను ఆమె డిమాండ్ చేశారు.కరోనా కష్టకాలం నుండి ఉచిత బియ్యం అందజేస్తున్న మోడీ చిత్రపటాన్ని రేషన్ షాపు ముందు ఉంచాలని, కేంద్ర ప్రభుత్వం అందజేస్తున్న ఉచిత 5 కిలోల బియ్యానికి ఒక్క కిలో బియ్యాన్ని కలిపి ఒక్కొక్కరికి 6 కిలోల బియ్యాన్ని అందజేస్తూ... మొత్తం రాష్ట్ర ప్రభుత్వమే ఉచిత సన్న బియ్యం అందజేస్తుందని ఇక్కడి కాంగ్రెస్ నాయకులు ప్రచారం చెయ్యడం విడ్డూరంగా ఉందన్నారు.అలాగే, కేంద్ర ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించేందుకు గ్రామస్థాయిలో బిజెపి కార్యకర్తలు ప్రజల్లోకి వెళ్లాలని, వారికి వివరణాత్మకంగా తెలియజేయాలని ఆమె సూచించారు.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు బాలసాని సత్యం గౌడ్,మాడ అనిల్ రెడ్డి, గుడి శంకర్ రెడ్డి, బాధవత్ అనిల్ నాయక్, మాడ ప్రభాకర్ రెడ్డి,మట్ట విష్ణు రెడ్డి, ఆవుల విజయ్ పాల్, పసుల రాజశేఖర్ రెడ్డి, అలకుంట మల్లేష్ తదితరులు పాల్గొన్నారు...

## పీఎం సూర్య ఘర్ పథకంపై అవగాహన కల్పించాలి



**పెద్దపల్లి, ఏప్రిల్08(నినాదం):**
పెద్దపల్లి జిల్లాలోని ప్రజలకు పీఎం సూర్య ఘర్ పథకం పై అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.మంగళవారం సోలార్ విద్యుత్ పై సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, తెలంగాణ రెడ్కో ద్వారా పీఎం సూర్య ఘర్ - ముఫ్త్ బీజ్లీ యోజన పథకం అమలు చేస్తున్నామని,ఈ పథకం క్రింద ప్రజలు స్వచ్ఛందంగా ఇంటి పై రూఫ్ టాప్ సోలార్ ప్లాంట్ ఏర్పాటు చేసుకుంటే ప్రభుత్వం సబ్సిడీ అందిస్తుందని అన్నారు. ఇంటి పై 2 కిలో వాట్ రూఫ్ టాప్ సోలార్ ప్లాంట్ ఏర్పాటు చేసుకుంటే 150 యూనిట్ల వరకు, 3 కిలో వాట్ రూఫ్ టాప్ సోలార్ ప్లాంట్ ఏర్పాటు చేసుకుంటే 300 యూనిట్ల వరకు ప్రతి నెలా ఉచితంగా విద్యుత్ పొందవచ్చని అన్నారు.ఇంటి పై ఏర్పాటు చేసుకునే రూఫ్ టాప్ సోలార్ ప్లాంట్ కు ప్రభుత్వం సబ్సిడీ అందిస్తుందని, కిలో వాట్ కు 30 వేలు , 2 కే.డబ్ల్యూ కు 60 వేలు,3 కే.డబ్ల్యూ కు 78 వేల సబ్సిడీ ప్రభుత్వం అందిస్తుందని అన్నారు.ప్రభుత్వం రెడ్కో ద్వారా అందించే వివిధ సబ్సిడీలను వివిధ శాఖల అధికారుల ద్వారా సమన్వయంతో ప్రజలకు అవగాహన కల్పించాలని కలెక్టర్ ఆదేశించారు.సోలార్ ప్లాంట్ ను మన ఇంటి పై ఏర్పాటు చేసుకోవడం ద్వారా మనకు ఉచిత విద్యుత్ అందుతుందని,మన అవసరాలకు మించి అధికంగా విద్యుత్ ఉత్పత్తి చేసే సమయంలో గ్రిడ్ కు విక్రయించడం ద్వారా మనకు ఆదాయం కూడా లభిస్తుందని అన్నారు.ఈ సమావేశంలో జడ్పీ సీఈవో నరేందర్,డి.ఆర్.డి.ఓ కాలిందిని,ఎల్.డి.ఎం.వెంకటేష్,సంబంధిత అధికారులు,విద్యుత్ శాఖ ఏఈ సురేష్, తదితరులు పాల్గొన్నారు.

## నిర్దేశిత సమయంలో అభివృద్ధి పనులు పూర్తి కావాలి



**పెద్దపల్లి, ఏప్రిల్-08(నినాదం న్యూస్):**
పంచాయతీరాజ్ శాఖ పరిధిలో చేపట్టిన అభివృద్ధి పనులను నిర్దేశిత సమయంలో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ.హర్ష అన్నారు. మంగళ వారం పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ పై సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ,మన జిల్లాలో చేపట్టిన 7 తహశీల్దార్ నూతన కార్యాలయ భవన నిర్మాణ పనులు సకాలంలో పూర్తి చేయాలని, రాబోయే జనవరి 1,2026 నాటికి నూతన తహశీల్దార్ కార్యాలయాల ప్రారంభోత్సవం కావాలని అన్నారు. మంథని పట్టణంలో 4.5 కోట్లతో చేపట్టిన సమీకృత కార్యాలయాల సముదాయం పనులను రాబోయే ఉగాది నాటికి పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. గ్రామీణ పంచాయతీ రాజ్ విభాగానికి సంబంధించి పురోగతి ఉన్న పనులు త్వరగా పూర్తి చేసి ప్రజలకు అందు బాటులోకి తీసుకొని రావాలని అన్నారు. జిల్లాలోని హెల్త్ సెంటర్స్ మరమ్మత్తు పనులు,సబ్ సెంటర్ భవనాలు, పాఠశాలల మరమ్మత్తు,కాంపౌండ్ వాల్ నిర్మాణ పనులు, రెసిడెన్షియల్ పాఠశాలల,హస్టల్స్ మరమ్మత్తు పనులకు నిధులు మంజూరు చేయడం జరిగిందని,అందుబాటులో ఉన్న నిధులను వినియోగించుకుంటూ సమ్మర్ సీజన్ పూర్తయ్యే లోపు పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో ఈ.ఈ పంచాయతీరాజ్ గిరీష్ బాబు,డి. ఆర్.డి.ఓ.కాలిందిని, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ కూలీలను పరామర్శించిన నాయకులు



**మంథని టౌన్ ఏప్రిల్ 08 (నినాదం న్యూస్)** మంథని మండలం గాజులపల్లి గ్రామానికి చెందిన ఉపాధి హామీ కూలీలు మంగళవారం ఉపాధి హామీ పనులు చేసే క్రమంలో తేనెటీగలు దాడి చేయడంతో 11 మంది కూలీలకు తీవ్రమైన గాయాలు కావడంతో మంథని ప్రభుత్వ ఆసుపత్రిలో చేరి చికిత్స పొందుతున్న కార్మికులను ప్రజాసంఘాల నాయకులు పరామర్శించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ తేనెటీగల దాడికి గురైన కార్మికులకు మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లకు విజ్ఞప్తి చేశారు.ఉపాధి హామీ పథకంలో పని చేసే కార్మికులకు బీమా సౌకర్యం కల్పించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీఓ శేషయ్య సూరి, ఎపిఓ సదానందం ,టెక్నికల్ అసిస్టెంట్ సారమ్మ ,ఫీల్డ్ అసిస్టెంట్ దేవేందర్, ప్రజాసంఘాల నాయకులు బూడిద గణేష్, ఆర్ల సందీప్, గొర్రెంకల సురేష్ ,మంథని లింగయ్య ,బావు ,రవి తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ



**కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 08(నినాదం న్యూస్):**
కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్ నగర్ పట్టణంలోని సంతోష్ ఫంక్షన్ హాల్లో మంగళవారం సిర్పూర్ ఎమ్మెల్యే డాక్టర్ పాల్వాయి హరీష్ బాబు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. 314 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి మరియు షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ చేసినట్లు తాసిల్దార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆడబిడ్డ పెళ్లి కోసం ప్రభుత్వం అందిస్తున్న ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని మహిళలకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో కిరణ్, ఆర్ఐ సిద్దార్థ్, భాజపా పట్టణ అధ్యక్షులు ఆర్మీ శివ, మండల అధ్యక్షులు పుల్ల అశోక్, సీనియర్ అసిస్టెంట్ ప్రమీల, తదితరులు పాల్గొన్నారు.

## ర్యాపిడ్ గ్రావిటీ ఫిల్టర్ ద్వారా తాగునీరు సరఫరా చేయాలి

**మంచిర్యాల ప్రతినిధి, ఏప్రిల్ 8(నినాదం న్యూస్)**
సింగరేణి ఉద్యోగులకు ర్యాపిడ్ గ్రావిటీ ఫిల్టర్ విధానం ద్వారా స్వచ్ఛమైన తాగునీరు అందించాలని టీబీజీకేఎస్ కేంద్ర ప్రధాన కార్యదర్శి సురేందర్ రెడ్డి పేర్కొన్నారు. నస్పూర్ లో నూతనంగా నిర్మిస్తున్న ర్యాపిడ్ గ్రావిటీ ఫిల్టర్ పనులు నత్త నడకగా సాగుతున్నాయని పేర్కొన్నారు. శ్రీరాంపూర్ ఏరియాలోని అన్ని కాలనీలలో సప్లై చేస్తున్న గోదావరి రక్షిత మంచినీటిని వేసవికాలం దృశ్య సకాలంలో సరైన టైంలో సప్లై చేస్తూ ప్రస్తుతం సప్లై చేస్తున్న 45 నిమిషాల కాల వ్యవధి నుండి 60 నిమిషాల వరకు అన్ని కాలనీలలో సరఫరా చేయాలని పేర్కొన్నారు. శ్రీరాంపూర్ కాలనీ, ఆర్కే- 8 కాలనీ మరియు సిసిసి ఏరియాలో ఆర్వో ప్లాంట్లు లేనందువలన కార్మిక కుటుంబాలు చాలా ఇబ్బందులకు గురవుతున్నారని కావున వెంటనే ఈ మూడు ఏరియాలలో ఆర్ వో ప్లాంట్లను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఏరియాలోని అన్ని కాలనీలలో క్వార్టర్లలో రూఫ్ లీకేజీలు మరియు రిపేర్లను రాబోవు వర్షాకాలం దృశ్య ఇప్పుడే రిపేర్ చేయాలని అంతేకాకుండా క్వార్టర్లు యందు పిట్ హెడ్ వాటర్ ట్యాంకులను ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. వేసవికాలం దృశ్య డ్యూటీ నుండి వచ్చి కార్మికులు రెస్ట్ (విశ్రాంతి) తీసుకునే సమయంలో కరెంటు కోతలను నివారించి నిరంతరం కార్మికులు నివసించే కాలనీలకు విద్యుత్ సరఫరా చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీరాంపూర్ ఏరియా ఉపాధ్యక్షులు పెట్టం లక్ష్మణ్ గారు డిప్యూటీ ప్రధాన కార్యదర్శి బండి రమేష్ గారు, సంయుక్త కార్యదర్శి పానుగంటి సత్తయ్య గారు, కేంద్ర చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ పొగాకు రమేష్ గారు, కేంద్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ అన్వేష్ రెడ్డి గారు, కేంద్ర కార్యవర్గ సభ్యులు ఎండి లాల, ముత్యాల రమేష్, గోనె స్వామి, గోపి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## సంఘ విద్రోహ శక్తులకు సహకరించవద్దు



**చెన్నూర్ ఏప్రిల్ 8. ( నినాదం న్యూస్ )**
చెన్నూర్ రూరల్ సీఐ డి సుధాకర్, కోటపల్లి ఎస్సై రాజేందర్ పేర్కొన్నారు. తెలంగాణ-మహారాష్ట్ర సరిహద్ద గ్రామమైన వెంచపల్లి గ్రామం ను తనిఖీ చేశారు ప్రాణహిత నది తీరంను సందర్శించి పడవలు నడిపే యజమానులు, మత్స్యకారులతో మాట్లాడారు. సరిహద్దులలో అనుమానా స్పదంగా ఎవరైనా సంచరించినా, కదలికలలో తేడా కనిపించిన వెంటనే పోలీస్ లకు సమాచారం అందించాలన్నారు. సరిహద్దు గుండా రాకపోకలు సాగిస్తున్న ప్రయాణికులతో మాట్లాడి వారి వివరాలు నమోదు చేశారు. అనంతరం గ్రామంలో సమావేశం ఏర్పాటు చేసి గ్రామస్తులతో మాట్లాడారు. గ్రామంలో సీసీ కెమెరాల ఏర్పాటు కు గ్రామస్తులు సహకరించాలని సూచించారు. సీసీ కెమెరాల ద్వారా నేరాల నియంత్రణ సాధ్యం అవుతుందని పేర్కొన్నారు. సైబర్ మోసాలు జరుగుతున్న తీరును వివరించారు. సైబర్ నేరాల నియంత్రణ చర్యలను వివరించారు. డ్రగ్స్, గంజాయి నియంత్రణ కు సహరించాలని, గ్రామాల్లో మత్తు పదార్థాల విక్రయాలు జరిగిన, సేవించిన పోలీస్ లకు తెలియచేయలన్నారు. మహిళ భద్రత కు భంగం కలిగిస్తే చర్యలు తప్పవన్నారు.

## జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమం



**కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 08 (నినాదం న్యూస్):**
కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా లోని కాగజ్ నగర్ పట్టణంలో 21, 22 ,26,30 వార్డులు, మార్కెట్ ఏరియాలో జై బాబు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. డీసీసీ అధ్యక్షుడు విశ్వప్రసాద్ , ఎమ్మెల్సీ దండే విఠల్ హాజరయ్యారు.ఎమ్మెల్సీ దండే విఠల్ మాట్లాడుతూ దేశంలో అప్రజాస్వామిక నియంతృత్వ పాలన కొనసాగిస్తునటువంటి బీజేపీ పార్టీ విధానాలను ఎండగట్టాలన్నారు. నిండు పార్లమెంట్ సభలో కేంద్ర మంత్రి అమిత్ షా బాబాసా హెబ్ అంబేద్కర్ ని అవహేళన చేస్తూ మాట్లాడారన్నారు. ఈ దేశపు రాజ్యాంగాన్ని మార్చాలని పదే పదే ప్రయ త్నిస్తున్న బీజేపీ, ఆర్ ఎస్ ఎస్ విధానాలను ప్రజలకు తెలియజేయాలని అన్నారు.

# ప్రభుత్వంపై ప్రజలు తిరగబడే సమయం ఆసన్నమైంది

- కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఎమ్మెల్యే గంగుల కమలాకర్



**కరీంనగర్, ఏప్రిల్8 (నినాదం న్యూస్) :** చలోవరంగల్ పేరుతో బిఆర్ఎస్ పార్టీ నిర్వహించబోయే రజతోత్సవ సభ సన్నాహాకా సమావేశాన్ని నేడు మాజీమంత్రి కరీంనగర్ శాసనసభ్యులు గంగుల కమలాకర్ అధ్యక్షతన కరీంనగర్ నగరం లోని ఒక ప్రైవేటు ఫంక్షన్ హాల్లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కరీంన గర్ నియోజకవర్గంలోని బిఆర్ఎస్ శ్రేణులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గంగుల మాట్లాడుతూ,. టిఆర్ఎస్ పార్టీ స్థాపించి 25 ఏళ్లు పూర్తవుతున్న సంద ర్భంగా వరంగల్ లో లక్షలాది మందితో ఈనెల 27వ తారీఖున భారీ బహిరంగ సభ జరగనున్న నేపథ్యంలో పార్టీ నాయ కులకు కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ కు కరీంనగర్ అంటే ఎనలేని ప్రేమనీ అదే విధంగా కరీంనగర్ ప్రజలకు కేసీఆర్ అంటే ఎంతో అభిమానం అన్నారు. 2001లో సింహగర్జన పేరుతో కెసిఆర్ మొదటి సమావేశాన్ని కరీంనగర్ లోనే ఏర్పాటు చేసి టిఆర్ఎస్ పార్టీని ఏర్పాటు చేశారని గుర్తు చేశారు. తదనంతరం తెలంగాణ ఉద్యమం చేపట్టి తెలంగాణ సాధించారని తద్వారా.. తెలంగాణ రాష్ట్రం పదేళ్లలో గణనీయంగా అభివృద్ధి చెందిం దన్నారు. ఐతే. గత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు అబద్దాల హామీలనిచ్చి గద్దెనెక్కిందన్నారు. ప్రభుత్వ అధికారంలోకి వచ్చి సంవత్సరంనర కాలం గడిచినా నేటి వరకు ప్రజలకు చేసిన అభివృద్ధి శూన్యం అన్నారు. ప్రభుత్వ పాలన కుంటిపడిందని విమర్శించారు. ప్రభుత్వంపై ప్రజలు తిరగబడే సమయం ఆసన్నమైందని ఈ సందర్భంగా వారు తెలియజేశారు. సమావేశం అనంతరం ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు కార్యకర్తలు కరీంనగర్ నియోజకవర్గానికి సంబంధించి పదివేల మందికి తగ్గకుండా బహిరంగ సభకు హాజరవుతామని ఎమ్మెల్యే గంగు లకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్ర మంలో.. మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణరావు, బిఆర్ఎస్ నగరశాఖ అధ్యక్షులు చల్ల హరిశంకర్, బిఆర్ఎస్ పార్టీ కరీంనగర్ రూరల్ మండల శాఖ అధ్యక్షులు పెండ్యాల శ్యాంసుందర్ రెడ్డి, కొత్తపల్లి మండల శాఖ అధ్యక్షులు కాసారపు శ్రీనివాస్ గౌడ్, కొత్తపల్లి మున్సిపల్ మాజీ చైర్మెన్ రుద్ర రాజు, మాజీ ఎంపీపీలు తిప్పర్తి లక్ష్మయ్య, పిల్లి శ్రీలత మహేష్, కరీంనగర్ జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్లు, పొన్నం అనిల్ కుమార్ గౌడ్, ఏనుగు రవీందర్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రెడ్డవేణి మధు, జిల్లా పరిషత్ మాజీ కోఆప్షన్ సభ్యులు జమీలుద్దీన్, మాజీ మండల కో ఆప్షన్ సభ్యులు సాబీర్ భాష, దుర్షెడ్ ఫ్యాక్స్ చైర్మన్ తోట తిరుపతి, వైస్ చైర్మన్ నర్సయ్య, బిఆర్ఎస్ నగర ప్రధాన కార్యదర్శి గడ్డం ప్రశాంత్ రెడ్డి, బిఆర్ఎస్ మైనార్టీ నగర శాఖ అధ్యక్షులు మీర్ షౌకత్ ఆలీ, నియోజకవర్గ యువత ప్రధాన కార్యదర్శి గంగాధర చందు,నగర యువత మైనార్టీ ప్రధాన కార్యదర్శి నవాజ్ హుస్సేన్, బిఆర్ఎస్ పార్టీ డివిజన్ల అధ్యక్షులు, బిఆర్ఎస్ పార్టీ మాజీ ప్రజా ప్రతినిధులు, బిఆర్ఎస్ పార్టీ యూత్ సభ్యుల తో పాటు నియోజకవర్గంలోని ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజలు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

- ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి దాంసింగ్ పిలుపు




**వనపర్తి ప్రతినిధి, ఏప్రిల్ 8 (నినాదం న్యూస్) :** ప్రజలు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి దాంసింగ్ పిలుపునిచ్చా రు. మంగళవారం వనపర్తి మండలం చందాపూర్ గ్రామంలో వనపర్తి ప్రభుత్వ డిగ్రీ కళాశాల (కో–ఎడ్యుకేషన్) కు చెందిన ఎన్ఎస్ఎస్ 3,4 యూనిట్స్ ఆధ్వ ర్యంలో రెండవ రోజు స్పెషల్ క్యాంపు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామం లోని ప్రభుత్వ పాఠశాల ఆవరణలో పరిస రాలను పరిశుభ్రం చేశారు. స్వచ్ఛభారత్ లో భాగంగా విద్యార్థిని, విద్యార్థులు శ్రమదానం నిర్వహించి పాఠశాల వెనుక భాగంలోని ముళ్ళ కంచెలను తొలగించి చెత్తను తీసి గ్రామపంచాయతీ ట్రాక్టర్ లో వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామస్తులు ఎప్పటికప్పుడు పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవడంతో పాటు పిచ్చి మొక్కలను తొలగించాలని కోరారు. చెత్తా,చెదారం వల్ల దుర్వాసనతో పాటు విషసర్పాలు సంచరిస్తాయని, దీనివల్ల ప్రమాదాలు జరుగుతాయని ఆయన పేర్కొన్నారు. నీళ్లను ఎక్కువ కాలం నిలువ ఉండకుండా చూసుకోవాలని, నీళ్ల ట్యాంకుల్లో బ్లీచింగ్ పౌడర్ చల్లుకోవాలని, ప్లాస్టిక్ ను నిషేధించాలని సూచించారు. ప్రతి ఒక్కరు పర్యావరణాన్ని పరిరక్షించు కోవాలని, గ్రామంలో కలిసి ఉంటే ఏదైనా సాధించవచ్చని అన్నారు. ఎన్ఎస్ఎస్ సహాయ ప్రోగ్రాం కో–ఆర్డినేటర్ వెంకట స్వామి, పంచాయతీ కార్యదర్శి రాజేష్, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.



# ఏసీబీకి చిక్కిన కమ్యూనిటీ కోఆర్డినేటర్

- పదివేలు లంచం తీసుకుంటుండగా పట్టుకున్న ఏసీబీ
- గత కొద్ది మాసాలుగా వేధిస్తున్నాడని బాధితురాలు ఆవేదన



**జమ్మికుంట, ఏప్రిల్ 8 (నినాదం న్యూస్) :** జమ్మికుంట పట్టణంలోని గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ లో పనిచేస్తున్న కమ్యూనిటీ కోఆర్డినేటర్ పసర కొండ సురేష్ పదివేల రూపాయలు లంచం తీసుకుంటుండగా ఏసీబీ డిఎస్పి రమణమూర్తి ఆధ్వర్యంలో పట్టుకున్నారు. బాధితురాలు పెద్దంపల్లి గ్రామానికి చెందిన గ్రామ సమైక్య సంఘం అసిస్టెంట్ దొడ్డే స్వప్న తెలిపిన వివరాల ప్రకారం గత కొద్ది మాసాలుగా తన వేతనం ఇవ్వకుండా జాప్యం చేస్తున్నాడని, తనకు రావలసిన 60000 జీతానికి గాను 20వేల రూపాయలు లంచం ఇవ్వాలని సురేష్ డిమాండ్ చేసినట్లు తెలిపింది. మొదట నాలుగువేల రూపాయలు ఇచ్చినప్పటికీ మిగతా 16 వేల రూపాయలు ఇవ్వాలని వేధింపులకు గురి చేశాడని బాధితురాలు ఆవేదన వ్యక్తం చేసింది. అతని బాధ భరించలేక ఏసీబీని ఆశ్రయించింది. మంగళవారం కమ్యూనిటీ కోఆర్డినేటర్ సురేష్ కు పదివేల రూపాయలు లంచం ఇస్తుండగా ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్గా పట్టుకున్నారు. లంచం తీసుకున్న సీసీని కరీంనగర్ కోర్టులో హాజరు పరిచి తదుపరి చర్యలు తీసుకుంటామని ఏసీబీ డిఎస్పి రమణమూర్తి తెలిపారు. లంచం అడిగినట్లయితే 1064 కు కాల్ చేయాలని ఆయన పేర్కొన్నారు. ఈ సోదాలో సిఐలు కృష్ణకుమార్, పున్నం చందర్ తోపాటు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


## సీసీ వేధింపులు భరించలేకనే ఫిర్యాదు : బాధితురాలు స్వప్న



కమ్యూనిటీ కోఆర్డినేటర్ గా పనిచేస్తున్న సురేష్ ప్రతినెల తమకు వస్తున్న జీతం ఇవ్వకుండా ఆరు నెలలు సంవత్సరం కాగానే తనకు లంచం ఇవ్వాలని వేధింపులకు గురి చేసేవాడని, ఇప్పటికీ చాలాసార్లు అతనికి డబ్బులు ఇవ్వడం జరిగిందని పేర్కొంది. తనలాగే మిగతా వారిని కూడా డబ్బులు ఇవ్వాలని డిమాండ్ చేసేవాడని, తనలాగే మిగతావారు ఇబ్బంది పడకూడదనే ఉద్దేశంతో ఏసీబీని ఆశ్రయించినట్లు పేర్కొంది. మంత్రి సీతక్క చొరవ మేరకు ప్రతినెల తమకు జీతాలు వస్తున్న ఇలాంటి అధికారులు జాప్యం చేస్తూ నెలలు దాటే వేస్తున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేసింది. ఇలాంటి వారిపై అధికారులు కఠిన చర్యలు తీసుకుంటేనే మాలాంటి చిన్న స్థాయి ఉద్యోగుల జీవితాలు బాగుంటాయని ఆమె అన్నారు. చాలీచాలని జీతాలతో జీవితాలను నెట్టుకొస్తున్నామని వచ్చే జీతంలో బతకడమే కష్టంగా ఉంటే అధికారులు లంచాలు కావాలని వేధింపులకు గురి చేస్తూ మహిళలను ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. నాలాంటి ఎంతోమంది మహిళలు ఈ మనోవేదనను అనుభవిస్తున్నారని ఈ పరిస్థితి మరెవరికి రాకుండా ఉండడానికి ఏసీబీని ఆశ్రయించాల్సి వచ్చిందని ఆమె ఈ సందర్భంగా పేర్కొన్నారు.

NINADAM CINEMA

## క్యూట్ స్మైల్‌తో కట్టిపడేస్తోన్న కుర్ర హీరో..



కుర్ర హీరో తేజ సజ్జా క్రేజ్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అక్కర్లేదు. బాల నటుడిగా సినీ ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చినా ఈ హీరో చిన్నప్పుడే ఫుల్ క్రేజ్ సొంతం చేసుకున్నాడు. చూడాలని ఉంది, రాజకుమారుడు, కలిసుందాంరాం, యువరాజు, దీవించండి, బాచి, ప్రేమ సందడి, ఆకాశ వీధిలో, ఇంద్రుడు, గంగోత్రి, ఒట్టేసి చెబుతున్నా, వసంతం, అడవి రాముడు, ప్రియమాన తోళి, ఠాగూర్, సాంబా, బాలు, నా అల్లుడు, అందరివాడు, చత్రపతి, శ్రీరామదాసు, ఆస్ట్రామ్, బాస్ వంటి చిత్రాల్లో నటించి ప్రేక్షకుల్ని మెప్పించాడు. ఇక ఓ బేబీ చిత్రంతో హీరోగా ఎంట్రీ ఇచ్చాడు. తర్వాత జోంబీ రెడ్డి మూవీలో అవకాశం కొట్టేసి తన నటనా రూపం చూపించాడు. తర్వాత ఇష్క్, అద్భుతం, హనుమాన్ సినిమాల్లో నటించి మెప్పించారు. ముఖ్యంగా ప్రశాంత్ వర్మ దర్శకత్వంలో తెరకెక్కిన హనుమాన్ సినిమా అయితే బాక్సాఫీసు వద్ద కాసుల వర్షం కురిపించింది. బ్లాక్ బస్టర్ హిట్ కొట్టింది. ప్రస్తుతం తేజ సజ్జా మిరాయ్ సినిమాలో నటిస్తున్నాడు. ప్రస్తుతం ఈ చిత్ర షూటింగ్ శరవేగంగా జరుపుకుంటోంది. ఈ సినిమాకు కార్తీక్ ఘట్టమనేని దర్శకత్వం వహించగా.. టీజీ విశ్వప్రసాద్ నిర్మిస్తున్నారు. ఈ మూవీ తెలుగు, తమిళం, హిందీ, మలయాళం, మరాఠీ, బెంగాలీ భాషల్లో 2 డి, 3 డి ఫార్మెట్‌లో ప్రపంచవ్యాప్తంగా విడుదల అవ్వనుంది. ఓ వైపు సినిమాల్లో బిజీగా ఉన్నప్పటికీ మరోవైపు సోషల్ మీడియాలో కూడా యాక్టివ్‌గా ఉంటున్నాడు. తాజాగా ఈ నటుడు అదిరిపోయే ఫొటో షూట్ చేశాడు. క్యూట్ గా నవ్వుతూ ఫొటోలకు ఫోజులిచ్చాడు. కళ్లద్దాలు పెట్టుకుని దిగిన ఈ పిక్స్ అభిమానులతో పంచుకుని ఓ క్యాప్షన్ జత చేశాడు. 'ఇంకొంచెం నవ్వుతూ' అని రాసుకొచ్చారు. ప్రస్తుతం తేజ సజ్జా ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.

## మంచు ఫ్యామిలీలో మరోసారి రచ్చ..



గత కొన్ని రోజులుగా టాలీవుడ్ స్టార్ ఫ్యామిలీస్‌లో ఒకటైన మంచు కుటుంబంలో అన్నదమ్ముల మధ్య ఆస్తి తగదాలు జరుగుతున్న సంగతి తెలిసిందే. ఒకరిపై ఒకరు దాడులు చేయించారని కూడా ఆరోపణలు వచ్చాయి. అయితే, తాజాగా మరోసారి వీరి మధ్య విభేదాలు భగ్గుమన్నాయి. తాము ఇంట్లో లేని సమయంలో తన ఇల్లును ధ్వంసం చేశారని అన్న మంచు విష్ణుపై తమ్ముడు మంచు మనోజ్ మంగళవారం నార్సింగ్ పీఎస్‌లో ఫిర్యాదు చేశారు. తన కూతురు దేవసేన పుట్టిన రోజు సందర్భంగా రాజస్థాన్ వెళ్లగా, జల్‌పల్లి ఇంట్లోకి 150 మంది చొరబడి విధ్వంసం సృష్టించారని ఆ ఫిర్యాదులో పేర్కొన్నారు. ఇంట్లోని విలువైన వస్తువులతోపాటు కార్లను ఎత్తుకెళ్లారని తెలిపారు. అవన్నీ విష్ణు ఆఫీసులో ఉన్నాయని ఆరోపించారు. తన తండ్రి మోహన్ బాబుతో మాట్లాడే ప్రయత్నం చేయగా, తను అందుబాటులోకి రాలేదని అందుకే ఫిర్యాదు చేస్తున్నట్లు పేర్కొన్నారు. మరి మనోజ్ ఫిర్యాదుపై మంచు విష్ణు స్పందిస్తాడా లేదా చూడాలి.

# ఊహించని లుక్‌లో దర్శనమిచ్చిన టాలీవుడ్ నటి..



సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు చిత్రంతో టాలీవుడ్ ఇండస్ట్రీకి ఎంట్రీ ఇచ్చిన ని తేజస్వి మదివాడ గురించి స్పెషల్‌గా చెప్పాల్సిన అక్కర్లేదు. ఈ సినిమాలో సైడ్ క్యారెక్టర్ రోల్‌లో కనిపించి ప్రేక్షకుల మెప్పు పొందింది. మరుసటి సంవత్సరమే మనం అండ్ నితిన్ హార్ట్ ఎటాక్ సినిమాల్లో కూడా అవకాశం కొట్టేసి తన ప్రతిభ చాటింది. నటించింది సహాయ పాత్రల్లో అయినప్పటికీ ప్రేక్షకుల వద్ద ప్రశంసలు దక్కించుకుంది. తర్వాత రామ్ గోపాల్ వర్మ హర్రర్ సినిమా ఐస్ క్రీం లో మొదటి ప్రధాన పాత్ర పోషించింది . ఈ మూవీ బాక్సాఫీసు వద్ద కాసుల వర్షం కురిపించింది. మంచి విజయం అందుకుంది. ఈ దెబ్బకు తేజస్వికి వరుస అవకాశాలు దక్కాయి. లవర్స్, అనుక్షణం, మళ్ళీ మళ్ళీ ఇది రాని రోజు, శ్రీమంతుడు , పండగ చేస్కో, ఓంకార్, రాజు గారి గది , ఊర్వసి వో రాక్షసి వో, సుబ్రమణ్యం ఫర్ సేల్, నట్పుతిగారం..నాన్న నేను నా బాయ్‌ఫ్రెండ్స్, రోజులు మారాయి, మిస్టర్, బాబు బాగా బిజీ, బాలకృష్ణుడు, నిబద్ధత, హైడ్ ఎన్ సీక్ వంటి సినిమాల్లో నటించి మెప్పించింది. ఇకపోతే ఈ బ్యూటీ తాజాగా హాట్ లుక్‌లో కనిపించి.. జనాల్ని ఉక్కిరిబిక్కిరి చేస్తోంది. కనిపించి కనిపించని ఎద అందాలు, థైస్ షోతో నెటిజ న్లను ఆకట్టు కుంటుంది. ఈ అమ్మడు లేటెస్ట్ ఫొటో షూట్ నెట్టింట వైరల్ అవుతోంది.

## ఆ సినిమా హిట్ అవుతుందని ఊహించలేదు



టాలీవుడ్ యంగ్ హీరోయిన్ ప్రియాంక జువాల్కర్ 'టాక్సీవాలా సినిమాతో ఇండస్ట్రీకి పరిచయం అయింది. విజయ్ దేవరకొండ హీరోగా నటించిన ఈ చిత్రం 2018లో వచ్చి హిట్‌గా నిలిచింది. దీంతో పలు సినిమాల్లో ప్రియాంక నటించింది కానీ అంతగా ఫేమ్ సంపాదించుకోలేకపోయింది. ఇక ఇటీవల 'మ్యాడ్ స్క్వేర్' మూవీలో ఐటమ్ సాంగ్ చేసి అందరినీ ఆశ్చర్యపరిచింది. తాజాగా, ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న ప్రియాంక షాకింగ్ కామెంట్స్ చేసింది. "నేను సినిమాలు ట్రై చేస్తున్న సమయంలో నాకు విజయ్ దేవరకొండ సరసన అవకాశం వచ్చింది. దీంతో ఒక వారం రోజుల షూటింగ్ పూర్తయ్యే వరకు నేను ఎవరికీ ఈ విషయం చెప్పలేదు. అయితే ఈ సినిమా గీత ఆర్ట్స్ బ్యానర్‌లో వస్తుంది. పెద్ద కంపెనీలో నాకు మొదటి చిత్రం అసలు ఆ ప్రాజెక్ట్‌లో ఉంటానో లేక మధ్యలోనే తీసేస్తారేమో అనే భయం ఉండేది. అందుకే షూటింగ్ స్టార్ అయిన వారం రోజుల తర్వాత మా ఇంట్లో చెప్పాను. అసలు ఈ సినిమా హిట్ అవుతుందని అనుకోలేదు.మాటే వినదుగా సాంగ్ నన్ను వదలదుగా!" అని చెప్పుకొచ్చింది. ఇక యాంకర్ ఆ తర్వాత వచ్చిన గ్యాప్ గురించి ప్రశ్నించగా.. అంత గ్యాప్ వస్తుందని నేను కూడా ఊహించలేదు. నాకూడా వరుస సినిమాలతో బిజీగా ఉండాలని ఉంటుంది. కానీ ఆఫర్లు రాలేదు. నేను సినిమా ఓకే చేసే ముందు స్టోరీ వింటాను. అప్పుడే చేయాలా వద్దా అనేది డిసైడ్ అవుతాను. ప్రొడక్షన్, డైరెక్టర్, యాక్టర్ ఎవరిని తెలుసుకుంటాను. నేను కొత్త ప్రొడక్షన్‌లో కూడా చేశాను. అయితే ఆ ఆలోచన నాది కాదు. విజయ్ దేవరకొండ ఊకే చెప్పడం వల్ల స్టోరీనే నీ హీరో అని చెప్పేవాడు. ఆ తర్వాత నుంచి స్టోరీ విని ఓ జడ్జ్‌మెంట్‌కు వచ్చేదాన్ని" అని సమాధానం ఇచ్చింది. ప్రస్తుతం ప్రియాంకకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.

Printed, Published & Owned by B. Srinivas, Printed at Sree Seshasai EnterprisesPlot no. 98/1, Co-operative Industrial Estate,Gandhi Nagar, near Balanagar Medchel -Malkajgiri Dist.Hyderabad 500037 (T.S).
Published at Plot S11, 3rd Floor, Ballard estate Margadarshi building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B. Srinivas, RNI NO. APTEL /2003/11288, Gmail: ninadamnews@gmail.com, CELL : +91 80742 79741